

లో అత్యధికంగా కొని చదవబడుతున్న ఏకైక తెలుగు మాస పత్రిక!
ంబర్ '83
యా.

స్థాపకుడు
వి.వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 21 సెప్టెంబర్ 83 సంచిక 8

# ఇదీ వరుస...



ఈ నెలా నవలానుబంధం

## లోయలూ-శిఖరాలూ

పాలకోడేటి సత్యనారాయణరావు


జ్యోతి-భాగ్యలక్ష్మి నవలల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన నవల

జ్యోతి పి. బి. నెం. 1824, హైదరాబాద్-20

జయప్రద ముఖచిత్రం

# గోద్రెజ్ స్టోర్‌వెల్

## ఖరీదైన స్టీలు అల్మారా నిజానికి చూస్తే చివరికి చవకగా ఎలా పడుతుందంటే!



ఎందుకంటే దీనిలో మీకు: మరింత మన్నిక, మరింత భద్రత, మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు.

**ఇప్పుడు అందమూ, మన్నికా కోసం గీతలని నిరోధించే ఫినిష్‌తో.**

**మరింత మన్నిక :**
గోద్రెజ్‌కే ప్రత్యేకమైన ఆటోమేటిక్ ఎలక్ట్రో స్టాటిక్ పెయింటింగ్ ఎక్విప్‌మెంట్‌ను వాడి తద్వారా అత్యంత ఉత్తమమైన ఫినిష్‌ను తెచ్చారు స్టోర్‌వెల్‌కి.

తుప్పు నుండి నిరోధం కోసం ప్రత్యేకమైన ప్రక్రియను చేపారు—దీనిని ఉత్తమ నాణ్యత గల ఉక్కుతో తయారు చేసారు. అందుకే స్టోర్‌వెల్ మరింత కాలం ఉండి తరతరాలుగా మీకు పనికొస్తుంది.

**మరింత భద్రత :**
లాకర్‌కి తలుపులకీ, మరో తాళం వేసుకోనూ వీల్లేకుండా గోద్రెజ్ తాళం. గోద్రెజ్‌కే ప్రత్యేకమైన, పైకి కనిపించని బందులా, తలుపులని పైనుండి కింద నుంచీ మూసి వేసేందుకి త్రీ-వే లాకింగ్ సాధనం.

**మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు :**
మీ ప్రతిబింబంలో ఎటువంటి వికృతులు లేకుండా ఉండటం కోసం, విశిష్ట పద్ధతిలో తయారైన "ప్లేట్ గ్లాస్" నిలువుటద్దం (167 సెం. మీ.) పై నుంచి క్రిందదాకా మీ ప్రతిబింబం సరిగ్గా కనిపించేలా.
పైకి క్రిందికి వీలుగా జరుపుకోగలిగే షెల్ఫ్‌లు, టయ్-బార్, హేంగింగ్ రాడ్, అనేక కలయికల్లో, వీలుగా వుండేలా.
3 రంగుల్లో—ఆలివ్ గ్రీన్, స్మోక్ గ్రే, ఐ.వి. గ్రే.

**తేలికగా దొరికే వీలు :**
దేశమంతటా గల 400 డీలర్ల ద్వారా తేలికగా దొరుకుతుంది.

**గోద్రెజ్ Godrej®**

మెరుగైన టెక్నాలజీ, మెరుగైన విలువ.



# ఆక్రందన

**జ్యోత్స్న-ఇలియాస్**

న్యూఢిల్లీ రైల్వే స్టేషన్... ఉదయం 4 గం. 45ని.... కాంటీన్‌లో వేడి వేడి చాయ్‌తాగి, స్టేట్ ఎక్స్‌ప్రెస్ సిగరెట్ వెలిగించాడు రమణారావు. మోకాళ్ళకిందవరకూ ఉలెన్ ఓవర్‌కోటూ-చేతులకి గ్లోవ్స్ ఉన్నా, అతనిచేతులు చలికి కొద్దిగా వణుకుతున్నాయి. ఎక్స్‌ప్రెస్‌బయలు దేరడానికి ఇంకా అ[illegible]ంటుంది. నెమ్మదిగా, తనకంపార్ట్‌మెంట్‌కేసిబయలు దేరాడు రమణారావు. అంతలో, సన్నగా, పొడుగ్గా[illegible]న్న ఒకఅమ్మాయి గబగబా ట్రైన్‌కేసి వెళ్ళడం చూసి ఒక్క క్షణం అక్కడే నిలబడి పోయాడు.... నీరజ!

నీరజ ఢిల్లీలో ఏంచేస్తోంది! అసలది నీరజేనా? పేరుపెట్టి పిలవచ్చు కానీ, అది నీరజ కాకపోతే బావుండదు. అతను వడివడిగా అమ్మాయి దగ్గరికి చేరుకుని, 'ఎక్స్యూజ్‌మీ" అన్నాడు.

ఆ అమ్మాయి ఉలిక్కిపడి వెనక్కి తిరిగి చూసింది.

తన ఎదురుగా నిలబడి వున్నది నీరజేనన్న సంగతి రమణరావుకి ధృవపడిపోయింది.... ఇలా అనుకోకుండా ఇన్నేళ్ళతరువాత కలుసుకోవడం అతని

కెంతో ఆనందంగా వుంది. కాలేజీలో తనని ఉక్కిరి బిక్కిరి చేసిన తన క్లాస్ మేట్ నీరేజనా ఇది! కానీ, ఆమె కళ్ళలో ఆ బెదురేమిటి? తనని చూసి ఎంతో ఎక్సైటెట్ అవుతుందనుకున్నాడు కానీ నీరజ అతన్ని గుర్తు కూడా పట్టినట్టు లేదు. అతనికిదంతా అయోమయంగా వుంది.

'నీరజా! నేను....రమణారావుని'. అన్నాడు మరింకేమనాలో తెలియక.

"ఆఁ" ?! నీరజ తననింకా గుర్తుపట్టలేదు. ఆమె కళ్ళలోని బెదురు అలాగే వున్నది. అతని భుజం మీదుగా వెనక ఎవరున్నారా అన్నట్టు చూస్తోంది....నీరజ కేమైంది? ఎవరో తనని తరుము కొస్తున్నట్లు ఏమిటా చూపులు?

"ఎవరికోసం చూస్తున్నావు నీరజా? ఇంకెవరైనా రావాలా? కెన్ ఐ హెల్ప్ యూ?....అసలింతకీ నన్ను గుర్తుపట్టావా లేదా?" -నీరజ మొహంలోకి చూస్తూ అడిగాడు.

'ప్రైవేట్ రమణారావ్' అంది నీరజ అతనికేసి చూడకుండా. నీరజ సమాధానం అతన్ని సంతృప్తి పరచలేదు ఏదైనా పెద్ద సమస్యలో ఇరుక్కుందా తను? మరి కాకపోతే ఏమిటి? కాలేజీలో తను పలకరించకపోయినా, గంటల తరబడి తనతో మాట్లాడుతూ వుండేది. తన ఫ్రెండ్స్‌తో వచ్చి తనని ఆటలు పట్టించి ఎగతాళి చేస్తుండేది. అటువంటి నీరజ ఇప్పుడు తననెలా వదిలించుకోవాలా అన్నట్టు అంటీ ముట్టకుండా ముక్తసరిగా జవాబు చెప్తోంది.

''ఫర్వాలేదు, చెప్పు నీరజా. అసలు సంగతేమిటి? ఎందుకలా వున్నావు అసలు ఢిల్లీ ఎప్పుడొచ్చావు?"



"ఢిల్లీకా....? గుర్తు లేదు ...చాలా రోజులై వుండాలి....కానీ వెంటనే హైద్రాబాద్ వెళ్ళాలి....కానీ అతను నన్ను వదిలి పెట్టడు నేను ఎక్కడికి వెళ్ళినా నన్ను వెంటాడ్తాడు. మళ్ళీ అతనికి పట్టుబడి పోతానేమో!"

"ఎవరు నీరజా? నిన్నెవరన్నా వెంటాడుతున్నారా, చెప్పు" ఆతృతగా అడిగి అప్రయత్నంగా వెనక్కి తిరిగి జనంలోకి చూసాడు.

''ఇంకెవరూ? సుధీర్! నన్ను సర్వనాశనం చేసికాని ఊరుకోడు. ఎవరూ నన్ను అతన్నుంచి రక్షించలేరు''.... ఆగి ఆగి మాట్లాడ్తోంది నీరజ, ఏదో పెద్ద షాక్ తినుంటాలి, ప్రపంచంలో తనకి ఎవరూ లేనట్టు మాట్లాడ్తోంది.

వాళ్ళ నాన్నగారు హైదరాబాద్‌లో పేరూ పలుకుబడీ వున్న బిజినెస్ మాన్. ఆయనుంశగా ఇంక నీరజకు సమస్య ఏమిటి?

"అసలు సంగతేమిటి నీరజా! నాన్నగారెక్కడున్నారిప్పుడు?"

"అదేమిటి నీకు తెలియదా?.... నాన్నగారు చనిపోయారు"

"నాన్నగారుపోయారా?.... అయామ్ సారీ.... కానీ ఎలా?"

"అది కూడా సుధీర్ చేసిన పనే.. స్లో పాయిజనింగ్ చేశాడు ... నాకు తెలుసు.... ఈ విషయం ఎవరికి చెప్పినా నమ్మరు.... నేను చెప్పేది ఎవరూ నమ్మరు.... నన్ను కూడా అతను చంపేస్తాడు...."

పరిస్థితి మరీ ఇంత దారుణంగా వుంటుందనుకోలేదు రమణారావు.

"నీ బెర్త్ ఏ కంపార్ట్‌మెంటులో వుంది?" అడిగాడతను అయోమయంగా చూసి. అంతవరకూ గుప్పెట్లో పెట్టుకున్న టికెట్టు రమణారావు చేతితో పెట్టింది నీరజ హైదరాబాద్‌కి సెకండ్ క్లాస్ టికెట్టు,

"అరె నీకు రిజర్వేషన్ లేదా? సెకండ్‌క్లాస్‌లో హైదరాబాద్ ఎలా వెడతావు?"

"ఎలాగైనా నేను హైద్రాబాద్ చేరుకోవాలి, లేకపోతే నన్ను.... నన్ను.... అయామ్ ఇన్ మోర్టల్ డేంజర్"

"నో నీరజా. నువ్విలా వెళ్ళడానికి వీల్లేదు .... చూడు, నన్ను నమ్ముతావు కదా?" అవునన్నట్టు నెమ్మదిగా తలూపింది నీరజ.

"అయితే విను. ఇప్పుడు మనమీ ట్రైన్‌లో వెళ్ళొద్దు. టికెట్లు కాన్సిలు చేసుకుని రిజర్వేషన్ చేయించుకుని వెళ్దాం, లేకపోతే నిన్ను ఫ్లయిట్‌లో తీసుకెడతాను. నిన్ను హైద్రాబాద్ చేర్చే పూచీనాది ఒకే? అంతేకాదు నీ సమస్యల్ని నేను పరిష్కరిస్తాను, వివరాలు చెప్తే పోలీస్‌కంప్లయింట్ ఇద్దాం పద" నా లగేజ్ తెచ్చుకుంటాను...." అంటూ తన కంపార్ట్‌మెంట్ కేసి వెళ్ళబోయాడు రమణారావు. నీరజ వెళ్ళవద్దన్నట్టు అతని చేయిపట్టుకుని ఆపేసింది.

"వద్దు .... నేనిప్పుడు బయటికి రాను.... అతను నా టాక్సీని వెంటాడ్తూ వచ్చాడు. నా కోసం ప్లాట్‌ఫారం అంతా గాలిస్తూ వుంటాడు, నేను .... నేను వెళ్ళాలి .... ఈ ట్రైన్‌లోనే వెళ్ళిపోవాలి .... నువ్వే నన్ను కాపాడాలి.... కాపాడాలి .... ప్లీజ్ నాకు ఎలాగైనా ఒకసీట్ ఇప్పించు. నువ్వు నా ఫ్రెండ్‌వి కదా .... ఆ మాత్రం చేయలేవా?" నీరజ గబగబా మాట్లాడుతూ భయంగా అటూ ఇటూ చూస్తోంది.

"నీరజా ... నాతోరా" అంటూ తన కంపార్ట్‌మెంటుకేసి దారితీశాడు రమణారావు. నీరని కంపార్ట్‌మెంట్లో కూర్చోపెట్టి వెళ్ళి టి.టి.ఇ.తో అయిదు నిముషాలు మాట్లాడి వచ్చాడు,

"హమ్మయ్య .... ఇంతవరకూ మనం లక్కీ నీరజా! ఈ బెర్తు యూనీసీవరకూ ఖాళీయేనట.... అక్కడికి చేరిన తరువాత ఏంచేయాలో తరువాత ఆలోచిద్దాం. మన అదృష్టం బావుంటే హైదరాబాద్‌వరకూ రిజర్వేషన్ దొరికినా దొరకొచ్చు. లేకపోతే యూనీసీలో మనం

# జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణముల
స్వస్తిక్ షికాకాయ్ సబ్బులో నింపబడినవి.
వాడడానికి అనువైనది. లిక్విడ్ షాంపూ కంటే
ఎంతో పొదుపైనది.



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును
మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది.
మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా
వుంచుతుంది. తాజా సువాసన నింపి పట్టువంటి
మృదుత్వాన్ని ఒసగుతుంది.




## స్వస్తిక్
# షికాకాయ్ సబ్బు

ఇందులో షికాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.

దిగిపోయి మరో ట్రైన్ ఏదైనా ఎక్కుదాం...." ఎంతో హుషారుగా చెపుతున్న రమణారావుకి నీరజ మౌనం నిరుత్సాహం కలిగించింది. కిటికీకి తలానించుకుని కాళ్ళు బెర్త్ మీద ముడుచుకుని ప్రతిమలా కూర్చుంది నీరజ. ట్రైన్ కదిలితేకానీ తనభయం తగ్గదేమో.

అసలు తనని వెంటాడుతున్న ఆ సుధీర్ ఎవరో .... మరోసారి అనుకున్నాడు రమణారావు.

ట్రైన్ కదిలి వేగంగా న్యూఢిల్లీ స్టేషన్‌లోంచి బయటకి వచ్చింది. రమణారావు తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"నౌ యు కెన్ రిలాక్స్ నీరజా. ఇప్పుడు నిన్నెవ్వరూ ఏమీ చెయ్యలేరు"

నీరజ వెంటనే ఏమీ మాట్లాడలేదు. డైనింగ్ కార్ సప్లయర్ తెచ్చిన బ్రేక్ ఫాస్ట్ తింటూ నీరజని మాటల్లో పెట్టాలని ప్రయత్నించాడు రమణారావు.

నీరజ పూర్తిగా రిలాక్స్ అయితే గానీ తనక్కావలసిన వివరాలు చెప్పదు, ఇంక తనకెలాంటి అపాయమూ లేదని తనతో వుంటే ఎటువంటి భయమూ వుండదని తనకి తోచాలి. అందుకే చికాగోలో తను పనిచేస్తున్న కంపెనీ గురించి అమెరికాలో తన అనుభవాల గురించీ చెబుతూ ఆమెను కబుర్లలో పెట్టాడు. క్రమంగా నీరజ ధోరణిలో మార్పు వచ్చింది. అతని మాటలు ఏంతో ఉత్సాహంగా వింటూ కూర్చుంది. ఆ తరువాత వాళ్ళు ఎం బి ఎ చేసిన రోజులూ కాలేజీలో ఆమె చేసిన అల్లరీ అన్నీ గుర్తుచేసాడు. 'గుడ్ ఓల్డ్ డేస్' అంటూ నీరజ పూర్వంలా నవ్వడం చూసి రమణారావుకి కొండంత ధైర్యం వచ్చింది. అంతలో తలుపుతట్టి టిటిఇ లోపలికి వచ్చాడు. నీరజ టికెట్టు తాలూకు ఎక్స్‌ప్రెస్ ఫేర్ తీసుకుని రసీదిచ్చి "ఝాన్సీలో చూద్దాంతె దీ ఒక్కోసారి కాన్సిలేషన్స్ వుంటాయి" అంటూ వెళ్ళిపోయాడు.

"నిజంగా నువ్వు కనిపించావు కాబట్టి సరిపోయింది, లేకపోతే నాగతి ఏమయ్యేదో...." అంది నీరజ కొంచెం సీరియస్‌గా మొహం పెట్టి.

"ఇంతకీ ఆ సుధీర్ ఎవరూ?"

నీరజ వున్నట్టుండి టెన్స్ అయిపోయింది. కళ్ళల్లో భయం చోటు చేసుకుంది. "సుధీర్".... అదేదో చాలా భయంకరమైన పేరన్నట్టు పలికింది నీరజ. క్రమంగా సర్దుకుంటున్న నీరజను మళ్ళీ డిస్టర్బ్ చేసినందుకు తనను తాను తిట్టుకున్నాడు రమణారావు.

"నన్ను అతను వదిలి పెట్టడు ... నాకు తెలుసు. అతను ఈ ట్రైన్‌లో వుండే వుంటాడు.... నన్ను వెంటాడూనే వుంటాడు."

"డోంట్ బీసిల్లీ నీరజా. నేనుండగా నినెవరూ ఏమీ చేయలేరు."

"నిజంగానా.... నువ్వు నన్ను ఆదుకుంటావా? ఆ సుధీర్ నా జోలికి రాకుండా చేస్తావా.... ప్లీజ్.... చెప్పు.. నాకోసం ఆమాత్రం చేయలేవా?...."

"నేను మాటిస్తున్నాను నీరజా నీకోసం ఏదైనా చేస్తాను. నా సెలవు పొడిగించి హైదరాబాద్‌లోనే వుండి, నీ సమస్య ఎటువంటిదైనా, పరిష్కరించి మరీ వెళతాను...."


అతని మాటలు నీరజ విన్నదో లేదో .... మళ్ళీ తన ధోరణిలోనే.

జ్యోతి

వేలాది కుటుంబాలు అనాదిగా వాడేబడుతున్న,
లవంగనూనె ప్రభావాలన్నింటినీ ప్రామిస్‌లో మిళితమైంది.

# లవంగనూనెతో కూడిన సాటిలేని టూత్‌పేస్ట్ ప్రామిస్

మీరూ ఎందుకు వాడి చూడకూడదు మరి!




ప్రామిస్
దంతక్షయమునుండి రక్షణను
కల్పిస్తుంది.
రోజంతాగా
తాజాదనాన్ని
ఆహ్లాదాన్ని అందిస్తుంది.

3 బల్సారా ఉత్పాదన

ఆరోగ్యవంతమైన పళ్ళు,
చిగుళ్ళు, తాజా శ్వాస —
అదే మీకు ప్రామిస్ వాగ్దానం.

"నో.... నన్నెవరూ రక్షించలేరు.... అతడు నన్ను వదిలి పెట్టడు" అంటూ బెర్తు చివరికి జరిగి, ముడుచుకుని మోకాళ్ల మీద తలపెట్టుకుని కూర్చుంది.

నీరజని దగ్గిరికి తీసుకుని ఓదార్చాలనీ, తన మనసులో ఆమెపట్ల వున్న ఆరాధన తెలియజేసి, ధైర్యం చెప్పాలనీ అనిపించింది రమణారావుకి. నీరజ పక్కనే కూర్చుని, భుజంమీద చెయ్యివేసి నీరజా అని ఏదో చెప్పబోయాడు.

'డోంట్ టచ్ మీ ఐ యామ్ డర్టీ' అన్న నీరజ అరుపు విని ఆమె భుజం మీదినుంచి చెయ్యి తీసేశాడు నీరజ అపాదమస్తకం వణికి పోతోంది.

"నన్ను ముట్టుకోకు.... నన్నెవ్వరూ ముట్టుకోకూడదు.... ఐవాస్ రేప్డ్"

"వ్వాట్...." రమణారావు బిగ్గరగా అరిచి, తలచేతుల్లో పట్టుకుని కూర్చుండి పోయాడు.... ఎంత దారుణం జరిగి పోయింది? తను ప్రేమించిన నీరజ ఒక దుర్మార్గుడి కామానికి బలి అయి పోయిందా?

....నీరజ నీ స్థితికి తెచ్చిన వాడెవడైనా సరే. వెతికి పట్టుకుని, వాడి అంతు చూడాలి. నీరజకి జరిగిన అన్యాయానికి వాడ్ని ఏం చేసినా పాపంలేదు. రమణారావు మనసులోని బాధ ఆవేదనగా మారి, కక్షగా పరిణమించింది. అప్రతంగా పిడికిలి బిగించి బెర్తు మీద గుద్దాడు రమణారావు. అతని మనస్సు పరి పరి విధాల ఆలోచిస్తోంది.

నీరజ మెల్లిగా చెప్పడం ప్రారంభించింది. "నాకు మొదటినుంచీ అతనంటే అసహ్యం. నాన్నగారి ఎదుట ఒకలాగా, పరోక్షంలో మరొకలాగా వుండేదతని ప్రవర్తన.... కానీ నాన్నగారికి వాడంటే ఎంతో గురి.... ఆరోజు నాన్నగారి సుస్తీ చేసినపుడు సుధీర్ కూడా ఇంట్లోనే వున్నాడు. అప్పుడే ఆయనకి స్లో పాయిజన్ చెయ్యటం మొదలు పెట్టాడు. రెండు నెలల్లోగానే నాన్నగారు పోయారు. ఆస్థి వ్యవహారాలన్నీ మొదట్నుంచీ చూస్తున్నాడు కనుక ఆ వివరాలన్నీ వాడికే తెలుసు.... ఆ వంకతో ఎస్టేట్ డ్యూటీ కాగితాలు పూర్తి చేయాలని రాత్రిళ్లు మా ఇంట్లోనే వుండి పోయేవాడు.... ఆరాత్రి.... పనివాళ్లందర్నీ ఎక్కడికో పంపించేసి.... ....నన్ను ఒంటరిదాన్నిచేసి...." వెక్కి వెక్కి ఏడుస్తోంది నీరజ....

"ప్లీజ్.... ఇంకేం చెప్పకు...." రమణారావుకి చాలా వరకూ సంగతి అర్థమయింది. కానీ నీరజ ఢిల్లీకి ఎలా వచ్చిందో అర్థం కాలేదు. ఆ సంగతే అడిగాడు.

"ఢిల్లీకా.... ఏమో గుర్తు లేదు.... ఆరోజు నుంచీ నేనతనికి బందీగానే వున్నాను. ఢిల్లీలో అతని అనుచరుల ఇంట్లోనే పడేశాడు.... నాకు తెలుసు.... అతను మళ్ళీ నన్ను పట్టుకుంటాడు.... నీకు నేనంటే అసహ్యం వేయడం లేదూ?"

"లేదు నీరజా ఇన్నాళ్ళూ నేను నీతో చెప్పని మాట ఇవాళ చెప్తున్నాను ఐ లవ్ యూ.... వాడి రక్తం కళ్ళ చూస్తాను. నీకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకుంటాను. నువ్వు నిశ్చింతగా వుండు మనం హైద్రాబాద్


పెరిగే పిల్లలకి
కావాలి
కాంప్లాన్
కేవలం
కాంప్లాన్®
లోనే వాళ్ళకు ప్రతి రోజూ
అవసరమయ్యే
23 కీలక ఆహార
పదార్థాలున్నాయి
పెరిగే పిల్లల పోషణకి, ప్రత్యేకంగా కొన్ని ఆహార పదార్థాలు అవసరమవుతాయి. కాంప్లాన్, వారి పెరిగే వయస్సులో అవసరమయ్యే ఉత్తమమైన ప్రోటీన్లు, దాంతోబాటే మరో 22 కీలకమైన ఆహార పదార్థాలను అందజేస్తుంది గుర్తుంచుకోండి, కాంప్లాన్, డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే ఆరోగ్యబద్ధమైన ఆహారం.
కాంప్లాన్ రుచికరమైన చాక్లెట్, ఏలక్కాయ-కుంకుమపువ్వు, స్ట్రాబెరీ సువాసనలలో దొరుకుతుంది – ప్లెయిన్ (సాదా) గాకూడా
Glaxo
Complan
COMPLETE PLANNED FOOD
GLC-6-1710-TL
కాంప్లాన్
–సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం
ఉచితం! 32 పేజీల పుస్తకం
"కుటుంబానికంతటికీ శరీర పోషణకు సలహాలు"
50 పైసల స్టాంపును జతపరిచి వీరికి రాయండి :
పోస్ట్ బ్యాగ్ నం. 19119 (కాంప్.) G.|18
బొంబాయి–400 025

వెళ్లి, మీ బాబాయిని కలుసుకుని, చేయవలసిన పనేమిటో ఆలోచిద్దాం నువ్వు కాస్సేపు పడుకో!

రమణారావు, నీరజ, సికింద్రాబాదు స్టేషన్లో దిగి, టాక్సీలో నీరజ వాళ్ల బాబాయి రామానుజం గారింటికి వెళ్లారు. మారేడుపల్లిలో ఆయనది పెద్ద బంగళా. కానీ, రామానుజం గారు సకుటుంబంగా బొంబాయి వెళ్ళారనీ, మరో మూడురోజులు దాకా రారనీ చెప్పాడు రామానుజంగారి తోటమాలి.

రామానుజంగారికి నీరజని అప్పజెప్పి ఆయనతో కలిసి సుధీర్ పని పట్టాలనుకున్న రమణారావుకి అంతా తారుమారైనట్టనిపించింది. రామానుజంగారింట్లో నీరజని ఒంటరిగా వదిలిపెట్టడం మంచిది కాదనిపించింది అతనికి. ఏంచేయాలా అని ఆలోచిస్తూ వెనక్కి వచ్చి టాక్సీలో కూర్చున్నాడు రమణారావు. టాక్సీ బయల్దేరిన తరువాత నెమ్మదిగా నీరజకి చెప్పాడు. రామానుజంగారు ఊళ్ళో లేరనీ, ఆయన వచ్చేవరకూ హోటల్లో వుందామనీ....

హైద్రాబాద్ చేరుకున్నాక నీరజ ఎంతో రిలాక్స్ అయిందనిపించింది. రమణారావుకి మునుపటిలా సరదాగా కబుర్లు చెపుతోంది హాయిగా నవ్వుతోంది. ఇలాగే ఆమెను మరో రెండు రోజులు జాగ్రత్తగా చూసుకుంటే చాలు ఆ తరువాత వాళ్ళ బాబాయిగారు రాగానే ఒక ప్లాన్ ఆలోచించి, ఆ సుధీర్ పని పట్టాలి.

ఆ సాయంత్రం ధైర్యంచేసి రమణారావు నీరజని సినిమాకి తీసుకెళ్ళాడు. రూంకి వచ్చి భోంచేసారిద్దరూ. నీరజని డబుల్‌బెడ్ మీద పడుకోమని చెప్పి, రమణారావు దిండు తీసుకుని కిటికీ పక్కనే వున్న దివాన్ మీద పడుకున్నాడు. కిటికీలోంచి ఎయిర్ పోర్టు కేసి చూస్తూ పడుకుంటే నిద్రపట్టేసింది. అలా ఎంతసేపు నిద్రపోయాడో అతనికే తెలియదు. మెలకువ వచ్చి చూస్తే, బెడ్‌లైట్ వెలుతుర్లో, తన దివాన్ పక్కనే నీరజ నిలబడి వుంది.

'ఏమిటి నీరజా?' ఆదుర్దాగా అడిగాడు.

'భయంగా వుంది'

'పద నేను నీ పక్కనే కూర్చుంటాను. నువ్వు నిద్రపో' అంటూ భుజం చుట్టూ చెయ్యివేసి, నీరజని నడిపించుకుని వెళ్ళి బెడ్‌మీద పడుకోబెట్టి, తను పక్కనే కూర్చున్నాడు.

'థాంక్యూ' అంటూ నీరజ అతని చేయి పట్టుకుని రెండు నిముషాల్లోనే నిద్రపోయింది. బెడ్‌లైట్ మసక వెలుతుర్లో, నీరజ మొహం అస్పష్టంగా కనిపిస్తోందతనికి - అప్రయత్నంగా ముందుకు వంగి ఆమె పెదవుల మీద ముద్దెట్టుకున్నాడు. నీరజకు మెలకువ రాలేదు. అతను మళ్ళీ ముందుకు వంగి, నీరజని ముద్దెట్టుకున్నాడు-నీరజ ఊపిరి తన ఊపిరిలో కలుపుకుంటూ అలాగే, కాస్సేపు వుండిపోయాడు. నీరజ పూర్తిగా కోలుకున్న తరువాత, తన మనసులో మాట బయటపెట్టి ఆమెను

...దీపావళి వస్తోంది...

## జ్యోతి వుంటే మీ ఇంటి దీపాల వరసలో మరొకటి చేర్చినట్టవుతుంది....

"వింటే భారతమే వినాలి
తింటే పెరుగు గారెలే తినాలి
అంటే అంతా మెచ్చేదే అనాలి.
కంటే పెక్కి కలలే కనాలి
కొంటే జ్యోతి పత్రికనే కొనాలి"
అని శ్రీశ్రీ చెప్పనే చెప్పారు....

## జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక

కేవలం హాస్యాన్నే ఇచ్చే కార్టూన్లు, జోకులతో ....తిన్నగా.... మీగుండెల్లో బైఠాయించే చకచక్కని కథలతో సహా సమస్తాలంకారాలతో ప్రత్యేక సంచిక వస్తోంది ... పది రూ. లు పెడితే మీచేతికి వస్తుంది.

ముమ్ముందుగా రచయితలకు, ఏజెంట్లకు ప్రకటన దార్లకు మా దీపావళి శుభాకాంక్షలు....

ఇదే ఆహ్వానంగా భావించి రచయితలు, కార్టూనిస్టులు మాకు రచనలు పంపుతారని ఆశిస్తున్నాము....ఆగస్ట్ 30 తేదీలోగా రచనలు అందితే చాలు....

పెళ్ళాడాలనీ, తన ప్రేమతో నీరజ గతాన్ని మరపించాలనీ నిర్ణయించు కున్నాడు రమణారావు.

ఆ మర్నాడు నీరజ అదోలా వుంది హోటల్ రూంలో నాలుగు గోడలమధ్య ఆమెను బంధించినట్టు ఫీల వుతోందేమో ననుకుని, రమణారావు తన స్నేహితుడు ప్రకాశ్‌కి ఫోన్‌చేసి అతని కారు తెప్పించుకున్నాడు. కారు తీసు కొచ్చిన డ్రైవర్‌ని, కారు వదిలిపెట్టి వెళ్ళమనీ మళ్లీ సాయంత్రం వచ్చి కారు తీసికెళ్ళమనీ చెప్పి పంపించేశాడు. బ్రేక్‌ఫాస్టు తీసుకునీ ఇద్దరూ కారులో బయలుదేరారు. కారు స్టార్ట్ చేశా డేకానీ, రమణారావుకి ఎటు వెళ్లాలో అర్థం కాలేదు. బిజీ రోడ్ల మీద వెడితే, నీర జని ఎరిగిన వారెవరైనా కనిపించ వచ్చు- తను హైద్రాబాద్ వచ్చినట్టు, ప్రకాశ్‌కి తప్ప ఇంకెవరికీ ఇంత వరకూ తెలియదు. నీరజని వాళ్ల బాబాయి ఇంట్లో వదిలి పెట్టే వరకూ అలాగే వుండాలి-ఏదో ఆలోచిస్తూ, రమణరావు కారుని హైదరాబాద్ వైపు పోనిచ్చాడు-నీరజ కూడా ఏవో ఆలో చనల్లో మునిగిపోయినట్టు కిటికీలోంచి ఎటో చూస్తూ కూర్చుంది. రమణరావు ఆమెని పలకరించలేదు. కారుని నగ రందాటి గోల్కొండ వైపు మళ్లిం చాడు. కాస్సేపు ఖుతుబ్‌షాహీ సమాధులదగ్గర కూర్చుంటే ప్రశాం తంగా ఉంటుందనిపించింది అతనికి.

"ఇక్కడ కాస్సేపు కూర్చుం దామా?" కారాపి, తలుపు తెరుస్తూ అన్నాడు. యాంత్రికంగా అతని వెంట నడిచింది నీరజ. సమాధి దగ్గ రికి వెళ్లడానికి ముందు కొంచెం ఇరుగ్గా వున్న మెట్లెక్కి పైకి వెళ్ళాలి, ఆ తరువాత విశాలమైన టెర్రెస్ వుంది. అక్కడ నిలబడితే, మనిషిని ముందుకు తోసేస్తూ, బలంగా గాలి వీస్తుంటుంది. చీర కొంగు తలచుట్టూ కప్పుకుని, రమణరావు వెనకే వస్తోంది నీరజ. అక్కడి నుంచి కిందికి చూస్తే, రమణరావు పార్క్‌చేసిన ఫియట్ కారు పక్కనే ఒకతను మోటర్ బైక్ ఆపడం చూశాడు రమణారావు. అదే క్షణంలో నీరజ కూడా అటుచూసింది. అంతే, 'అయ్యో' అని అరచి రమణా రావు చేయి గట్టిగాపట్టుకుంది, ఆ పాద మస్తకం వణికిపోతూ సుధీర్ అంటూ ఆ వ్యక్తివేపు చేయి చూపించింది.... సన్నగా పొడుగ్గావున్న ఆ ఆగంతకుడు నెమ్మదిగా మెట్లెక్కి పైకి వస్తున్నాడు.

ఇక రమణారావు ఆలోచించలేదు. నీరజ చేతిలోంచి తనచెయ్యి విడిపించు కుని టెర్రేస్‌మీదనుంచి కిందికి చూశాడు నెమ్మదిగా మెట్లెక్కి పైకివస్తున్న ఆ వ్యక్తి పైమెట్టుమీద కోపంగా నిలబడి వున్న రమణారావుకేసి ఆశ్చర్యంగా చూసాడు.

"ఒరేయ్ బాస్టర్డ్ .... ఇవాళతో నీ పనిసరి." అంటూ అతనికాలర్ పట్టు కుని బలంగా పైకి లాగాడు.

"ఎవరునువ్వు?ఏంకావాలి" అంటూ ఆవ్యక్తి రమణారావు చేతిలోంచి తన కోటు కాలర్ విడిపించుకోడానికి గుంజుకోసాగాడు రమణారావు బలం ముందు అతని ప్రయత్నం దేనికి పనికి రాలేదు. పైగా ఉద్రేకంతో రమణా రావుకి ఏదీ తెలియడం లేదు. అతని కళ్లలోంచి ద్వేషం కురుస్తోంది.

"వదులు నన్ను.... ఏం కావాలి

నీకు...." అంటూ, మళ్ళీ అతను విడి పించు కోవాలని ప్రయత్నించాడు.

"వదిలి పెట్టకు.... వాడ్ని వదిలి పెట్టకు.... వాడే.... వాడే నా జీవితం నాశనం చేసింది." అంటూ నీరజ పైనుంచి అరుస్తోంది. పిడికిలి బిగించి బలంగా అతని డొక్కలో గుద్దాడు రమణారావు. ఆ దెబ్బకి దొర్లుకుంటూ వెళ్ళి, కింద పూలకుండీల దగ్గర పడ్డా డతను. లేవబోతున్న అతని మెడమీద బూటుకాలు పెట్టి బలంగా కిందికి నొక్కి పట్టాడు రమణారావు.

"చెప్పు.... నీరజని బలాత్కారం చేసినట్టు ఒప్పుకొంటావా లేదా? ఆమె తండ్రిని స్లోపాయిజన్ చేసి చంపావా లేదా?"

ఆవ్యక్తి ఏదో చెప్పాలని ప్రయత్ని స్తున్నాడు. కానీ మాట్లాడలేక, తన బలాన్నంతా ఉపయోగించి, రమణా రావు మోకాలుమీద గట్టిగా గుద్దాడు. బాలెన్స్ తప్పిన రమణారావు కాలు జరి పేశాడు. ఆవ్యక్తి మెరుపులా లేచి నిల బడి, పక్కనే వున్న పూలకుండీ తీసు కుని రమణారావు మీదికి విసిరాడు. రమణారావు వెనక్కి జరగబోతే, కాలు మెలికి తిరిగింది. ఇంతలో ఆ వ్యక్తి గబ గబా పరుగెత్తాడు. కానీ రమణా రావు అంతలోనే సర్దుకుని, అతన్నిపట్టు కుని స్టెరేస్ పైకి లాక్కొచ్చాడు.

"ప్లీజ్! నన్ను వదిలేయ్! నాకేం తెలియదు. నేను మీరను కొంటున్న మనిషిని కాదు.... మీరు పొరబడు తున్నారు. ఐయామ్ డాక్టర్ చారి...." అంటూ అతను విడిపించు కోవాలని ప్రయత్నించాడు, రమణారావు ఆవే శంలో ఇవేమీ వినిపించుకోవడం లేదు.

"నిన్నెలా దారికి తీసుకు రావాలో నాకు తెలుసురా" అంటూగట్టిగా అతని మెడమీద ఒకగుద్దు గుద్దాడు. అంతే.... ఆ మనిషి కుప్పలా కూలి పోయాడు. ఆతడు లేస్తాడని అనుకున్న రమణా రావుకి, ఆవ్యక్తి ఎంతకీ కదలక పోయే సరికి ఏదో అనుమానం వచ్చింది. కిందకు వంగి, అతని భుజం పట్టి తనవైపు తిప్పుకున్నాడు. ఆతని కళ్లు నిర్జీవంగా తననే చూస్తున్నట్టున్నాయి.

హత్య.... తను సుధీర్‌ని చంపే శాడు ఆవేశంలో తను కొట్టిన దెబ్బకి అతని మెడఎముక విరిగి పోయుండాలి.

చుట్టూ కలయ చూసాడు రమణా రావు. ఈ గొడవ ఎవరూ చూళ్లేదన్న మాట.... నీరజ కోసం చూశాడు రమణారావు. మెట్లమీద కూర్చుని మొహం చేతులమధ్య పెట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. వెంటనే, ఇక్కడి నుంచి బయట పడాలి. ఈపని తను చేసినట్టు ఎవరికీ తెలిసే అవకాశం లేదు. చట్టం దృష్టిలో తను నేరస్థుడే అయినా తన మనసుకి తెలుసు, తెలిసీ తను చేసింది నేరం కాదు. సుధీర్ లాంటి పాపాత్ముల్ని చంపితే నేరం కాదు.... గబగబా నీరజ చేయిపట్టుకుని లాక్కుంటూ వెళ్ళి కార్లో కూర్చుని కారు రివర్స్ చేసుకుని బయల్దేరాడు రమణారావు. కాసేపట్లో ఎవరో ఒకరు ఆ శవాన్ని చూసి పోలీసులకి ఫోన్ చేస్తారు. కానీ పోలీసులకి తన సంగతి తెలిసే అవకాశం లేదు.

ఆరోజు సాయంత్రం నీరజ బాబాయి ఇంటికి ఫోన్ చేశాడు రమణారావు. ఆయన బొంబాయినుంచి వచ్చేసారని తెలిసి తనే ఒంటరిగా మారేడుపల్లికి

బయలుదేరాడు.

డ్రాయింగ్‌రూంలో ఒంటరిగా కూర్చుని ఏవో ఎకౌంట్స్ చూస్తున్నారాయన. తనను తాను పరిచయం చేసుకుని,

"మొన్న ఢిల్లీలో ట్రైన్ ఎక్కుతూంటే అనుకోకుండా నీరజ కనపడింది."

వ్వాట్? నీరజ కనబడిందా? మీతో మాట్లాడిందా? ఇప్పుడెక్కడుందో తెలుసా? అంటూ ఆతృతగా ముందుకు వంగి అడిగాడు.

"కంగారు పడకండి- నీరజ సురక్షితంగా నా దగ్గర వుంది. నిన్న ఇద్దరం కలిసి ఇక్కడికి వస్తే మీరు ఊళ్ళో లేరని తెలిసింది. ఒంటరిగా ఇక్కడ వదిలిపెట్టి వెళ్ళడానికి మనస్కరించక ఒబెరాయ్ కాంటినెంటల్‌లో దింపాను."

"హమ్మయ్య.... మొన్న మా కజిన్ ట్రంకాల్ చేసి నీరజ కనిపించడం లేదని చెప్పినప్పటినుంచీ మా అందరి మతులు పోయినట్టయింది. అసలే నీరజ మానసిక పరిస్థితి బాగాలేదు. ఎక్కడికి వెళ్ళిపోయిందో ఏలావుందో అని పోలీస్ రిపోర్ట్ కూడా ఇచ్చాం. పదండి.... నేను వెంటనే నీరజని చూడాలి .... హోటల్‌కి వెళ్దాం." అంటూ ఆయన లేచి నిలబడ్డాడు. రమణారావుకి ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందనిపించింది. కారులో సంభాషణ మొదలుపెట్టాడు రమణారావు.

"నీరజ చెప్పింది .... అదే ఆ సుధీర్ ఎలా హింసించాడో.. అవన్నీ"

"అవును.... ఆ దుర్మార్గుడివల్లే తన జీవితం ఇలా అయిపోయింది. పైగా .... వాళ్ళ నాన్నగారు కూడా సడన్‌గా పోవడంతో చాలా పెద్దషాక్ నీరజకి .... అందుకే కొంచెం వాతావరణం అదీ మారితే బావుంటుందని ఢిల్లీలో మా కజిన్ ఇంటికి పంపి చాను తనని" "మరి సుధీర్.... "అంటూ అనుమానంగా ఏదో అడగబోయాడు రమణారావు.

"ఆ స్కౌండ్రల్ని అప్పుడే పోలీసులని అప్పచెప్పాం. చేసిన పాపానికి శిక్ష అనుభవిస్తున్నాడు రాజమండ్రీ జైల్లో.

పాపం .... నీరజే .... ఇలా అయిపోయింది నెర్వస్ బ్రేక్ డవున్ వచ్చి"

రామానుజంగారు నిట్టూర్చి మళ్ళీ చెప్పడం మొదలెట్టారు.... "ఆ తర్వాత అది పర్సిక్యూషన్ మానియా అని చెప్పాడు సైకియాట్రిస్టు ఢిల్లీలోనే సైకోథెరపీ ఇప్పిస్తున్నాం. ఆ సుధీర్ ఇంకా తనని వెంటాడ్తున్నాడని తనని ఏదో చేస్తాడని ఊహించుకుంటూ వుంటుంది ఎప్పుడూ. సుధీర్ జైల్లో వున్నాడని, తనకింకేం భయంలేదని ఎంతచెప్పినా వినిపించుకోదు. ఎవరైనా సన్నగా పొడుగ్గా వున్న వ్యక్తులు కనిపిస్తే చాలు అతడే సుధీర్ అని .... తనని నాశనం చేస్తాడని పిచ్చిగా అరుస్తుంది ...."

అంతే రమణారావుకి రామానుజంగారి మాటలు వినబడడం మానేసాయి.

"ప్లీజ్ నన్ను వదిలేయ్, నాకేం తెలియదు. నేను మీరనుకున్న మనిషిని కాదు. మీరు పొరబడుతున్నారు. ఐయామ్ డాక్టర్ రావ్ .... మీరు పొరబడుతున్నారు ఐయామ్ డాక్టర్ రావ్ ...." అన్న ఆక్రందనలే అతని వుల్లో ప్రతిధ్వనించ సాగాయి- ★

జ్యోతి


# రెక్సోనా మీ చర్మాన్ని సంరక్షిస్తుంది...





## మృదువుగా మెరిసేలా ఉంచుతుంది

**రెక్సోనాలో ఉంది సహజసిద్ధమైన**
**నాలుగు నూనెల సమ్మేళనం—**
పాపుషా (దేవదారు జాతి), లవంగ పట్ట, లవంగ, వగైరా.
రెక్సోనాతో స్నానం
చర్మాన్ని మృదువుగా
మెరిసేలా ఉంచుతుంది.
మీరెంతో ఇష్టపడే
పరిమళాన్ని చర్మంపై
నిలిపి గుబాళింపజేసే
రెక్సోనా మీ చర్మ
సంరక్షణ కోసం
సహజమైన సాధనం.




## రెక్సోనా మీ చర్మ సౌందర్యం కోసం

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్. RX. 78-1710 TL

"జ్ఞాపకం ఉన్నదా ఈ తియ్యని తొలిరేయి-"


రేడియోలో పాట కమ్మగా వినిపిస్తోన్నది

సమయం రాత్రికి దాదాపు తొమ్మిది ముప్పావు. ఆదివారం. అప్పుడే సినిమా నించి వచ్చి పడుకున్నాడు సుందరం. సినిమాలో అదే పాట, రేడియోలోనూ అదే పాట? అతని మనస్సు అంతా కమ్మని ఊహలతో నిండిపోతున్నది.. రమాదేవి యింకా వంటింటినుంచి ఊడి పడలేదు,.... కామేశ్వరరావు మన్మధ బాణాలని పూవులుగా మార్చేసి విరజాజి తీవలుగా చేసేసి మగాళ్ళపై విసురుతున్నాడు,

గదిలోకి వచ్చి గొళ్ళెం పెట్టింది రమాదేవి.

"జ్ఞాపకం వున్నదా? ఆ తీయని తొలిరేయి,"

ఆమె నోటంట కూడా అదే పాట! అదే కమ్మదనం- ఎక్కడుంది యీ కమ్మదనం? పాటలోనా? ట్యూన్‌లోనా? పాడేవాళ్ల గొంతులోనా? లేక మన మనస్సులోనా? అనుకున్నాడుసుందరం. అతనికి వీణయినా, తీగయినా, ఎక్కడున్నదీ రాగము? అనే పాట గుర్తుకొచ్చింది.





తాంబూలం అందించింది.

ఒక్క 'చిలక' అందు కుంటూ పాటలోని కమ్మదనాన్ని నెమరు వేసు కొంటున్నాడు సుందరం. అతనికేదో చప్పున గుర్తుకొచ్చింది, అతనిలోని జర్నలిస్ట్ మేల్కొన్నాడు. రసమయ భావనలు ఒక్కక్షణం పాటు పక్కకి పోయాయి.

"ఒక్క విషయం అడుగుతాను! మన పెళ్ళయి దాదాపు ఎనిమిదేళ్లయింది నీకు ఫస్ట్‌నైట్ జ్ఞాపకం ఉందా?"

ఆమె అలా కనులెత్తి చూసింది. తుమ్మెదను చూసి పద్మపత్రం కదిలి నట్టుగా కదిలాయి రెప్పలు., "మీకు గుర్తుందా?" ఆమె గొంతులో శృతి చేసిన వీణ గమనం పలికింది.

"ఆ ఆహా" తడబడ్డాడు సుందరం.

ఏ"ందుకు ఆ తడబాటు, మీకు గుర్తుందని నాకు తెలుసులెండి. అబ్బో అప్పుడే ఎన్ని రాత్రులు గడిచి పోయాయి, వారానికి ఏడు, నెలకి ముప్ఫై, సంవత్సరానికి మూడొందల అరవై అందులో ఓ అరవై పోయినా రాయితీగా, ఏడు సంవత్సరాల చిల్లర, దాదాపు రెండువేల చిల్లర రాత్రులు, గడిచిపోయాయి. మీకింకా ఆ తొలి రేయి గుర్తుందా? మళ్ళీ నన్ను అడుగు తున్నారు?" నిలదీసినట్టుగా అడిగింది రమాదేవి.

సుందరం ఆశ్చర్యంగా చూశాడు.

"నాకు బాగా గుర్తుంది సార్ మీరే మరిచిపోయి ఉంటారు. అవునా"

కొద్దిగా జారుకున్నాడు సుందరం. "అదికాదు రమా నాకో అయిడియా నచ్చింది. మా పత్రికవాళ్లు కొత్తకొత్త విషయాలు పరిశీలించి, పరిశోధించి కనుక్కొని రాయమంటూ వుంటారు కదా, ఎప్పుడు చూసినా యాక్సిడెంట్, సభలు, సమావేశాలు, బస్సు ప్రమాదాలు, దోపిళ్లు యివేనా వార్తలు, ఇదీ యిలాంటి వెరైటి సబ్జక్ట్ తీసుకుని నలు గురిని వెళ్ళి కలుసుకొని అడిగితే ఆ ఫీచర్ ఎలా వుంటుంది? బైదిబై నా ఫ్యూచర్ ఎలా వుంటుంది. వెంటనే సీనియర్‌గా కాకున్నా సబ్ ఎడిటర్‌గా నన్ను ప్రమోట్ చేస్తారా లేదా?"

పెదాలు ఆడించింది. ఆమె బుర్రలో ఏదో తళుక్కుమని మెరిసినట్టయింది. "ఉండండుండండి మీరుతొందర పడ కండి. ఈ సబ్జక్ట్ మీద నేను రిపోర్టు తయారు చేస్తాను."

"ఏమిటీ"

"అవును మన యింటి ఓనర్ పరశురామానాయుడు గారిని, కౌన్సిల్ మెంబర్ పార్థసారధిగారిని, కౌన్సిలర్ చంద్రశేఖరాన్ని, లెక్చరర్ గణపతిని, ఐ. టి. వో శివానందాన్ని, సబ్ ఇన్ స్పెక్టర్ రెడ్డిని నేను యింటర్వ్యూ చేస్తాను. తొలిరోజు మరిచి పోయిన ప్రముఖుల శీర్షికగా ఒక మహిళల పత్రిక్కి పంపుతాను, వీళ్ళెవరికి ఖచ్చితంగా ఆ ఫస్ట్‌నైట్ గుర్తుండదు. ఆ తీపిస్మృతులూ వుండవు, అంతా మెకానికల్ లైఫ్, అది రాసి, అంచేతే యీనాడు ఆడవాళ్ళు కష్టపడుతున్నారు. ధరలు పెరుగు తున్నాయి, విదేశాలు



క్షు[illegible] వస్తున్నాయి. ఎలక్షన్స్‌లో ప్రతిపక్షాలు ఓడిపోతున్నాయి రైలు, బస్సు ప్రమాదాలు విరివిగా సంచరిస్తున్నాయి. తరచుగా పార్టీ మార్చేస్తున్నారు జనం. వర్షాలు సకాలంలో పడటం లేదు-ట అని రాసేస్తాను ఆఖరి వాక్యంగా."

గుర్రుగా చూశాడు సుందరం

ప్రశ్నార్థకం కనిపించింది రమాదేవి ముఖ బింబంలో, చంద్రబింబంలో రాట్నం వడికే అవ్వలాగా.

"ఇది నా సబ్జక్ట్. నేను రాస్తాను. నేనూ మన వీధిలోనే ఉన్న ఆడవాళ్ళని ప్రశ్నిస్తాను. రిపోర్టుచేసి. మంచి ఆర్టికల్ తయారుచేస్తాను తప్పక మెగస్‌సే అవార్డు యిస్తారు. కనీసం మా ఎడిటరయినా ఎవార్డు యిస్తాడు. అయినా రమా ఒకటడగనా."

"అడగండి మీ బుద్ధి ఎక్కడికి పోతుంది?"

"ఏ బుద్ధి?"

"మగబుద్ధి. ఈర్ష్యతో పడిచచ్చే మగబుద్ధి."

"ఓస్. అంతేకదా. జర్నలిస్ట్ బుద్ధి అంటావేమో అనుకున్నాను. థ్యాంక్యూ. నీవు వాళ్ళనెలా అడిగేస్తావు? వాళ్లు మగళ్లు. నీవు స్త్రీవి. కొంచెమయినా సిగ్గనిపించదా?"

"ఓ. మహామగవాళ్లులెద్దురూ. అంతా మన స్ట్రీట్‌లోని వాళ్ళేకదా. నన్ను యిన్నేళ్ళనుంచిచూస్తున్నారు. ఆమాత్రం కనుక్కోలేరూ. పోన్లెండి ఆతర్కం ఎందుకూ. మీరేయింటర్వ్యూ చెయ్యండి ఎవార్డు కొట్టెయ్యండి. అవార్డు వస్తే మాత్రం నాకు చీరప్రజంట్ చెయ్యాలి తెలుసా?"

"అవస్యం అట్లాగే, ఇదిగో యిదీ ఆడబుద్ధి"."

"పోన్లెండి. ఎంత కలిసి మెలసి తిరగినా ఆడ ఆడే. మగ మగే. సరే కానీండి. మీ యింటర్వ్యూ ఎప్పుడు? ఎక్కడ? ఎవరితో ప్రారంభిస్తారు.?"

"ఎక్కడోనా? ఎప్పుడోనా? ఎవ్వరితోనోనా? రెవల్యూషన్ షుడ్ స్టార్ట్ ఫ్రం హోం- అన్నారు. ముందు నిన్నే యింటర్వ్యూ చేస్తాను?''

"హతోస్మి- నన్నా- బాబ్బాబూ! నన్నొదక్కండి! నాకు భలే సిగ్గు- మీ ప్రశ్నలు ఎలావుంటాయో! ఎంత బరి తెగిస్తారో- ఎవరినో అడగటం, అడగ మనటం వేరు- నన్నుమీరు ప్రశ్నిస్తే ఎలా చెబుతాను? ఎంతయినా భార్యని కదా! కాస్త సిగ్గుండాలి- కాస్త దాపరిక వుండాలి'' అంది సిగ్గుపడుతూ

తన థాట్‌కి తనే కంగ్రాట్స్ చేసుకున్నాడు సుందరం

"రమా. కొంచెం సిగ్గు విడిచి జవాబు చెప్పు-"

"బావుంది- సిగ్గు వదిలెయ్యాలా? నా చేతకాదు బాబూ ఎవరికో చెప్పటం వేరు- మీకు చెప్పటం వేరు-"

"చూడండి రమాదేవిగారూ. నేనిప్పుడు మీ భర్త సుందరం స్థాయిలో మిమ్మల్ని ప్రశ్నించటం లేదు. ఒక జర్నలిస్ట్. బాధ్యతగల జర్నలిస్ట్‌గా అడుగుతున్నాను ఆలోచించి జవాబు చెప్పండి?" అన్నాడు సీరియస్‌గా

అతని ముఖంలోకి సూటిగా చూసింది ఆ క్షణంలో ఆమెకి భర్త ముఖంలో జర్నలిస్ట్ లక్షణాలే కనిపించాయి.

''అడగండి'' అంది

ఇంటర్వ్యూ మొదలైంది.

o o o

మొట్టమొదటి సారిగా భార్యతో "ఇంటర్వ్యూ" పూర్తి కాగానే అతనికి "కోస్తా" జయించినంత ఆనందం కలిగింది. ఆ ఊపుతో తను ప్రశ్నలడగ దల్చుకున్న "మహిళ"ల లిస్టు రాసుకున్నాడు.

1 స్టెనోగ్రాఫర్ లలిత

2 టీచర్ విమల

3 కౌన్సిలర్ భార్య కుముదిని

4 ఛైర్మన్ భార్య కుముద్వతి

5. ఫాన్సీషాపు యజమాని శీను భార్య శ్రీచందన


6 సంగీతం ఫేం శ్రీవల్లి

పట్టిక తయారవగానే పెన్- పాడ్ మూసేసి భార్యకి థాంక్స్ చెప్పి పడుకున్నాడు.

o o o

"మీకు ఇబ్బంది లేకపోతే- అభ్యంతరం లేకపోతే కొన్ని ప్రశ్నలడుగుతాను" కాఫీకప్పు టీపాయ్ మీద పెట్టేసి అన్నాడు సుందరం

మెలికలు తిరిగిపోతూవుంది లలిత. ఆమెకి ఆ వీధిలో మంచి అందగత్తె అనే పేరుతో పాటు రసికురాలు అన్న బిరుదు కూడా వుంది సుందరం మనిషి చక్కగా ఉంటాడు జర్నలిస్ట్‌గా మంచి పేరుంది- అలాటి సుందరం వచ్చి "ఇంటర్వ్యూ" అంటే తను "పేపరు" కెక్కబోతున్నందుకు చాలా సంతోషించింది ఖూనీచేస్తే పేపరు కెక్కుతారు. దోపిడీ చేస్తే- ఏదైనా గొప్ప పనిచేస్తే- ఘనకార్యం సాధిస్తే- అదేదీ లేకుండా- కొన్ని లక్షలమంది నాలుకల మీద తన పేరు నృత్యం.... ఓహ్- అద్భుతం అనుకుంది.



"అడగండి" అంది- నెమ్మదిగా అనుకుంది.

గొంతు సవరించుకున్నాడు సుందరం "మీకు ఏవైనా మధుర స్మృతులున్నాయా?"

ప్రశ్న కానట్టు చూసింది.

"అదే- మీ కాపురం- తొలిరేయి- ఫస్ట్ నైట్‌లో" సుందరం ముఖంలో రక్తం వెచ్చగా ప్రవహించింది

అంతకంటే రెట్టింపు వేగంతో ప్రవహించింది లలిత ముఖంలో- కొంచెం సిగ్గు-తడబాటు- "నాకు-నాకు ఫస్ట్‌నైట్ జరగలేదండి।'' అంది.

"ఊ-ఇదేంగొడవ?" అనుకున్నాడు "పోనీ ఎప్పుడోఒకరోజు చేరువవుతారు కదా। అదే ఫస్ట్‌నైట్ అనుకుందాం।" తన మనసులోని మాట బయటపెట్టాడు

"ఊ' అంతేలెండి- ఎక్కడికెంత ప్రాప్తమో। అంతే।"

''ఆరోజయినా గుర్తుందా?"

"రోజు- అంటే వారమా? డేట్ విత్ మంత్ అండ్ ఇయర్- ఉండండి- డెబ్భయ్ ఆరు సెప్టెంబరు ఇరవై ఒకటో రెండో- గుర్తులేదండి. అదైనా ఎలా గుర్తుందంటే- ఇరవై అక్కినేని బర్త్ డే కదా। అప్పుడు- ఆయన అక్కినేని ఫాన్స్ అసోసియేషన్ సెక్రటరీ- అంచేత గుర్తుంది-"

"ఖర్మ-" అనుకున్నాడు సుందరం. మీరు మొదటిసారి గదిలో-అదే ముత్తైదువలు ప్రవేశపెడితే-"

"వ్వ్- లేదండి- నేను డ్యూటీలో యిక్కడజాయినయ్యాను కదా। అంచేత మాకు మేమే సెలబ్రేట్ చేసుకున్నాం. వెంట మా అమ్మవచ్చింది. అంతే। ఆమె పూలజడ కడతానంది- నేనే వద్దన్నాను. కానీ తలంటుపోస్తే ఊ అని పోయించుకున్నాను. తెల్లచీరో- రోజ్ శారీయో తెచ్చిన గుర్తుంది-"

పెట్టుబడి పథకాలను రూపొందించింది ! ఈ పథకాలలో క్యాష్ సర్టిఫికేట్లు, క్యుములేటివ్ డిపాజిట్లు, పెట్టుబడి పెరుగుదలలు (హెచ్చు మొత్తాలలో ఆదాయపు పన్ను కట్టేవారికి) నెలసరి ఆదాయంకోసం పెట్టుబడులు భవిష్యత్తుని తీర్చి దిద్దుకునేటందుకు దీర్ఘకాలిక పెట్టుబడులు రిటైర్ అయిన వారికి పెన్షన్ ప్రణాళిక- యింకా యిటువంటి సౌలభ్యాలు ఎన్నో ఉన్నాయి. పెట్టుబడి పెట్టే కాలపరిమితులు వారివారి పరిస్థితులనుబట్టి అనుకూలంగా ఉండేందుకు, 6 నెలల నుంచి 20 సంవత్సరాల దాకా ఉన్నాయి. మీ సౌకర్యంకోసం డిపాజిట్ చేసే మొత్తాలు కూడా స్వల్పం అయిన రు. 600/- మొదలు 1 లక్ష రూపాయలవరకు ఉన్నాయి. వడ్డీ రేట్లు చాలా అకర్షణీయంగా స్కీమునుబట్టి 15% నుండి 25.5% దాకా ఉన్నాయి.

కాలపరిమితికి ముందే లాభాలతోసహా పెట్టుబడిని తిరిగి తీసుకునే అవకాశం, బోనసులూ, స్కీములో చేరినవెంటనే లభించే చక్కటి బహుమతులూ, యిలా ఎన్నో మీకు అందుబాటులో ఉంటాయి. వీటిలో రెండు స్కీములలో పరిపూర్ణ రక్షణ కోసం బ్యాంక్ క్యాష్ సర్టిఫికేట్లు మీకు ఆయా బ్యాంకులనుండే అందుతాయి.

లార్సవిన్‌లో పెట్టిన మీ పెట్టుబడి చెక్కు చెదరదు ! ఎందుకంటే లార్సవిన్ వారి పరిశ్రమలలో దేశం మొత్తంమీద ఎక్కువసంఖ్యలో ఎల్.పి.జి. (గ్యాస్) సిలండర్లు తయారు చేసే సంస్థ ఉన్నది — దానికి సాలీనా 50 కోట్లు విలువచేసే వ్యాపారం మూడేళ్ళదాకా సుస్థిరమై ఉన్నది. ఇంకా యెన్నో విధాలైన పరిశ్రమలలో మలుపులు తిరిగే ప్రణాళికలు ప్రారంభించబడ్డాయి. అనేక పేరొందిన సంస్థలలో పనిచేసిన నిపుణులు యీ సంస్థలను నడిపిస్తున్నారు. అందుచేత లార్సవిన్ మీ పెట్టుబడి మీకు అమూల్య వరం వంటిది.

ఇతర వివరాలకోసం మాకు వ్రాయండి :

**LARSVIN FINANCE**

315, మూడవ అంతస్తు, చంద్రలోక్ కాంప్లెక్స్, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003. ఫోన్ : 822359

బ్రాంచీలు : 338, శివాలయం వీధి, పో. బాక్స్ నెం. 77 విజయవాడ-520 001.
ఫోన్ : 61473 • 22/811, అద్దంకివారివీధి, రామలింగేశ్వర పేట, తెనాలి-522 201
ఫోన్ : 3774 • 58-1-12, కొప్పరపువారి వీధి, సంతపేట, ఒంగోలు-523 001.
ఫోన్ : 2737 • నెం. 13, అంజుమాన్ బిల్డింగ్స్, లాలాపేట పోలీసు స్టేషన్ ప్రక్కన,
గుంటూరు-522 003. ఫోన్ : 23439 • 30-9-3, డాబాగార్డెన్,
విశాఖపట్నం-530 020 ఫోన్ : 66366.

FDS LF 213 83

'దాన్ని భద్రంగా దాచుకున్నారా?'

"ఎందుకు?" తెల్లబోయింది "మధు పర్కాలు ఖరీదైనవి తేరండి. అర్నెల్లకి చిరుగులు పడితే ప్లాస్టిక్ సామాన్లవాడికి వేశాను" అంది

ఇదే ప్రశ్నకి రమ యిచ్చిన జవాబు గుర్తొచ్చింది. "అవునండి! ఆ తెల్ల చీర యింకా భద్రంగా దాచుకున్నాను"

రమ ఎంత భావుకురాలు.

"ఇంకేదయినా అడగండి।" అంది లలిత

"మీకు మళ్ళీఎప్పుడైనా కాలచక్రం వెనక్కి తిరిగి. ఆరోజు వస్తే యిపుడు ఎలా సెలబ్రేట్ చేసుకుంటారు?"

"నాకు జరగని విషయాలని ఊహించుకోవడం చేతకాదండి!" అంది పెదవి విరుస్తూ.

'ఒట్టిదేబ.' అనుకున్నాడు 'మీరు తొలిసారి ఆయన కౌగిలిలో ఎలా ఫీల య్యారు.'

"అంటే?"

"థ్రిల్-"

"ఒక విషయం మరిచిపోయాను సరే! మావారు నాకు మేనత్తకొడుకు అంచేత మాకు చిన్నప్పటి నుంచి "టచ్" వుంది. అంచేత తొలిసారి స్పర్శలో నాకే థ్రిల్లూ లేదు."

"వస్తానండి" లేచాడు సుందరం.

"కూర్చోండి। ఇంకేం అడగరా?"

"ప్రశ్నల్లేవండి।"

"నాదోమాట రాసుకుంటారా?"

ఆ ప్రశ్నకి సుందరం ఆగి అదోలా చూశాడు. "చెప్పండి। రోజులు మారాలండి। ఆడవాళ్ళే మగాళ్ళని పెళ్ళి చేసుకోవాలి. మేమే తాళికట్టాలి. పోనీ గొలుసో, ఏదోఒకటి గుర్తుగా వేయాలి, మేమే గదిలో వుంటే మగాళ్ళే సిగ్గుపడుతూ పాలు పట్టుకుని రావాలి -ఎలా వుందండి నా సలహా."

గుటకలు మింగేడు "కొత్తగా వుందండి।"

"దట్స్ కరెక్ట్. ఈ బూజుపట్టిన భావాలు పోవాలండి। సమాజంలోమార్పు రావాలి. సాంఘిక చైతన్యం రావాలి. సైంటిస్టులు ఆలోచించి మగాళ్ళకే పురుళ్లు వచ్చేట్టుగా బయోలాజికల్ ఛేంజెస్ తేవాలి."

చప్పున లేచి నుంచున్నాడు సుందరం. "వెళ్లొస్తాను"


"ఏమండోయ్. ఆఖరి వాఖ్యని హైలైట్ చేయండి"

అతను లలిత మాటలు వినిపించుకోలేదు.

ం ం ం

---

టీచర్ : నువ్వు పెద్దయ్యాక ఏ ఉద్యోగం చేస్తావురా రాజూ?
రాజు : మా నాన్నగారి అడుగుజాడల్లోనే ప్రయాణంచేసి పోలీస్నవుతాను సార్
టీచర్ : అంటే మీనాన్న పోలీస్ అన్నమాట. అంతేనా?
రాజు : కాదు. దొంగ.



ఆరోజంతా సుందరం మరెక్కడికీ వెళ్ళలేదు. లలితతో జరిగిన యింటర్వ్యూ భార్యకి చెప్పేడు. రమాదేవి పడి పడి నవ్వింది.

మరో రోజు ఛేర్మన్ గారింటికి వెళ్లాడు. అతను వెళ్ళిన సమయానికి ఆమె ఒక్కతే వుంది. ఆయన లేరు కౌన్సిల్ మీటింగ్‌కి వెళ్లేరు.

కుముద్వతి సుందరానికి కూల్‌డ్రింక్ యిచ్చింది. తాగేసి తనొచ్చిన విషయం చెప్పేడు. ఆమె ముఖం చిట్లించింది

'మీ పేరుకానీ-భర్త పేరుకానీ ఎక్కడా బయట పెట్టం. ఒక గృహిణిగా మీ సమాధానాలు ఎలా వుంటాయోనని వచ్చాను"

ఆమె యిబ్బందిగానే "సరే అడగండి." అంది

అతనడిగాడు

"ఆసోమం బుగుళుశయో."

"తనని తిడుతోందో- శపిస్తోందో మంత్రిస్తోందో అనుకున్నాడు సుందరం "అంటే ఏమిటండీ?" అని అడిగాడు

"రోజు గుర్తుందా అన్నారుగా ఏడు రోజులలో ఏదో ఒకరోజు-"

"హతోస్మి" అనుకున్నాడు "మీకు ఆ క్షణంలో ఎలాంటి భావాలు మదిలో మెదిలాయి."

"ఇదిగో బాబూ. అవి జరిగి ముప్పై ఏళ్ళయింది, ఇంకా ఎక్కడ గుర్తుంది చచ్చింది? పిల్లలై వాళ్ళకి పిల్లలై ఏదో కృష్ణా రామా అనుకుంటున్నాం అంతే"

"రామకృష్ణా అనుకోకూడదా తల్లి" అనుకున్నాడు అతను- చైర్మన్‌గారి పేరు రామకృష్ణారావు.

"ఇహ యీవిడని ప్రశ్నించి లాభం లేదు" అనుకుని "వెళ్లొస్తానండీ!?" అని లేచాడు. నీవే శరణ్యం అన్నట్టుగా

చూసిందావిడ. కాంపౌండ్ గేట్ దాటగానే అతనికి తనమీద తనకే కోపం వచ్చింది.

అక్కడి నుంచి విమల గారింటికి వెళ్ళేడు.

ఆమె అప్పుడే స్కూలునుంచి వచ్చింది. ఇద్దరు సంతానం. మగపిల్లలు అయినా చిన్న పిల్లలు, పనిపిల్లని వేధిస్తారు. ఆమెకిది నరకం. భర్త మరో పుళ్ళో స్కూళ్ళ యిన్‌స్పెక్టరు. అక్కడో భార్యాపిల్లలున్నారతనికి, పైగా యిది మతాంతర వివాహం. తల్లిదండ్రుల్ని ఎదిరించి చేసుకుంది.

ఆమెకి గెస్టులంటే చిరాకు, విజిటర్స్ అంటే కోపం అయినా సుందరాన్ని రమాదేవి భర్తగా, జర్నలిస్ట్‌గా గౌరవించి ఆహ్వానించింది. "ఈ స్కూల్ వర్క్‌తో చచ్చిపోతున్నానండి. మాస్కూల్లో అన్ని సెక్షన్ లోనూ డెబ్బయేసి పిల్లలకి తక్కువలేరు. ఎలా చెప్పాలి చెప్పండి. టీచర్ స్టూడెంట్ రేషియో తక్కువవుతున్నప్పుడే బాగా చదువొచ్చేది. సిలబస్ పెంచారు, వర్క్ పెరిగింది, ఎన్ని కాంపోజిషన్‌లు, యూనిట్ టెస్టులు, స్లిప్ టెస్టులు, మళ్ళీ పరీక్షలు దిద్దలేక చచ్చిపోతున్నాం. ఈ మార్కులు అక్కర్లేదుకదా పాసుకి, అంచేత పిల్లలకి శ్రద్ధలేదు. మళ్ళీ డిటెన్షన్స్ రావాలని మీర్రాయండి. మీర్రాస్తేనే జనానికి పడుతుంది. మేం రాస్తే టీచర్లకేం సుఖజీవులు, బోలెడన్ని సెలవులు, జీతాలు, పూర్వమయితే బతకలేక బడిపంతులుకానీ యిప్పుడలాకాదు బతికేందుకే బడిపంతులు అంటారు."

ఆమెధాటికి అదిరిపోయాడు సుందరం.

పనిపిల్ల కాఫీ తెచ్చింది. నోథాంక్స్ అన్నా విన్లేదు విమల. బలవంతంగా తాగేడు నీళ్ళకాఫీ.

"ఏమిటి విశేషాలు"

తనొచ్చిన పని చెప్పాడు

జాలిగా చూసింది "ఏదో పత్రిక వాళ్ళకి నాలుగు న్యూస్ ఐటెమ్స్ రాసుకుని రెస్టు తీసుకోక ఎందుకొచ్చిన గొడవ?" అంది.

వివరించాడు, తన కారణాల్ని

"పోన్లెండి అడగండి,"


మొదటి ప్రశ్న వేశాడు

పక్కున నవ్వింది విమల


"ఎందుకు నవ్వుతారు?"

"మాకు ఫస్ట్‌డేనే తప్ప ఫస్ట్ సైట్ లేదండి సర్! ఆయన ఇన్స్పెక్టరు కాక ముందు మా క్లాసు టీచర్, నాకు

**బాబోయ్ ఉక్క**



సంగతేమిటంటే, సర్ ఐసక్ న్యూటన్ (సైంటిస్ట్) పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఒకేఒక్క మాట మాట్లాడినట్లు రికార్డయింది. "కిటికీ తెరవండి" అన్న అభ్యర్థన అది.




పాఠాలు చెపుతూ ప్రేమ పాఠాలూ చెప్పారు. చదువుకునే రోజుల్లోనే 'ఓ రోజు-బహుశా ఆదివారమో—గుడ్‌ఫ్రైడేనో ఆయన నన్ను దగ్గరికి తీసుకున్నారు- ఆరోజు- ఆ తేదీ- ఆయనకే గుర్తు-ఎంచేత అంటే ఆయన డైరీ రాస్తారు....ఆయనే సంవత్సరానికోరోజుటుచే యీజ్ ది డే-నేడే ఆ నాడు అంటారు. అదయినా నా ఉద్దేశ్యంలో ఆయనకి శలవు వచ్చిన రోజున అనేస్తారేమోనని అనుమానం."

ఆమె వివరణతో చాలా ప్రశ్నలకి తావు లేక పోయింది, అయినా అడిగేడు. "అది మీకు తీయని స్మృతిగా ఉందా?"

"నా ఖర్మ- నేను పధ్నాలుగేళ్ళ పిల్లని, ఏదో తప్పయింది. ప్రెగ్నెన్సీ వచ్చింది. మా వాళ్ళకి భయపడి సివిల్ మేరేజ్‌కి వప్పుకున్నాడు. ఎప్పుడూ నా దౌర్భాగ్యాన్ని తిట్టుకుంటాను. కానండోయ్- నలుగుర్లో మాది లవ్ మేరేజ్ అని గొప్పగా చెపుతాను. ఇది లోకం కదా! మేం తగాదా పడితే తీర్చదు. పైగా నవ్వుతుంది?"

నిజమే అనుకున్నాడు సుందరం.

'ఇక వెళతారా?' అన్నట్టుగా చూసింది. సెలవు తీసుకున్నాడతను. అక్కడినుంచి కౌన్సిల్ మెంబర్ యింటికి వెళ్లేడు. ఆయన సెషన్స్‌కి హైద్రాబాద్ వెళ్లేడు. కుముదినీదేవి ఇంటర్వ్యూ యిచ్చింది.

"మీ పత్రిక మా పార్టీని తిడుతుందేం! పైగా మా ఆయన్ని గురించి అవాకులూ చెవాకులూ రాస్తుందేమిటి? ఆయనేదో ఉద్యోగాలు యిప్పిస్తానని డబ్బు తీసుకున్నారని రాశారామధ్య, బాబూ! నువ్వయినా మీ ఎడిటర్‌కి రాయకూడదూ!?"

సుందరం నోట్లో వెలక్కాయ పడినట్లయింది.

"పోన్లే, నువ్వేం చేస్తావు. ఈ రోజుల్లో ఒకడిని తిడితేనే కానీ జనం పత్రికలు చదవరు, ఇంతకీ ఎందుకొచ్చావ్!"

చెప్పాడు. అది వినగానే ఆమె ముఖం మాడిపోయింది. గెటౌట్ అంది నీకు మరియాదా మంచీ తెలియదా, రమాదేవి మొగుడివని గౌరవమిస్తే యిదా నీ వ్యవహారం అంది.

చిత్తరపోయాడు సుందరం.

'ఇలా ప్రశ్నించి మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేద్దామనా ఉందు! పోలీసులకి ఫోన్ చేస్తా' అంది.

'సారీ మేడం!' లేచి నుంచుంటూ అన్నాడు. 'నే వెళుతున్నాను, నాకు దురుద్దేశాలు లేవు. మీ యిష్టం ఆ తర్వాత' చప్పున బయటికి వచ్చాడు.

రమాదేవికి ఆ విషయం చెప్పగానే చెడామడా తిట్టింది. ఆమెని తమ మహిళా మండలిలో రేపు కలిస్తే కడిగేస్తానంది. కానీ సుందరం ఆమెని శాంతింప జేశాడు.

ఆ మరురోజు శ్రీవల్లి గారింటికి వెళ్లేడు. ఆ సమయానికి ఆమె వీణ సాధన చేస్తోంది. ఇతను వెళ్ళగానే ముక్తాయింపు వచ్చేంది. ఆమె ఓ క్షణం ఆగి "ప్రతిరోజూ భోంచేసినా ఏపూటకాపూట రుచిగా వున్నట్టు, సంసారంలో నిత్య నూతనానందం కనిపించినట్టు, వీణ చేత పట్టుకుంటే నాకు తన్మయత్వం వస్తుంది" అంది.

"మీరు వీణ తొలిసారి ముట్టుకున్న రోజు గుర్తుందా?''

"ఓ! అప్పుడు నాకు పదేళ్లు. 1950 జనవరి 2౬ న- ఆ రోజు రిపబ్లిక్ డే కదా! ఆ రోజే మా నాన్నగారు నాకు వీణ పాఠం మొదలు పెట్టినారు. ఆయన వీణ సుబ్బరావుగారని సుప్రసిద్ధులు-''

''మీరు తొలి కచేరీ ఎపుడు చేశారో గుర్తుందా?''

''బాగా గుర్తుంది. 1962 మే25న మా వూళ్ళో ఓ యింట్లో పెళ్ళయితే ఆ రోజు మా నాన్నగారిని అడిగి నా కచేరీ పెట్టించారు. నేను వాయించిన తొలి కీర్తన సామజ వరగమనా!''

''మీకు తొలి సన్మానం ఎపుడ-''

ఉత్సాహంగా అంది ''1966 జనవరి 12. నిజానికి 11 న జరుగవలసింది. అప్పుడు లాల్‌బహాదూర్ శాస్త్రి పోయారు-అందేత ఆ మరురోజు జరిగింది-"

"మీ సంగీత జీవితానికీ—స్త్రీ జీవితానికీ రాజకీయాలతో ముడి వున్నట్టుందే?"నవ్వుతూ అడిగాడు.

"అవునండీ, నా పెళ్ళి సరిగ్గా రేపనగా జవహర్ బాబు 19 4 మే 27న పోయారు-"

"ఏమండీ-ఓ విషయం అడగనా? మీ తొలిరేయి గుర్తుందా?" ఆ మాట అడగ్గానే ఆమె ముఖం ఎర్రబడింది. చురుగ్గా చూసింది. జవాబు చెప్పలేదు.

"ఎపెండయ్యారా?"

"లేదులెండి, ఆ రాత్రి మా ఆయన పూర్తిగా తాగొచ్చి సుబ్బరంగా నిద్రపోయారు రెండో రోజు పేకాడుతూ గదిలోకే రాలేదు. మూడో రోజు...."

"పోనీ-"

"నాకు యింత వరకూ తొలిరాత్రి అనేదే లేదు బాబూ"

నెవ్వెర పోయాడు. "యీవిడ ఎంత ఉత్సాహంగా వుంటుంది. సంగీతంలో నిధి. శిష్యులంటే అభిమానం,-వీణ అద్భుతంగా పలికిస్తుందని కీర్తి. ఈమె మనస్సులో ఎంత బడబాగ్ని. ప్రతి స్త్రీ మనస్సులో ఓ అగ్నిపర్వతం. అయినా వీళ్లు వేసవి వెన్నెలలు వెదజల్లుతారు. ఎంత ఉన్నతులు ఈ మాతృమూర్తులు. స్త్రీ జాతి నీకు జోహార్" అనుకున్నాడు.

అక్కడనుంచి సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

o o o o o

శ్రీ చందన యింట్లో మహిళా మండలి సమావేశం- ప్రసక్తాను ప్రసక్తంగా సుందరం ఇంటర్వ్యూ విషయం వచ్చింది.

అందరూ అతన్ని తిట్టి పోశారు.

"కల్చర్ లేదు బొత్తిగా" అంది ఒకామె.

"ఏం ప్రశ్నలూ? ఏం భావాలు?" సిరసించిందొకావిడ.

"బుద్ధి చెప్పాలి" ఒకావిడ ప్రపోజ్ చేసింది.

"అదిగో వస్తున్నాడు" అంది శ్రీ చందన

"అందరం చేతలతో- పొరకలతో దే శుద్ధి చేద్దాం."

సెక్రటరీ ప్రపోజల్ అంతా ఒప్పుకున్నారు.

శ్రీచందన స్వాగతం పలికించ ముందుగానే, అంతా కర్టెన్ వెనుక ఉన్నారు. "రండి, రండి. మీరేదో ఆర్టికల్ రాస్తోన్నారటకదా, దానికోసం

---

### నివాళులు—సందేశాలు

సత్సాహితీధారలని వర్షించిన విప్లవ ఘనాఘనం శ్రీశ్రీ గారికి అశేష ఆంధ్ర జనత సాహితీ హృదయ సందేశాలు, నివాళులు మమ్మల్ని ఓదార్చే ప్రయత్నంలో మాకు చేరాయి.

విడివిడిగా అందరికీ కృతజ్ఞలు తెలుపుకొనడం సాధ్యంకాదు గనుక ఇలా పత్రికా ముఖంగా - మమ్మల్నోదార్చ ప్రయత్నించి, భవిష్యత్కాలం గురించి ధైర్యాన్నిచ్చిన సహృదయులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

—శ్రీమతి ఎస్. సరోజశ్రీశ్రీ
ఎస్. మంజుల, ఎస్ మంగళ, ఎస్ మాల. ఎస్. రమణ.



ఇంటర్వ్యూ చేస్తున్నారట కదా, నన్ను అడిగేందుకు రాలేదేమిటా అనుకుంటున్నాను" నవ్వుతూ అంది

తన పని సులువవుతోందని అనుకున్నాడు.

"కూర్చోండి" అంది.

"థ్యాంక్స్" అన్నాడు ఏ ప్రశ్న ముందు వేయాలా అనుకుంటూ

"సరే, మీరు ప్రశ్నలు అడక్కముందు, నేనో ప్రశ్న వేస్తాను. మీ ఆవిడ తనే తన తొలిరేయి అనుభవం ఎలా చెప్పిందో వివరిస్తారా"

చప్పున రమాదేవి ప్రశ్నకి జవాబు చెప్పటం గుర్తొచ్చింది.

"రం, నాకు ఆ రోజు ఉదయం నుంచి గుండెల్లో ఏదో భయం, ఏదో తెలియని వింత అనుభవం, పొందబోయే అనుభూతి, గుండె లయబద్ధకంగా ప్రేమ తాళం వాయిస్తోంది. శరీరంలో ధమనులు ద్వారా రాగామృతం ప్రవహిస్తోంది, రాత్రయింది. అయినా నా మనసు నాది, నా అనుభూతి నాది, పో, యిక చెప్పను," అంది.

"ఏం?" అడిగాడు సుందరం.

"అదంతే, స్త్రీ చచ్చేదాకా దాచుకునే రహస్యం" అంది రమ.

"ఏంటయ్యా జవాబు చెప్పవు—" శ్రీచందన మళ్లీ అడిగింది.

"మా ఆవిడ చెప్పలేదండి."

"మీ ఆవిడే చెప్పకపోతే, ఇతర్లని అడగటానికి నీకు సిగ్గెయ్యటంలేదూ, నీకిలా బుద్ధిరాదు. సావిత్రి, దమయంతి, కృష్ణా, శశి, రండి"

బిలబిలమని వచ్చారు. చేతుల్లో బెత్తాలు— చాటలు — సుందరం శరీరంపై అవి నాట్యం చేస్తున్నాయ్.

"వద్దు, వద్దు, ఆగండి, అయ్యో అమ్మో," కేకలు పెడుతూ లేవటానికి ప్రయత్నిస్తున్నాడు సుందరం. అయినా దెబ్బలు తప్పటం లేదు.


o o o

"ఏమిటండీ ఆ కేకలు" కుదుపుతోంది రమాదేవి.

సుందరం చప్పున కళ్లు తెరిచాడు. పరిశీలనగా తానెక్కడున్నదీ చూసుకున్నాడు, జవాబు చెప్పలేదు.

"ఏమిటి? కొట్టకండి, సారీ అండీ, వదిలెయ్యండీ, ఇంకెప్పుడూ రాను, ప్రశ్నించను అంటున్నారేమిటి?"

"ఛ నేనలా అన్నానా, నువ్వేదో కలగని వుంటావు పద, టైమెంత అయిదా, పాలబూత్‌కి వెళ్ళొస్తాను. కాఫీపెట్టు, ఫస్ట్ బస్‌కి వెళ్ళాలి.... కాలేజీ ఓ పెనింగ్ వుంది ఆ వూళ్ళో," మంచం మీదినుంచి లేచి వెళ్ళాడు సుందరం. కలలో అయినా తనకి జరిగిన అవమానం చెప్పుకోవటం అతని కిష్టంలేదు, అతనా వ్యాసం రాయటం మానేశాడు అప్పుడే, ఆ క్షణాన్నే. ★


"సెబాష్ రేఖా, నీది మహా చక్కని సృష్టి... నీ డ్రెస్ పైనే అందరిదీ యిక దృష్టి!"
'అమ్మ చేతిలోని కళతో మెరిసే కొత్తదనం!'
హై పవర్ సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకుతుంది
...అమిత తెల్లగా, కనువిందుగా!
తెల్ల బట్టలకి సెబాష్ తెలుపు,
రంగు బట్టలకి సెబాష్ గెలుపు
High Power
Surf
washes whitest
...and it shows!

# నవరసాల శ్రీశ్రీ



1980 వ సంవత్సరం జనవరి 2 వ తారీఖున ఇంకా తెల్లవారక ముందే మాస్కోలోని క్రెమ్లిన్ భవనంలో లెనిన్ సమాధిముందు ఇవాన్ నిలుచున్నాడు.... రోజూ ఈ సరికే ఇక్కడ ఒక పెద్ద క్యూ ఉండేది. ఇప్పుడు తానొక్కడే ఉన్నాడు. అందరికన్నా ముందుగా వచ్చేశానేమో అనుకున్నాడు. అటు ఇటూ చూశాడు. ఎటూ మనుషుల అలికిడి లేదు. "లెనిన్ సమాధి ముందు మనుష్లేక పోవడమేమటీ? ఆశ్చర్యంగా వుందే" అనుకున్నాడు. ఆ క్రితంరాత్రి రేడియోలో వెలువడ్డ ప్రకటన విని వుంటే అతనికి ఆశ్చర్యం కలిగివుండేది కాదు. కొన్ని మరమ్మత్తుల నిమిత్తం లెనిన్ శవపేటికను వేరే చోటికి కదిలిస్తున్నారనీ, మళ్ళీ ప్రకటన వచ్చేదాకా ఎవరూ క్యూలో నిలబడనక్కరలేదనీ రేడియోలో హెచ్చరించడం జరిగింది. ఈ సంగతి తెలియక ఇవాన్ అలాగే నిలబడి వున్నాడు.

ఇంతలో ఒక సైనికుడు వచ్చి ఉదయం "ప్రావదా" పత్రికను అతనికి చూపించాడు. అప్పుడు తెలిసిందతనికి సమాధిముంపు ఎవరూ లేకపోవడానికి కారణం. తాను తెచ్చిన పువ్వుల దండను భక్తిగా అక్కడే వదిలేసి ఇంటికి వెళ్ళిపోయాడు ఇవాన్.

టాస్ వార్తా సంస్థ కూడా లెనిన్ విషయాన్ని ప్రపంచం అంతటా ప్రచారం చేసింది.

సైన్స్ ఫిక్షన్ సరఫరా చేసే అమెరికన్ జర్నలిస్టులు రకరకాల ఊహా

గానాలతో పత్రికలని నింపివేశారు చంద్రుడికీ భూమికీ మధ్యవున్న అంతరిక్ష నివేశనంలో లెనిన్‌కు ప్రాణప్రతిష్ట చేసే ఆధునిక వైద్య ప్రయోగాలు జరుగుతున్నాయని ఒక పాత్రికేయుడు రాశాడు. అంతకుముందు రెండు రోజుల క్రిందట రష్యన్లు సల్యూట్ 10 అనే అంతరిక్ష పరిశోధనాగారాన్ని కక్ష్యలోకి పంపించిన వార్తాను ఆధారం చేసుకుని ఆతడీ ఊహాగానం చేశాడు. స్పేస్ లేబరెటరీలో ఇద్దరు శప శా[illegible] నిపుణులున్న విషయాన్ని తన వాదానికి ఉపపత్తిగా పేర్కొన్నాడు.

శ్రీహరి కోటలోని మన అంతరిక్ష వైజ్ఞానికులు దీనిని గురించి ఇప్పుడే వ్యాఖ్యానించడానికి వీలులేదనీ, మరో రెండు రోజులైన వేచి చూడవలసి వుందనీ పత్రికా ప్రకటన చేశారు భూమి చుట్టూ తిరుగుతున్న అర్యభట్ట ఏమైనా టెలివిజన్ ఫోటో గ్రాఫులను పంపిస్తున్నదా అన్న ప్రశ్నకు ఔనని గాని, లేదని గాని జవాబు చెప్పడానికి నిరాకరించారు

జనవరి 4 తారీఖున టాస్ వార్తా సంస్థ "లెనిన్‌కు ప్రాణ ప్రతిష్ట చేసే ప్రయత్నాలు ఫలిస్తున్నా" యని ప్రకటించి ప్రపంచాన్నంతటినీ దిగ్భ్రాంతిలో ముంచింది. సోవియట్ మహానాయకునికి ఈ సరికే ప్రాణప్రతిష్ట జరిగిపోయి వుండాలనీ, లేకుంటే టాస్ అటువంటి ప్రకటన చేసి వుండదనీ బ్రిటిష్ సైంటిస్టులు అభిప్రాయపడ్డారు.

ఐక్యరాజ్య సమితిలో అప్పటికే అధిక సంఖ్యాకులుగా వున్న తృతీయ ప్రపంచ సభ్యులు లెనిన్‌కు ఘనమైన స్వాగతం ఇవ్వడానికి తీర్మానించబోయారు. అధికార రీత్యా రష్యానుండి ప్రకటన వెలువడేదాకా ఈ తీర్మానానికి వాయిదా వెయ్యాలనీ అమెరికా అడ్డుపుల్ల వేసింది...."చనిపోయిన మనిషిని బతికించడం అంత తేలికైన పని కాదనీ, బాధ్యత కలిగి సమితి సభ్యులు అనవసర ఉద్రేకాలకు లోను కాకూడదనీ" సమితిలోని అమెరికన్ రాయబారి గంభీరోపన్యాసం చేశాడు

ప్రపంచంలోని కొన్ని మత సంస్థలు, నాస్తిక రాజ్యమైన సోవియట్ యూనియన్ చేస్తున్న ఈ నాటి సరికొత్త ప్రయోగం భగవంతుని సంకల్పానికే విరుద్ధమని ఘోషించాయి. ఈ ప్రయత్నం సఫలం కాకూడదని దైవభక్తులందరూ ప్రార్థనలు జరిపించాలని సిఫారసు చేశాయి ఇండియాలో కొన్ని కొన్ని కూటాలవారికి ఈ సలహా బాగా నచ్చింది....ప్రదర్శనలకనీ ప్రార్థనలకనీ భజనలకనీ చాలా డబ్బు పోగు చెయ్యడం జరిగింది. ఐతే ఆ పెద్ద

# ఈ నెల అద్భుత రసం

మొత్తాలను ఎవరెవరు ఏ ఏ విధాలుగా కైంకర్యం చేశారో ఆ వివరాలేవీ పత్రికల్లో రాలేదు.

జనవరి 5 వతారీఖున శ్రీహరి కోట వైజ్ఞానికులు, లెనిన్ లేచి నిలబడి కాలర్ సవరించుకుంటున్న రేడియో టెలి ఫొటో గ్రాఫును పత్రికల వారికి విడుదల చేశారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం సాధించిన ఈ ఘన విజయాన్ని మన పత్రికలన్నీ వేనోళ్ల శ్లాఘించాయి.

ఐక్యరాజ్య సమితిలో మళ్లీ తర్జన భర్జనలు బయలు దేరాయి. బ్రతికి వస్తున్న లెనిన్‌కు స్వాగతం ఇవ్వడంలో ఎవరికీ భేదాభిప్రాయం అంటూ ఏదీ లేదు. అయితే ఏ దేశానికి ఆ దేశమే తమ ఆతిథ్యాన్ని లెనిన్ మునుముందుగా స్వీకరించాలని పట్టుపట్టాయి. విచిత్రం ఏమిటంటే అమెరికన్లు కూడా లెనిన్‌కు న్యూయార్కులో, మెడిసన్ స్క్వేర్‌లో స్వాగతం ఇస్తామని ప్రతిపాదించారు.... ఆఫ్రికా దేశాల వారెవ్వరికీ ఇది మనస్కరించలేదు.... మాస్కోలోనైనా ఒప్పుకుంటాముగానీ అమెరికాలో ఎక్కడా ఈ సన్మానం జరగడానికి వీలులేదని ఆ దేశాల ప్రతినిధులు గగ్గోలు పెట్టారు.

అప్పటి ఐక్యరాజ్య సమితిలో భారతదేశ ప్రతినిధిగా ఒక తెలుగాయన ఉన్నాడు. ఆయన ఢిల్లీతో నిముషాల మీద సంప్రదించి హైదరాబాదులో ఇది జరిపించడానికి సమితి సభ్యులంతా అంగీకరించాలని విజ్ఞప్తి చేశాడు. లంచి విరామం కారణంగా తీర్మానం మీద మీటింగ్ జరగలేదు. లాబీ వర్గాలలో ఇండియాకు అనుకూలంగా గట్టి ప్రచారమే జరిగింది.... ఈ గౌరవం భారత దేశానికి దక్కడం ఇష్టంలేని కొన్ని రాజ్యాలకు ఆఫ్రికా మీద ఎక్కడలేని అభిమానమూ పుట్టుకొచ్చింది. ఆఖరికి "అంగోలాలో స్వాగతం" అనే తీర్మానం నెగ్గింది.

అంగోలాలో పెద్దపెట్టున ప్రయత్నాలు జరిగి పోతున్న సమయంలో మాస్కోలోని వైజ్ఞానిక బృందం, ప్రస్తుతభూలోకాన్ని ఇంకా అంటిపెట్టుకుని వున్న కలుషిత వాతావరణంలో లెనిన్‌ను భూమిమీద ఎక్కడ దించినా ఆయన జీవించడం కష్టమేమో అన్న సందేహాన్ని వెలిబుచ్చింది. దీన్ని ఆసరాగా తీసుకుని మన దైవభక్తులు మళ్లీ విజృంభించారు.... ప్రపంచాన్ని తమ చెప్పు చేతల్లో పెట్టుకునే వుద్దేశంతో రష్యన్లొక బూటకపు నాటకం ఆడుతున్నారే తప్ప చచ్చిపోయిన మనిషేమిటి? మళ్లీ బతకడమేమిటి? అనే తమ పాత పాటని మరోసారి అంకించుకున్నారు. అయితే మన దేశంలోని ప్రధాన నగరాలలో పలుకుబడిగల సంస్థలుగా రూపొందిన పెక్కు నాస్తిక కేంద్రాలు ఈ దైవ భక్తుల ప్రచారాన్ని తీవ్రంగా ఖండించాయి. హేతువాదానికి శాస్త్ర విజ్ఞానానికీ బద్ధ విరోధులైన ఈ మతాల వాళ్లు తమకు దొరికిన ప్రతి చిన్న విషయాన్ని వుపయోగించుకుని ప్రజలలో గందరగోళాన్ని సృష్టించడం ఇవాళేమీ కొత్తగాదని స్పష్టం చేశారు....

భారతీయ కాలమానం ప్రకారం జనవరి 5 వ తారీఖున 2॥ గంటల 35 నిమిషాలకు ప్రపంచ ప్రజలందరూ రోదసీ పరిశోధనా గారంలో పచార్లు చేస్తున్న లెనిన్‌ను టెలివిజన్ లో చూశారు. ఇది సోవియట్ వైజ్ఞానికులు సాధించిన ఘన విజయంగా ప్రపంచ పత్రికలన్నీ ప్రస్తుతించాయి. కానీ లెనిన్‌కు ఇంకా మాట్లాడే శక్తి రాలేదనీ, ఆయన కంఠంలో శబ్దం పుట్టించే తంత్రులు సరిగా పని చెయ్యడం లేదనీ తెలుసుకున్న అభివృద్ధి నిరోధకులందరూ తమకే గొప్ప విజయం సిద్ధించినట్టుగా లోలోపలే సంతోషించారు. మర్నాడు ప్రపంచ ప్రజలందరినీ వుద్దేశించి ఐదు నిముషాలు లెనిన్ చెయ్యడానికి వుద్దిష్టమైన ప్రసంగం నిరవధికంగా వాయిదా పడిపోయినందుకు అపరిమితానందం (పైకి మాత్రం కాదు) పొందారు.

ఎన్నో శరీర భాగాలను మార్పిడి చేసే శస్త్ర వైద్యం అప్పటికే చాలా అభివృద్ధి చెందినప్పటికీ లెనిన్ సొంత గొంతుతో మాట్లాడితేనే బాగుంటుందనే ఉద్దేశంతో సోవియట్ జీవశాస్త్రజ్ఞులు వేరే తంత్రులను ఉపయోగించ కూడదని నిర్ధారించారు.

అంతరీక్షంలో పునర్జీవం పొందిన వ్యక్తి భూలోకంలో సజీవుడుగా వుండడాని కనుకూలమైన వాతావరణం పరిస్థితులు ఇక్కడ పరిపక్వం కాలేదన్న సోవియట్ శాస్త్రజ్ఞులు అభిప్రాయం సరియైనదే అని ప్రపంచంలోని ప్రముఖ వైజ్ఞానికులందరూ అంగీకరించారు.

ఇది ఒక్క అంగోలా ప్రజలకేకాక యావత్భారత, ప్రపంచ ప్రజలకీ ఆశాభంగం కలిగించింది....

ఒక్క దైవ భక్తులు మాత్రం చచ్చిన వాళ్లు మళ్లీ బతకడానికి వీలు లేని విధంగా భూలోకంలో నానా విధాల కల్మషాన్ని సృష్టించిన భగవంతుని చాకచక్యానికి పరమాహ్లాదభరితులయ్యారు.

అంతరీక్ష వైద్యశాలలోని పరికరాలు క్రమక్రమంగా తమ శక్తిని కోలుపోతున్నాయి. లెనిన్‌ను అక్కడ ఉండనివ్వడం ప్రమాదకరమనే నిర్ణయానికి వచ్చారు సోవియట్ శాస్త్రజ్ఞులు. భూలోకంలో అయితే కనీసం ఆ మహా నాయకుని శరీరాన్నయినా ద్రావకాలతో పదిల పరచవచ్చు. ముమ్ముందు వాతావరణ శాస్త్రం అభివృద్ధి చెందుతున్న కొద్దీ తమ ప్రయత్నాలను మళ్లీ ప్రారంభించవచ్చు.

క్రెమ్లిన్‌లోని లెనిన్ సమాధి పునరుద్ధరింపబడిందని జనవరి 8 వ తేదీన టాస్ వార్తా సంస్థ ప్రకటించింది....

ఆ సాయంత్రం ఇవాన్ పూలదండతో లెనిన్ మాసోలియం ముందు క్యూలో నిలుచున్నాడు. (కల్పితం) ★

## ఎండవల్ల ఎల్లప్పుడూ నల్లబడుతూనే వుంటే
## ఎలా వచ్చేను తెల్లదనం-ఎరుక సేయవే ఓ మనసా!

పుట్టినప్పటినుంచీ, వాళ్ళ శరీరతత్వాల ప్రకారం, ఎక్కువగానో, తక్కువగానో, శరీరం క్రమంగా నల్లబడుతూనే ఉంటుంది. లోపల వున్న కారణం యిది-చర్మం లోపలగల నల్లని రంగు పదార్థం 'మెలానిన్'.



బయట గల కారణం యిది-సూర్యరస్మిలోని అల్ట్రావయొలెట్ కిరణాలు.
ఈ రెంటికీ ఒక పరిష్కారం వచ్చిందిక.

## విజ్ఞాన పరిశోధన ఫలించింది!

మేం జీవాణువుల యొక్క గర్భగృహంలోకి ప్రవేశించి రంగుల వరాన్ని తీసుకొచ్చాం-నల్లదనాన్ని వ్యాపించకుండా అరికట్టడం, పూర్తిగా కరిగించడం. దాంతో ఒక క్రీమ్ ఉదయించింది-ఫెయిర్ అండ్ లవ్లీ. కరుకైన రసాయనిక ద్రవ్యాలుగాని, బ్లీచింగ్‌గాని, కలపని సున్నితమైన విధానం.

## చూడండి యిది ఎలా పనిచేస్తుందో!

లోపలా, బయటా రెండు విధాలుగా-

చర్మం లోపల:- చర్మం అడుగున మృదువుగా, సురక్షితంగా నల్లబరిచే ప్రక్రియను వెనుకకుతిప్పి, వంటిచాయను ఎర్రబరుస్తుంది.
చర్మం బయట:- 'సూర్యరస్మిని వడబోసే' ప్రత్యేకమైన పదార్థాలు మీ చర్మాన్ని అల్ట్రావయొలెట్ కిరణాలు నల్లబరచకుండా అడ్డగిస్తాయి.

## ఇది అంత గొప్పగా పని చేస్తుందా!

ఇలాంటి ప్రభావంగల, సున్నితమైనది ప్రపంచంలో మరొకటి లేదు కేవలం యీ క్రీమ్ మాత్రమే తన శక్తిని నిరూపించింది. యీ దేశంలోనూ, విదేశాల్లోనూ, 7 ఏళ్ళుగా.

కేవలం 6 వారాల్లో మీ కళ్ళతో మీరే చూస్తారు రంగు మారడాన్ని. పూర్తి వివరాలకోసం వీరికి వ్రాయండి.

FAIR & LOVELY ADVISER,
P. O. BOX 758, BOMBAY 400 021.




# ఫెయిర్ అండ్ లవ్లీ

నల్లని చర్మాన్ని ఎర్రబరిచే క్రీమ్

హిందూస్థాన్ లివర్ లిమిటెడ్ వారి ఉత్పత్తి

**ఇది సహజంగా, మృదువుగా మీ వంటిచాయను పెంపొందిస్తుంది**

# ఇది సమ్మెల కాలమనీ...




హ్యూమరాలజీ-8 యర్రంశెట్టి శాయి

"మన కోర్కెలు చాలా న్యాయమైనవి కాదని ఎవ్వరూ అనలేరు. అలాంటప్పుడు ఈ కోర్కెలు ఎందుకు తీర్చరు? మనలో అవినీతి పరులుండవచ్చు జీతంతో అవసరంలేనంత పై సంపాదన గల్గుండవచ్చు. కాని అలాంటి వాళ్లు అన్నిచోట్లా ఉంటారు. రాజకీయాల్లో మరీ ఎక్కువ. ఆ మాట కొస్తే అవినీతి అనేది ప్రపంచమంతటా తెగ ఉందనీ కనుక మనం దాన్ని గురించి ఏ మాత్రం పట్టించుకో కూడదనీ మన ప్రధానమంత్రిగారే స్వయంగా తెలవిచ్చారు. కనుక సోదరులారా! మన న్యాయమయిన కోర్కెలు సాధించుకోవాలంటే ప్రస్తుత పరిస్థితుల్లో సమ్మె ఒక్కటే మార్గమని నేను మనవి చేస్తున్నాను. ఈ క్షణం నుంచే మన సమ్మె ప్రారంభమవుతోంది—

సమ్మె చేస్తే ప్రజలకు ఇబ్బంది.' అంటూ ప్రభుత్వం చెప్పే మాటలు నమ్మకండి। మనమూ ప్రజల్లో భాగమే।"

అంతా కోలాహలం, తప్పట్లు నినాదాలు మార్మోగిపోయినాయ్ గోపాల్రావ్ స్టేజి దిగి రాగానే శాయిరామ్ కలుసుకున్నాడు.

"అమ్మయ్యా! బతికాను। ప్రభుత్వంతో చర్చలు ఫలప్రదమయి సమ్మె జరగదేమోనని తెగ భయపడ్డాను" అన్నాడు శాయిరామ్.

గోపాల్రావ్ ఆశ్చర్యపోయాడు.

"జరగకపోతే భయమెందుకు?"

"బోలెడు ఇంటి వ్యవహారాలు చూసుకోవాల్సి ఉంది। నెల రోజులు శెలవు ఏకబిగిన కావాలంటే దొరకదు కదా। అందుకని ప్రతి సంవత్సరం ఇంటి వ్యవహారాలన్నీ సమ్మె టైమ్‌లోనే పూర్తి చేసుకుంటాను." అన్నాడతను.

"అసలు నన్నడిగితే, ప్రతి వాడికీ 'సమ్మె శెలవు' అని నెల రోజులు ప్రత్యేకంగా ఉంచాలంటాను। ఎవడికి వాడు సమ్మె చేసుకుని ఆ లీవ్ వాడుకొనే వీలుండాలి", అన్నాడు రంగారెడ్డి.

మా కాలనీ వాళ్ళంతా ఒకే డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తుండడంవల్ల అందరం గుమి కూడాము.

అందరూ రంగారెడ్డి 'అభిప్రాయం పరిశీలించదగ్గదే అని బలపర్చారు.

మైక్ దగ్గరకు మాజీ కేంద్ర మంత్రి వర్యులు వచ్చి ఉపన్యాసం ప్రారంభించారు.

"ఇగో-మీరడిగే కోర్కెలు ఏమైతే ఉన్నవో-అవి పూరా ఇన్సాఫ్ తోటు న్యాయ్ మరి గీ రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను ఖతం జేయనికి జరంత గూడ కోషిష్ జేస్తలేదు. నేనేగిట్ల గిప్పుడు మినిష్టరున్నట్టయితె మీ డిమాండ్లన్నీ శాంక్షన్ జెస్తుంటి-"

జనంలో నుంచి ఎవరో గట్టిగా అరిచారు.

"అరే బాడుకావ్! మార్రైల్వే వోళ్ళం స్ట్రైక్ జేస్తున్నప్పుడు-వాళ్ళ ఇండ్లలోకి పోలీసుల్ని పంపి, భార్యలను అవమానించి, పిల్లలను పరిషాన్జేసి, సాలమందిని కాలుషల్లోకెళ్ళి చిట్టీ ఇచ్చినావ్ గుర్తులేదురా! నీయవ్వా- ఇప్పుడే స్టేట్ గవర్నమెంటోళ్ళను జూస్తే ఇంత దుఃఖత అవుతున్నది? లే-సాలె! స్టేజి దిగు."

మరి కొంత మంది కూడా ఇంచుమించుగా అలాంటి అర్థం వచ్చే భాష వాడడంతో మాజీ కేంద్ర మంత్రిగారు స్టేజి దిగిపోయారు.

మీటింగ్ ముగిసింది.

"ఇప్పుడేం చేద్దాం?" అడిగాడు శాయిరామ్.

"ఏదయినా సినిమాకి పోదాం పదండి।" అన్నాడు గోపాల్రావ్.

అందరం సైకిళ్ళెక్కి మార్నింగ్ షో కి బయల్దేరాం.

సినిమాలో రష్ ఎక్కువగానే ఉంది.

సినిమా మొదలయిన పావుగంటకే కరెంట్ పోయింది. అర గంటయినా కరెంట్ రాలేదు. చివరకు హాల్ గేట్ కీపర్ స్టేజి మీద కొచ్చాడు.

"దేఖోబాయ్! ఎలక్ట్రిసిటి డిపార్ట్ మెంటోళ్లు స్ట్రైక్ జేస్తున్రని ఫోన్లో జెప్పిన్రు! ఇంక మీ రిండ్లకు పోన్రి" అన్నాడు వినయంగా.

జనంలోనుంచి కలకలం- కేకలు మొదలయ్యాయ్.

"కరెంట్ పోతే ఏమాయె- జనరేటర్ స్టార్ట్ జెయ్యలే-" అంటూ ఎవరో అరిచారు.

"జనరేటర్ ఖరాబున్నది-"

"ఎవళ్ళు జెప్తరు?"

"నేను జెప్తున్నా!"

"నవ్వెవడివోయ్?"

"నువ్వెవ్రడా బాడుకవ్!"

ఇద్దరూ ముందుకి దూకి చొక్కాలు పట్టుకోబోయేంతలో మేనేజర్ వచ్చి విడిపించాడు.

"ఇగో- అర్ధగంటలో జనరేటర్ రిపేర్ గిట్ల జేయించి సినిమా షురూ చేయకబోతివా- ఫర్నీచరంతా జలాయిస్తాం-" అన్నాడు ఇంకొకడు.

"ఎలక్ట్రిసిటీ వాళ్ళకి మరీ అలుసెక్కువయిపోయింది. 'ఆ' అంటే స్ట్రైక్-

'ఊ' అంటే స్ట్రైక్" అన్నాడు గోపాల్రావ్ చిరాకుగా.

వాళ్ళ స్ట్రైక్ మూలాన- పదిహేను రోజులు కరెంట్ లేకపోవడంవల్ల మా పిల్లలిద్దరూ పరీక్షతప్పారు-" అన్నాడు రంగారావు.

"నన్నడిగితే మిలటరీనుంచి ఎలక్ట్రికల్ ఇంజనీర్స్‌ని తీసుకొచ్చి వీళ్ళ సమ్మె విరగ్గొట్టాలి-" అన్నాడు శాయిరామ్.

మెకానిక్ అర్జంటుగా వచ్చి జనరేటర్ స్టార్ట్ చేశాడు.

సినిమా మళ్ళీప్రారంభమయింది. ఈసారి మళ్లీ పదినిముషాలకే ఆగిపోయింది


"మళ్ళీఏంరోగమొచ్చింది?" ఎవరో అరిచారు.

"గిప్పుడె ఫోన్లో ఇన్‌ఫర్మేషనొచ్చినాది! మన ఆంధ్రప్రదేశ్ సినిమా హాల్స్ అసోషియేషన్ వాళ్ళు సడెన్‌గా సమ్మె షురూ జేసిన్రు! కనుక సమ్మె ఖతమయేవరకూ సినిమాలు నడవయి మీరుగూడా సమ్మె జేసేటోళ్లే, మా కష్టాలు మాకు న్నాయి. జరంత సమజ్ చేసుకోండి. జరంత మీరు బయటకు పోతె, థియేటర్ మూసి సమ్మెచేసుకుంటం"

అందరూ కోపంగా అరుపులూ కేకలూ తిట్లూ మొదలెట్టి చేసేదిలేక బయటకు నడిచారు.

"ఆట మధ్యలో సమ్మెఏమిటి? వీళ్ళకేమయినా బుద్ధుందా?" కోపంగా అన్నాడు గోపాల్రావు.

జ్యోతి




"అబ్బే! దేశంలో డిసిప్లిన్ అనేది లేకుండా పోతోంది" అన్నాడు రాందాస్.

అందరం మళ్ళీ సైకిళ్ళు తీసుకుని రోడ్డుమీదకొచ్చాం!

"ఇప్పుడెక్కడికి పోదాం?" అడిగాడు శాయిరామ్.

ఏదయినా హోటల్‌కిపోయి కాసేపు బాతాఖానీ వేద్దాం"! సలహా ఇచ్చాడు రంగారెడ్డి

సైకిళ్ళు బయల్దేరాయ్.

పాతికగజాలయినా వెళ్ళకముందే హఠాత్తుగా మలుపు తిరిగిన రోడ్డుకి అడ్డంగా నిలువెత్తు గొయ్యి కనిపించింది. అందరూ సడన్‌బ్రేకు వేసుకుని ఆగిపోయారుగానీ- గోపాల్రావు సైకిల్‌కి బ్రేకులులేకపోవడంతో- సైకిల్‌మీద కూర్చున్న యాదగిరితో సహా గోతిలో పడిపోయారు. సైకిల్ వాళ్ళిద్దరిమీదా ఉంది.

అందరం కలిసి వాళ్ళని బయటకు లాగాము అతికష్టంమీద.

ఆ గొయ్యి తవ్విన వాటర్‌వర్క్స్ డిపార్ట్‌మెంట్ వాళ్ళు ఆపక్కనే నిలబడి సిగరెట్టు తాగుతూ కబుర్లు చెప్పుకుంటున్నారు.

"ఏయ్. గొయ్యి తవ్వినవాళ్ళకి పూడ్చడం తెలీదూ?" కోపంగా అరిచాడు రంగారెడ్డి చొక్కాచేతులు మడుస్తూ.

"ఎందుకు తెలీదు? తెలీదని ఎవరన్నారసలు?" ఆశ్చర్యంగా అడిగాడు ఆగ్రూప్‌లో ఒకడు.

"తెలిస్తే నడిరోడ్డుమీద ఇంతపెద్ద గొయ్యితవ్వి ఎందుకు వదిలేసినట్లు?"

"ఎందుకేమిటి సార్? లైటినింగ్ స్ట్రైక్- చేస్తున్నాం, రోడ్లన్నీ గోతులు తవ్వాక- హఠాత్తుగా సమ్మె చేయాలని మా యూనియన్ ఆదేశాలిచ్చింది. మొత్తం సిటీలో ట్రాఫిక్కంతా ఈ గోతుల దగ్గర స్తంభించిపోతుందికదా దాంతో మా వర్కర్స్ కోర్కెలు

అప్పటికప్పుడు తీర్చడానికి ప్రభుత్వం వప్పుకోకేంజేస్తుంది?"

"మీకేమయినా బుద్ధుందా? ఇలా ప్రమాదకరమయిన పరిస్థితుల్లో ప్రజలను ఇరికించి సమ్మెజేస్తారా?" బాధతో మూలుగుతూనే అరచాడు గోపాల్రావు.

"ఇదిగో- ప్రజలమీద పెద్ద ప్రేమున్నట్లు బోడి పోజివ్వకు. వాళ్ళమీద అంత ప్రేముంటే మీరెందుకు సమ్మె జేస్తున్నట్లు?" అడిగాడతను నింపాదిగా

గోపాల్రావు ఉలిక్కి పడ్డాడు.

"మేమా? మేము సమ్మెజేస్తున్నామని ఎవరు చెప్పారు నీకు?"

అతను విరగబడి నవ్వాడు.

"భలేవాడివి దొరికావులే. చొక్కాకున్న బాడ్జిచూస్తే తెలీటం లేదూ?"

అందరం తెల్లబోయినట్లు ఒకరి మొఖాలొకరు చూసుకున్నాం.

గోపాల్రావు కాలు ఫ్రాక్చరయినట్లు అందరికీ అనుమానం కలిగింది. కాలు కింద పెట్టలేక పోతున్నాడతను

"ఆటోలో హాస్పటల్‌కి తీసుకెళ్దాం" అన్నాడు శాయిరామ్

ఆపక్కనేవున్న ఆటోరిక్షా దగ్గరకు పరుగెత్తాం నేనూ, శాయిరామ్. ఆటో రిక్షావాడు సీరియస్‌గా వెనకసీట్లో పడుకుని సిగిరెట్ తాగుతున్నాడు.

"ఆటో— త్వరగా హాస్పటల్‌కి వెళ్ళాలి పద-" అన్నాను ఆత్రుతగా. వాడు మావంక- 'ఉరుక్కు' అనే పురుగున్నా చూసినట్లు చూశాడు. చూడ్డమే లికుండా 'ఉఫ్' అని ఊదాడు.

నేనూ శాయిరాం మొఖాలు చూచుకున్నాం.

"ఏయ్ మిస్టర్- నీకే చెప్పేది- త్వరగా హాస్పటల్‌కి వెళ్ళాలి-"

"గో- టు- హెల్-" అన్నాడు ఆటోవాడు మరో దమ్ముపీల్చి

"ఏమిటి?"

"గో- టు- హెల్- "

"ఏమిటి గో- టు- హెల్" కోపంగా అడిగాడు శాయిరామ్.

"ఇంగ్లీషు తెలీదా?"

"తెలుసు-"

"తెలుస్తే ఏ. బి. సి. డి లు చివరి వరకూ చెప్పు-"

"ఇప్పుడదంతా ఎందుకు అర్జంటుగా హాస్పటల్ వెళ్ళాలంటుంటేనూ?" భయంగా అన్నాడు శాయిరామ్.

నాకు శాయిరామ్ వీక్‌నెస్ తెలుసు!

'యు'- 'వి' అన్నఅక్షరాల్లో ఏది ముందో ఏది వెనుకో శాయిరామ్‌కి ఇప్పటికి కన్‌ఫ్యూజనే.


"అయితే నీకు ఇంగ్లీష్‌రాదు వికటాట్టహాసం చేశాడు ఆటోవాడు"

"వచ్చు" అన్నాడు శాయిరామ్

"నీకు ఏ. బి సి. డీ. లు తెలుస్తే హాస్పటల్‌కి రమ్మని పిలువవు."

"ఎందుకు పిలవను?"

"ఎందుకంటే ఇవాల్టి ఇంగ్లీష్ పేపర్లో మా ఆటో అసోషియేషన్




వాళ్లు స్ట్రైయిక్ చేస్తున్నట్లు రాసినా-నీకా విషయం తెలీలేదు కాబట్టి."

"మీరెందుకు సమ్మెజేస్తున్నారు?" అనడిగాను అతనిని.

"సవాలక్ష కారణాలుంటాయ్- మీకెందుకు- ఆర్చేవారా తీర్చేవారా" అంటూ మరో సిగరెట్ వెలిగించుకుని మావంక మళ్లీ 'ఉసుళ్ళ' ను చూసినట్లు చూసి 'ఉఫ్' అని ఊదాడు.

ఇక లాభం లేదని మేము వెనక్కు వచ్చేశాము.

అందరం కలసి గోపాల్రావుకి సహాయంచేస్తూ బస్స్టాండ్ దగ్గరకు తీసుకెళ్ళాము. అరగంట నుంచున్నా బస్ రాకపోయే సరికి అనుమానం వచ్చింది.

"కొంపదీసి వీళ్ళు స్ట్రైక్ చేయటం లేదుకదా" అన్నాడు రాందాస్ అనుమానంగా. ఈ లోగా ఎదురుగా కేకలు అరుపులు వినిపించాయ్.

విద్యార్థులు చాలామంది పుస్తకాలు చేత్తో పట్టుకుని నినాదాలు చేస్తున్నారు.

"కాపీలు పట్టుకోవడం నశించాలి

పరీక్షా విధానం- మారాలి

గ్రేస్మార్కులు- కావాలి-

మినిమమ్ పాస్మార్క్- ఇంకా తగ్గాలి"

ఆ నినాదాలు ఇస్తోంది మరెవరో కాదు. మా రాందాస్ కొడుకేవాడు! వాడు ఎనిమిదోక్లాస్ చదువుతున్నాడు. వాడితోపాటు కాలనీ కుర్రాళ్ళు చాలా మంది ఉన్నారు.

"ఒరేయ్. ఇలారా." పిలిచాడు రాందాస్.

"వాట్ డాడీ?"

"స్కూలుకెళ్ళరా అంటే ఇక్కడ తిరుగుతన్నావా?"

"మేము సమ్మె చేస్తున్నాం డాడీ. తిరగటంలేదు. పొద్దున్నించీ ఇప్పటి వరకూ ఆరు బస్సులు తగలబెట్టాం- ఎనిమిది బస్సులమీద రాళ్లు కొట్టాం- పధ్నాలుగు బతల టైర్లు కోసేశాం-"

"అయితే బస్సులు తిరక్కపోవడం మీ ప్రభావమే నన్నమాట. పద ఇంటికి"

"సారీడాడీ. మీరూ సమ్మె జేస్తున్నారు కదా. నేను అడ్డుతగిలానా? ఎవరిసమ్మె వారిది. ఇలా జోక్యం కలి

గించుకోవడం, ఆలిండియా స్ట్రైకర్స్ అసోసియేషన్ నిబంధలకు వ్యతిరేకం-" అనేసి మళ్లీ నినాదాలు చేసుకుంటూ వెళ్లిపోయాడు.

చేసేదిలేక ఓ రిక్షా పాతికరూపాయలకు మాట్లాడి గోపాల్రావుని హాస్పటల్ కి తీసుకెళ్లాం.

అప్పటికప్పుడే ఆపరేషన్ ఏర్పాట్లు పూర్తవుతున్నాయ్.

తీరా మొదలెట్టేముందు హాస్పటలంతా పెద్ద కేకలు వినిపించినయ్. నర్సులంతా బయటకు పరుగెత్తి ముందు నిలబడి నినాదాలు చేయసాగారు.

"మరేంలేదు, వాళ్ళు రెండుగంటలపాటు టోకెన్ స్ట్రైక్ చేస్తున్నారు. వాళ్లు మళ్ళి డ్యూటీలో కొచ్చాక ఆపరేషన్ చేస్తాము-" అనేసి గోపాల్రావుని ఆపరేషన్ టేబుల్ మీద వదిలేసి ఎవర్దారిన వాళ్లు వెళ్ళిపోయారు. రెండు గంటలయ్యాక నర్సులంతా మళ్ళి డ్యూటీలో కొచ్చారు.

ఆపరేషన్ ప్రారంభమయింది.

సగం అయ్యేసరికి మళ్లీ కేకలు వినిపించాయ్.

"మళ్లీ ఏమిటి?" భయంగా అక్కడున్న నర్సునడిగాడు శాయిరామ్.

"డాక్టర్లు లైటెనింగ్ స్ట్రైక్ చేస్తున్నారు"

"ఎందుకు?"

"అదింకా ఎవ్వరికీ తెలీదు. సమ్మె హఠాత్తుగా ప్రారంభించాలని పైనుంచి డాక్టర్స్ అసోసియేషన్ వాళ్లు ఫోన్జేశారుట."

ఆమె చెప్తుండగానే డాక్టర్లందరూ చేతులు తుడుచుకుంటూ బయటికెళ్ళిపోయారు.

"డాక్టరుగారూ- ఆపరేషన్ పూర్తి చేయరూ?" ఆందోళనగా వెంటపరిగెడుతూ అడిగాడు రెడ్డి

"ఏడ్చినట్లుంది. లైటెనింగ్ స్ట్రైక్ అంటే ఎక్కడివక్కడే వదిలేయాలి."

"మరిఇప్పుడు పేషెంట్ గతేమిటి?"

"మేము సమ్మె విరమించేవరకూ అలాగే ఉండాలి."

"ఒకవేళ మధ్యలో చచ్చిపోతే?"

"అలా పేషెంట్లు చచ్చిపోవడం- మా సమ్మెకెంతో మంచిది. ఎంత ఎక్కువ మంది టాపా కడుతుంటే ప్రభుత్వం అంత భయపడి మా డిమాండ్స్ అంగీకరిస్తుందన్నమాట."

మేమేం చేసేదిలేక గోపాల్రావ్ నీ- సగం ఆపరేషన్ అయిన అతనికాలిసీ జాగ్రత్తగా ప్రైవేట్ హాస్పటల్ కి తీసుకుపోబోతుంటే ఓవ్యక్తి హడావుడిగా మాదగ్గరకొచ్చాడు.


"సార్ ఆపరేషన్ నేను పూర్తి చేసేస్తాను. రెండువందలు కాష్ఇవ్వండి చాలు."

---

"ఒరే రామూ అడవిలో ఉండే పది రకాల జంతువుల పేర్లు చెప్పు"

"ఏనుగు, సింహం ఇంకా... ఇంకా... ఆ. ఇంకొక ఎనిమిది సింహాలండీ"


# చెమటకాయల బాధనుండి ఉపశమనానికి టాల్కం పౌడర్ కాదు నైసిల్ కావాలి!



## నైసిల్ వాడండి

**చెమటకాయల బాధనుండి శీఘ్ర ఉపశమనం పొందండి**






HTB-GLL/8806

2 ప్యాక్‌లలో లభిస్తుంది—'[illegible]' మరియు 'కాండర్ ఫుడ్'

నైసిల్ చెమటకాయల బాధనుండి ప్రతిదశలోనూ ఉపశమనాన్నిచ్చేందుకై ప్రత్యేకించి రూపొందించబడిన ఔషధయుక్త పౌడర్. టాల్కం పౌడర్లవలెకాక ఇది క్రిమిచర్యను అరికట్టి బాధ శ్రుతిమించకుండ చేస్తుంది.

1. అతిగా వచ్చే చెమటను ఆపుతుంది. 2. చెమటను పీలుస్తుంది. 3. దుర్గంధకారక క్రిములను ధ్వంసం చేస్తుంది. 4. శరీరానికి హాయినిస్తుంది.

మంచి ఆరోగ్యానికి మూలస్థానం

**గ్లాక్సో**

"అదేమిటి? మీరు స్ట్రైక్ చేయటం లేదా?" అడిగాడు గోపాల్రావు

"మా వార్డ్‌బాయిస్‌కి సమ్మె ఏమీ లేదుకదండీ."

అందరం అదిరిపడ్డాం.

"నువ్వు వార్డ్‌బాయ్‌వా?"

"అవునండీ."

"మరి ఆపరేషన్ చేస్తాననంటా వేమిటి?"

"పధ్నాలుగేళ్ళనుంచీ ఇక్కడే వార్డ్‌బాయ్‌గా ఉన్నాసార్. ఆమాత్రం తెలీదేంటి? మా ఇంటి దగ్గర నాకు ఆపరేషన్ థియేటర్ ఉంది సార్. పేషంట్లు ఎక్కువ దొరకటం లేదుగానీ లేపోతే ఈ వెధవవుద్యోగం ఎందుకుచేస్తాను." బాబ్బాబు. పోనీ వందివ్వండి చాలు ఫస్ట్‌క్లాస్ ఆపరేషన్ చేస్తాను."

అతికష్టం మీద వాడిని వదిలించుకుని గోపాల్రావుని ప్రైవేట్ హాస్పటల్‌కి తీసుకెళ్ళి ఎడ్మిట్ చేశాం.

మిగిలిన వాళ్ళందరం ఆకలితో మలమల మాడుతూ మా కాలనీకి నడుచుకుంటూ చేరుకునేసరికి- కాలనీలో పెద్ద మీటింగ్ జరుగుతోంది. కాలనీ ఆడాళ్ళందరూ కూర్చుని ఉన్నారక్కడ

"కనుక సోదరీమణులారా!- ప్రతిరోజూ మనకో గండంగా తయారు చేస్తున్నారీ మగాళ్ళు. మిల్క్‌వాన్ ఆలస్యమయి కాఫీ ఆలస్యమయితే భార్యల్నే తిడతారు. కూరగాయలు దొరక్కపోతే మనదే బాధ్యత- వంట కుదరకపోతే మనదే తప్పు- చాకలి రాకపోయినా- పంపులో నీళ్ళు రాకపోయినా మనమే రెస్పాన్సిబుల్...."

"షేమ్- షేమ్-" అని అరిచారు చాలామంది.

"కనుక మనం నిన్న తీసుకున్న రహస్య నిర్ణయం ప్రకారం- ఈరోజు నుంచీ సమ్మెచేస్తున్నాం. అంటే అసలు వంట చేయమని కాదు. కేవలం మనకీ పిల్లలకూమాత్రమే వండుకుంటామన్నమాట. మనమీద ఈ మగవాళ్ల గుండాయిజం తగ్గేవరకూ మనం ఈ పద్ధతి అనుసరించక తప్పదు. సమ్మె ఈరోజునుంచే చేయాలని ఎందుకనుకున్నామంటే- ఇవ్వాళ్టినుంచే మన ఆంధ్రప్రదేశ్‌లో అన్ని హోటళ్లవాళ్లూ సమ్మెజేస్తున్నారు కనుక- అంటే మగాళ్లకు ఇంట్లోనూ బయట కూడా తిండి ఉండదు- దెబ్బకు మన డిమాండ్లన్నీ అంగీకరించి తీరాలి..."

తప్పట్లు, కేకలూ, కోలాహలం,

మాతోపాటు శాయిరామ్ కూడా అక్కడేకూలబడిపోయాడు నీరసంగా ★

---

✱ దోమగతి ఇంతే ✱



దోమక్కూడా దంతాలు ఉంటాయట ఎన్నో కాదు 47 మాత్రమే.


టాప్ స్టార్ ఉన్న
కప్పు ఏది?
చూడండి, ఇక్కడ
చిక్కని, కమ్మని టీ ఉన్నది




LIPTON
TOP STAR

# కల్లోల గౌతమి

## లల్లాదేవి

యౌవనమంతాలూకూ మిసిమితో మెరమెరలాడుతున్న చెంపలు చిత్తడి అయినాయి. కనులు కింసుక పుష్పాలవలె శరశించాయి.

ఆమె ఆవేదన గుర్తించినాడు.

“అమ్మా, కొండచరియల మీద పుట్టి సువిశాలమయిన మైదానాల మీదికి పరుగుతీసే సెలయేళ్ళ వేగంతో ప్రవహించాలనుకుంటూ శాంతి సంపన్నమయిన, అందమయిన, ఉన్నతమయిన భవితవ్యం వైపుగా పయనిస్తున్నారు మీరు. ప్రపంచాన్నిచూడవలసింది మీరే!

కాని ఆర్య రాజులకు తొత్తు అయిన శమంతుని బిడారులకు వెళ్ళవద్దని ఎందుకు చెప్పానో మీకు తెలియదు. మీరు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు నిండిన దక్షిణాది గణాలలో పుట్టి పెరిగారు.

శాద్వలాలకై వెదకులాడే హరిణశాబకాలు మాటుపెట్టిన వేటగాడు పన్నిన ఉచ్చులో తగులుకుంటాయి. అంతటితో ప్రకృతి బిడ్డగా, ఈ సువిశాల భూమండలం తనదిగా భావించి ఛెంగున గెంతుతూ, సెలయేటి ఊటలలో దాహశాంతికై పరుగులు తీసే హరిణ శాబకాల స్వేచ్ఛ ఆసాంతమవుతుంది. అంతేకాదు బ్రతుకు అంతమవుతుంది.


ఆ అమాయిక ప్రాణి వేటగానికి ఆహారంలా మారిపోతుంది.

ఔత్తరాహులు అటువంటి వారు తల్లీ, మాటు పెట్టే వేటగాళ్లు....

### జరిగినకథ

(తుల్యభాగ తండ్రి శక్తి సంపన్నతల సంధ్యాకాలంలో ఔత్తరాహుల యుద్ధోన్మాద కారుమేఘాల సందర్శన సమయం అది.... తుల్యభాగ తల్లి పొలాల నన్ని హలాల దున్నే తరుణంలో వెళ్ళి చూడదల్చింది తుల్యభాగ- కానీ తండ్రికి ఆ విధంగా చెప్పి ఔత్తరాహుండి బిడారు చూడాలనే వుద్దేశంతో చెలికత్తెలతో వెళ్ళడానికి నిర్ణయించింది.... తండ్రికిష్టం లేకపోయినా....)

దక్షిణాది వారు శాంతి కాముకులని వారికి తెలుసు. మంచి వారని వారికి తెలుసు క్రియాశీలుడు, సమర్థుడు అయిన దురాగ్రుని పట్ల మంచితనమే అసమర్థత అవుతుంది ఈ దాక్షిణాత్యుల స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని చూస్తే వారికి సూయ.




అందునించి వారి సంపదలు దోచుకుని, స్వాతంత్ర్యాన్ని హరించి బానిసలుగా మార్చి ఔత్తరాహులకు అమ్మివేయాలని ప్రయత్నిస్తారు. దాక్షిణాత్యుల సంపదలు దోచనిదే ఔత్త రాహులయిన ఆర్య ప్రభువులకు అంత ఉన్నతి ఎక్కడిది? ఈ విషయంలో చిక్కిన వారంతా బానిసలు అయ్యారు. ఔత్తరాహులు అపురూప మయిన వస్తు సంచయాన్ని అంత దూరంనించి తేరగా తీసుకు వచ్చి అతి చౌకగా యిస్తారన్న భ్రాంతి మీకెందుకు?

ఆ ఛాయలకు పోవాలన్న ఆలోచన అనుచితమని చెప్పాలని నేను ప్రయత్నిస్తున్నాను. కాని నిన్ను నొప్పించాలని కాదు" అన్నాడు కుండాలకుడు.

శ్రద్ధాసక్తులతో అతని మాటలను ఆలకించింది తుల్యభాగ. ఆ మాటలు వింటున్నప్పుడూ ఆమె అంతర్యం మందు పాతరలా అయింది.

దాక్షిణాత్యులను బానిసలుగా మార్చి, ఆడవాళ్ళను అంగళ్ళలో విక్రయించే వారిమీద కోపం పెల్లుబికి వచ్చింది.

"నాన్నగారూ, కేవలం ఔత్తరాహుల అపురూప వస్తు సంచయాలను చూడాలన్న ఉబలాటమే నేను బయలుదేరిన కారణం కాని ఇప్పుడు ఆ బిడారును ఎలా చూడాలో అలా చూస్తాను

అక్కడ ఔత్త రాహుల గురించి నేను తెలుసుకోదలచిన సంగతులు చాలా ఉన్నాయి ఇంక వారి శక్తి సంపన్నత అంటారా?

అతడు శమంతుడు కావచ్చు మీ బిడ్డను బానిసగా మార్చగలిగినవాడు కాడు. నా మీద పరిపూర్ణ మయిన విశ్వాసముంచి బిడారు చూచేందుకు అనుమతి యివ్వండి.

ఆర్య రాజుల శక్తిసంపన్నతను అంచనా వేసేందుకు ఇదొక అవకాశంగా

తీసుకుంటాను. భావి దక్షిణ భారత చరిత్రలో సంభవం కానున్న ఔత్తరాహుల మీది పోరాటంలో విజయానికి ఈ బిడారులను సందర్శించి రావటం ప్రారంభ ఘట్ట మనుకోండి.

నాన్నగారూ, నన్ను ఆశీర్వదించి పంపండి" అంటూ వొంగి వారి పాదాలకు నుదురు తాకించింది తుల్యభాగ.

కుండాలకుని మనసు ఉద్విగ్నమయింది. ముఖం ఉత్తేజిత మయింది. అంతర్యం అగ్ని వేదికలా అయిపోయింది.

"కుమారీ, నీవింక బాలికా చపలత్వాన్ని విడచి పెట్టు. నీ జాతి జనుల శ్రేయః కామనతో నీవు చేసే ప్రతి పనిని నేను సమర్థిస్తాను. అంతేకాదు, ఔత్తరాహుల ఆగడాలను అరికట్టేందుకు ఈ క్షణంనుంచి విశ్రమించక శ్రమించు.

ఏ ఆశయం కోసమయితే నీ తండ్రిని అయిన నేను సుదీర్ఘమయిన జీవిత కాలమంతా శ్రమించానో ఆ ఆశయానికే నీవుకూడ అంకితమవ్వాలి. దక్షిణాది భూముల్లో ప్రవహించే జీవ నదుల జల ధారల్ని తాగి నిలుపుకున్న ప్రాణాలు మనవి.

దక్షిణాది నది తీరభూముల్లో పండిన పంటలు తిని పెంచుకున్న రక్త మాంసాలు మనవి.

దక్షిణాదిన వీచే గాలులు మన ప్రాణ వాయువులు.

అందునించి ఈ దక్షిణాది నదీ తీరాలలో విస్తరిల్లిన నాగరికతను కాపాడు కోవటం మన కర్తవ్యం అని సర్వదాస్మరించు.


నా ఆత్మను పంచుకు పుట్టిన నీవు నాలాగే జాతి జనుల శ్రేయః కామనతో జీవించు. చిరకాలం వర్ధిల్లు!!" అంటూ ఆమె శిరస్సున చేయి వుంచి ఆశీర్వ దించినాడు కుండాలకుడు.

తండ్రి ఆశీస్సులు అందగానే తుల్యభాగ శక్తి సంపన్నత అధికాధిక మయింది. ఆమె వెంటనే విడిచిన బాణంలా అశ్వంమీదికి లంఘించింది. వెంట వచ్చిన మిత్రబృంద మంతా అశ్వాలను అధిరోహించారు.

కొరడా కొసలు ఛెళ్లు మన్నాయి.

---

✱ కళ్ళ డాక్టర్ : ఇదిగో చూడండి! మీరు కళ్ళ జోడు పెట్టుకోవలసిందే.
పేషంట్ : బాగుందండోయ్! కళ్ళజోడిదేం- ఉందిగా
కళ్ళ డాక్టర్ : ఆ! ఉందా! అయితే నేను పెట్టుకోవాలిక.




మంద గతిలో పరుగు ప్రారంభించిన గుర్రాలు మైదానం రాగానే అశ్వ గతిని అందుకున్నాయి.

ఆర్యరాజుల నాగరికతా వైభవాన్ని దర్శించాలన్న అభిలాషతో గుర్రానికి మరొక చురక తగిలించింది తుల్యభాగ.

అంత వరకూ అశ్వ గతిలో పరుగెడుతున్న గుర్రాలు ప్లుత గతిలో పరుగు లంకించుకున్నాయి. కొండలు, గుట్టలు, చెట్లు అన్నీ త్వరితగతిని వెనుక పడుతున్నాయి.

నిర్విరామంగా వేగంతో పయనించాక అల్లంత దూరంలో బిడారు కోసం బిగించిన డేరాలు కన్పిస్తున్నాయి. ఔత్తరాహుల కేతనాలు దక్షిణాదిశ విహాయస వీధుల్లో రెప రెప లాడటం ముందు చూచింది తుల్యభాగ.

ప్లుతగతిలో పరుగు తీస్తున్న అశ్వాన్ని మరింత అదలించిందామె. అది నోటవెంట నురగలు పడుతున్నా లెక్కచేయలేదు.

డేరాలన్నీ పెద్ద వలయంగా నిర్మించారు. ఆ డేరాలతో నిర్మించిన వలయం మధ్యలో సువిశాలమయిన మైదానం ఏర్పడింది. అక్కడే ఔత్తరాహులు నించి సేకరించి తెచ్చిన వస్తు సంచయాన్ని ప్రదర్శించి విక్రయిస్తున్నాడు శమంతుడు.

అబిదాలిస్తే ఆయుధాలిస్తున్నాడు. నార చీరలిస్తే రాతి పూసలతో నిర్మించిన ఆభరణాలిస్తున్నాడు. పులులను పట్టి తెచ్చిన వారికి వలలు యిస్తున్నాడు. వలయాకృతిగా ఉన్న డేరాలమధ్య మైదాన భూమికి పోవాలంటే ముందుగా ఒక ఎత్తయిన సింహద్వారాన్ని దాటాలి.

ఆ సింహద్వారం మీద ఆర్య రాజుల కేతనం గర్వంగా రెపరెపలాడుతోంది. అక్కడకు వచ్చి ఆ పతాకం క్రిందుగా పోయేందుకు రవ్వంత సంశయించినట్లుగా నిలిచిపోయింది తుల్యభాగ.

మిత్రబృందమంతా నిలిచిపోయినారు.

ఆ క్షణంనించీ తుల్యభాగలో బాలికా చపలత్వంపోయి వయసుకి మించిన గాంభీర్యం వచ్చింది. ఆమెలో దక్షిణాదీ రక్తం తాలూకు ఆలోచనలు మేల్కొన్నాయి.

రిక్కవినీ కళ్ళువిప్పిన పులిలా కేతనం వంక చూసిందామె.

సింహద్వారంమీద పతాకం రెపరెప లాడుతోంది ఎవరయినా విహారు ప్రదర్శన జరుగుతున్న మైదానంమీదికి పోవాలంటే ఆ సింహద్వారం క్రిందినించే పోవాలి. అంటే పతాకం క్రిందినుంచి పోవాలి. ఔత్తరాహువుల పతాకఛాయలో దాక్షిణాత్యులంతా తలలు దింపుకుని నడవాలన్నది శమంతుడి ఆకాంక్ష.

యక్షులరక్తాన్ని పంచుకు పుట్టిన ఆతని రక్తం దుర్బోధలవల్ల విషకలుషితమై పోయింది. ధనదాహంతో ఆతడు తన వారయిన దక్షిణాదివారిని అవమానాల పాలు చేయ సంకల్పించాడు.

అదెంత సిగ్గుచేటు!

ఔత్తరాహుల పతాకాన్ని దక్షిణ భూముల్లో రెపరెపలాడించటం అతని అహంకారానికి సంకేతం ధనబలిమి జనబలిమి కలిగినవారిని ఎవరూ ఏమీ చేయలేరన్న అహంకృతి.


తుల్యభాగ దృష్టిలో ఇది రవంత అయినా క్షమించదగిన నేరంగా కన్పించలేదు. ఆమె అశ్వాన్ని అధిరోహించి అలాగే సింహద్వారం మీదికి చేరుకుంది.

ఔత్తరాహులపతాకాన్ని కట్టిన కొయ్యను ఖడ్గంతో ఒక్కవేటున తెగిపడేలా కొట్టిందామె. దక్షిణమారుతాలకు చలితమవుతున్న పతాకం దబ్బునరాలి నేలమీద పడిపోయింది. తుల్యభాగ మెరుపులా తిరిగి అశ్వంమీదికి చేరుకుంది.

"ఐరావతీ, మనమింక పురోగమించవచ్చు" అంటూ గుర్రాన్ని అదిలించిందామె. గుర్రపుడెక్కలు రేపిన దుమ్ములో పతాకం ఏమయిందో ఎవరికీ కన్పించలేదు.

అది మరొక లోకంలా అన్పించేచోటు, వలయాకృతిలో విడిసివున్న డేరాలమధ్య సువిశాలమైన చోటు.

✱ ———————— పేరయినా అడగలేదు. ———————— ✱



ఓ హెన్రీ (విలియమ్ సిడ్నీ పోర్టర్) చేసిన అక్రమాల వల్ల మూడేళ్లు జైలుశిక్ష అనుభవించాడు-సరిగ్గా అప్పుడే మరి అద్భుతమైన మూడొందలు కథలు రాసి ప్రపంచ ఖ్యాతి సంపాదించాడు.

ఆచోటులో చిత్ర విచిత్రమయిన వస్తుసంచయమంతా వ్యాపారానికి సంసిద్ధం చేయబడిఉంది. లోపల అంగళ్ళు తెరిచి వీధులుగా మార్చారు. వేరు వేరు వస్తువులు వేరువేరు వీధుల్లో దొరుకుతున్నాయి. యక్షులతో నాగులతో ఆచోటు జన సంకీర్ణంగా ఉంది. వారంతా శమంతుడు ఉత్తరాది భూముల్నించి తరలించుకు వచ్చిన అపురూప వస్తు సంచయాన్ని కొనుగోలు చేసేందుకై ఆతురతతో ఉన్నారు.

వారు ఎంతచెప్పినా అమూల్యంచెల్లించి వాటిని తీసుకుంటున్నారు. శమంతుడైతే ఎక్కడున్నాడో ఎవరికీ తెలియదుకాని అతని బిడారు రక్షకులయిన సైనికులే బేరసారాలు కొనసాగిస్తున్నారు. వారు ప్రయాణ సమయంలో ఆయుధాలు ధరించి ఆడవిదొంగల బారినించి బిడారుని రక్షిస్తారు.

నగరాలకు చేరుకుని బిడారు విడది దిగాక వారే అవి అమ్మే కార్యక్రమం చూచుకుంటారు. ఆవిధంగా వారు రెండువిధాలుగా ప్రభువుని కొలుచుకుంటున్నారు.

బిడారు అధిపతిఅయిన శమంతుడిని మరింత శ్రీమంతుడుగా మార్చేందుకు వారు తమవంటి దరిద్రులకు మాటలుచెప్పి మోసగించి వారినించి ధనం రాబడుతున్నారు.

తుల్యభాగ అతిధులఅశ్వాలు కట్టివేసుకునేందుకు ప్రత్యేకం రెల్లుతో కప్పిన శాలలోకి నడిచింది. అక్కడవారి అశ్వాలను వదలి ఔత్తరాహుల నాగరికతకు ప్రతిబింబాలయిన వస్తు సంచయాన్ని చూచేందుకు పోయినారు.

మహాదేవుడు, చిత్రవేగ, ఐరావతి మిగిలిన మిత్రమండలి వెంటరాగా దగ్గరలోఉన్న ఒక అంగడిలోకి వెళ్ళింది తుల్యభాగ.

ఆ అంగడిలో మత్తుపానీయాలను విక్రయిస్తున్నారు. ఒక బృందంగా వారంతా అంగడిలో ప్రవేశించగానే అక్కడ విక్రేతగా ఉంటున్న బిడారు సైనికుడు విప్పారిన ముఖంతో ఎదురు వచ్చాడు.

---

* టీచర్ : శీనూ! నీకిష్టమైన సంఖ్యలు రెండు చెప్పరా!
శీను : 498, 968.
టీచర్ : వెరీగుడ్! ఇప్పుడు నీ కిష్టమయిన ఆ రెండు సంఖ్యలూ కలిపి ఎంతవుతుందో చెప్పు.
శీను : ఆ....మర్చిపోయాను టీచర్, నాకిష్టమయిన సంఖ్యలు 2, 4.

# ఉతుకులో ఎంతో జాగ్రత్త..
# అది సన్‌లైట్ సున్నితమైన తీరు.






శుద్ధమైన సన్‌లైట్, మీ బట్టల్ని ఎంతో సున్నితమైన తీరులో ఉతుకుతుంది.... అది కూడా మీ చేతులకు హాని కల్గించకుండా. సన్‌లైట్‌తో మీ తెల్ల బట్టలూ, రంగు బట్టలూ మరింత కాంతివంతంగా, మీరు గర్వించేలా తయారౌతాయి.

**బట్టలెంతో సురక్షితం,**
**సన్‌లైట్ ఉతుకులోని అద్భుతం.**

"రండి. రండి. ఇక్కడ మీకు కావలసిన పానీయములను సేవించి బిజారు లోపలకు పొండి. అక్కడ అద్భుతమయిన వస్తువులన్నీ ఉన్నాయి. మీ చిత్తం వచ్చినవాటిని ఎంపికచేసుకుని కొనుగోలు చేయవచ్చు. ఈ పానీయాలు దక్షిణాది భూముల్లో దొరికే యిప్పసారాయం వంటివికావు. చాలా విలువయినవి. ఒకసారి రుచిచూస్తే ఉత్తరాది పానీయాల విలువఏమిటో మీకేతెలుస్తుంది" అంటూ చెప్పడం ప్రారంభించాడతడు.

అక్కడ ద్రాక్షపానీయం, అతి మధురంలాంటి మూలికల ఆసవాన్ని పులియపెట్టి తయారు చేసిన మత్తుపదార్థాలున్నాయి. నల్లమందు, భంగు, గుడుంబా లాంటివి కూడా ఉన్నాయి.

అవన్నీ పరిశీలించి చూసింది తుల్యభాగ.

"ఓహో. బిజారులో కాలుపెట్టేముందుగా దాక్షిణాత్యులు తాముచేసే పనేమిటో తమకు జ్ఞాపకం రాకుండా ఉండగలందుకు శమంతుడు ఈ ఏర్పాటు చేయించాడు కాబోలు.

మత్తుపానీయాలు ముందుగా సేవించాక బిజారులోవారు ప్రమత్తులైపోతారు. అప్పుడు వారిని వంచించటం మరింత సులభం. అందుకే ఈ ఏర్పాటుచేసాడు" అనుకుంది తుల్యభాగ. మహాదేవుని పెదవులు ఆ పానీయాలను రుచి చూడాలన్న ఉబలాటంతో అదురుతున్నాయి.. ఐరావతి వంకకు ఆశగా చూస్తోంది. తనవారి స్థితిఏమిటో గమనించింది తుల్యభాగ.


మరికొంతసేపు అక్కడే ఉంటే పరిస్థితి విషమించే అవకాశాలున్నాయి. ఒకరు దారితప్పితే మిగిలిన వారిని అదుపుచేయటం అంత సులభతరమయిన పనికాదు.

అందునించి వెంటనే అక్కడనించి వెళ్ళిపోయేందుకు నిర్ణయించుకున్నదామె. "సోదరుడా. మీ ఉత్తరాది పానీయాల గురించి నీవు అంతగా వివరించి

* చల్లని సంసారం, చక్కని సంతానం.




రెడ్‌యార్డ్ కిప్లింగ్‌కి మొదటి సంతానం కలిగినప్పుడు, నర్స్‌కి ఓ రచనఇచ్చి, అవసరానికి ఉపయోగ పడుతుందని చెప్పాడట! చెప్పినట్లే ఆమె మొదటి "జంగిల్‌బుక్" ని అమ్మి ఆనందంగా జీవితమంతా గడపడానికి డబ్బు సంపాదించుకుంది.




నందుకు నీకు ధన్యవాదాలయ్యా. మేము అన్వేషించేది పానీయాల కోసం కాదు....

చూడవలసినవి చాలా ఉన్నాయి" అంటూ వెలుపలికి వచ్చిందామె. అంతటితో తప్పనిసరి అయినట్లుగా మిగిలిన వారంతా వెలుపలకు వచ్చారు.

ఆ ప్రక్కనే ఆయుధశాలలున్నాయి. వాటిలో పొడవయిన కత్తులూ, డాళ్ళు, పిడిబాకులు, వెదురు చీలికలకు అమర్చే చొకరకం బాణాల ములుకులూ ఉన్నాయి. అందరూ అనుకుంటున్నట్లు ఆధునాతనమయిన ఆయుధాలేవీ అక్కడ లేవు

అవన్నీ పాతబడి త్రుప్పుపట్టి వినియోగానికి అర్హం కాకుండా ఉన్నాయి. అక్కడ విక్రేతగా పనిచేస్తున్న గుబురు మీసాల వ్యక్తి అజానుబాహుడు. అతనిది రాగివర్ణం జుత్తు కళ్ళు తేనె వర్ణంతో ఉన్నాయి.

నాసిక సుదీర్ఘంగా ముందుసాగి చివరకొన తేలికంది. అతడు హిమసానువుల ఆవల నివశించిన వ్యక్తిలా అనిపించాడు.

"ఈ ఆయుధాలన్నీ అధునాతనమయినవి. అతి విలువయినవి. వీటిని మీకు కొనుగోలు చేయవచ్చు" అన్నాడు గంభీరంగా.

ఆ మాటలకు పకపకా నవ్వింది తుల్యభాగ.

"బొత్తరాహుల ఆయుధాలు అధునాతనమయినవి అని విన్నాను. ఇవన్నీ ఇలా ఉన్నాయేమిటి?" అడిగిందామె కుండ బ్రద్దలు కొట్టినట్టుగా.

తేనెరంగు కళ్ళతో కొరకొరా చూశాడా వ్యక్తి. పరిహాసమయిన ఆమె

మాటలు అతని గుండెల్లో ములుకుల్లా గుచ్చుకున్నాయి. ఒక సాధారణ దక్షిణాది యువతి, అన్నమాటలు అతని అంతర్యాన్ని మండించినాయి. తమ ఔన్నత్యాన్ని ఆరాధనా భావంతో కీర్తించవలసిన యువతి అలా చులకనచేయటం తమకు తలవంపు అని భావించాడు.

"అమ్మాయీ! నీవు ఆడదానివి కావటంనించి ఈ ఆయుధాలసంగతి నీకు తెలియదు. ఆయుధాలంటే ఇలాగే ఉంటాయి. ఇలాగే ఏమిటి నిజం చెప్పాలంటే ఇంతకన్నాగొప్పవి, అధునాతన మయినవి అయిన ఆయుధాలు ఉత్తరాదిన కోకొల్లలుగా ఉంటాయి.

అయితే వాటిని ప్రయోగించాలన్నా, వాటిని తిరిగి తయారు చేసుకోవాలన్నా తగిన శక్తియుక్తులు వొనరులు దక్షిణాది వారికి లేవు. అందునించి అటువంటి ఆయుధాలను దక్షిణాదికి తీసుకురావటం మీకు అమ్మటం జరగదు" అన్నాడాని తేనెకళ్ళ వ్యక్తి.

తుల్యభాగ అతనివంక నిర్లక్ష్యంగా చూచింది.

"సోదరుడా! తెలియని వారు కలకాలం తెలియని వారుగానే ఉండాలని, ఉండిపోవాలని నీవు అనుకుంటున్నావా? మాకు వాటిని ప్రయోగించటం తయారు చేసుకోవటం తెలియదనికాదు. అవి తీసుకునివస్తే మేము చూచి నేర్చుకుని తయారు చేసుకుని రానున్న దక్షిణాత్య ఔత్తరాహ యుద్ధాలలో వినియోగిస్తామని మీ భయం.

అందుకే మీ ఆయుధాలను తీసుకురాలేదు.

ఇంక ఆడది ఆడది అంటున్నావా? నిన్ను పదినెలలు మోపికన్న ఆడదానికి నీకు చేతనయిన విద్యలు చేతకావని నీవెందుకు అనుకోవాలయ్యా? మీ ఉత్తరాదిన ఆర్యరాజుల ఛత్రఛాయలలో బ్రతుకులు వెళ్ళమార్చుకుంటున్న మీకు ఆడదానిగురించి మీకు అర్థంకాదు.

రాచరికాలతో స్త్రీలు కళాకారులు తమ ఆత్మలను అంగళ్ళలోపెట్టి వేలం పాడుకుంటారు. అందునించి స్త్రీలగురించి నీవు చులకనగా మాట్లాడుతున్నావు. ఆలోచిస్తున్నావు.

ధనికుడు : నువ్వుగొప్పోడివవాలంటే అవకాశం వచ్చినప్పుడు వెనుకా ముందూ ఆలోచించకుండా దూకేయడమే.

బీదాడు : కానీ ఆ అవకాశం ఎప్పుడొస్తుందో ఎలా తెలుస్తుంది?

ధనికుడు : తెలీదు_అందుకే ఎప్పుడూ దూకుతూనే ఉండాలి.

పోనిలే! దానికేమికాని మీరు ఉపయోగించే అధునాతనమయిన ఆయుధాలు ఏవయినా ఉంటే చూపు. లేదా మాకు పీఠోక్తులుచెప్పి విశ్రాంతి పుచ్చుకో." అన్నది తుల్యభాగ.

కొరడా కొసలు విదిల్చినట్లుగా తగులుతున్న ఆమె మాటలకు అతనిలో పురుషాధిక్యత, ఆర్యపక్ష పాతబుద్ధి ఆవులించి నిద్రలేచినాయి. అసలే తామ్ర వర్ణ ముఖం కాల్చిన రాగిపెంకులా అయింది.

"ఆడపిల్లవు నీవు అతిశయించి మాట్లాడటం తగదు సోదరీ. ఆర్యుల నాగరికతను ధిక్కరించి మాట్లాడటమంటే ఏమనుకుంటున్నావు?

వారు యుగయుగాలు తరతరాలుగా సాంప్రదాయికంగా వచ్చిన విద్యా గౌరవం కలవారు. వారికి వేదవిద్యలున్నాయి, ఈ సృష్టి రహస్యాలను విశ్లేషించి ప్రకృతి శక్తులను అర్థం చేసుకొని వాటిని మనిషి తాను పురోగమించేందుకు ఎలా నియోగించుకోవాలో తెల్సినవారు.

తెలియని తనం వల్ల బాలికా చపలత్వం వల్ల నీవు అంతటా తిరుగక నీవు ఆర్యులను ఈసడించి మాట్లాడుతున్నావు. మరికొంతకాలం పోయాక కాని నీకు వారి శక్తిసంపన్నత ఏమిటో అర్థంకాదు" అన్నాడతడు.

తుల్యభాగ ఆమాటలను రవంతయినా లక్ష్యపెట్టలేదు.

"సోదరుడా! ఈ ప్రపంచంలో మానవుడు ఉన్నతమయిన మహనీయమయిన జీవితం గడిపేందుకు కావలసింది మేధాసంపన్నత ఒక్కటేకాదు ఆర్యులకు విద్యాగౌరవం ఉండవచ్చు.

కాని సహాశయం లేనిదే మేధస్సు రాణించదు.

సాగర గర్భంలోంచి సలిలధారల్ని మోసుకువెళ్ళే మేఘశకలాలు అనేకం ఉంటాయి. కాని పంటభూములపై వర్షించినప్పుడేకదా అవి సార్థకమవుతాయి.

లోకసంచారులు, రాజ్యవిస్తరణ కాంక్షాపరులు చపలచిత్తులు అని పేరుపడిన ఆర్యులు యుద్ధవిద్యలో వేదవిద్యలో పురోగమించినవారు అని ఒప్పుకుంటాను. కాని ఆ యుద్ధవిద్యా విశారదత్వాన్ని, వేదవిద్యాపై దుష్యాన్ని వారెందుకు వినియోగిస్తున్నారు!

కళాకారుల ఆత్మలు అంగళ్ళలో పెట్టి విక్రయిస్తున్నారు. ధనకాంక్ష స్త్రీల రక్తమాంసాలను వీధినపడి అమ్ముకొంటున్నారు. దాక్షిణాత్యులు శాంతి జీవనం సమీకరించుకుంటున్న సంపదలను కొల్లగొట్టేందుకేకదా వారి యుద్ధవిద్యలు పనికి వస్తున్నాయి.

నీవు కీర్తించే ఆర్యులు అంత గొప్పవారయితే సాటి మానవులయిన నాగ యక్ష, శబర పుళింగ, మహిషక, భోజక ఆత్మక గణాలను దోచుకుంటారా?

ద్రావిడ గణాలను దస్యులనీ, రాక్షసులనీ, చిత్రించమని తమ గ్రంథాలలో ఉల్లేఖిస్తారా?"

రాగివర్ణం జుత్తు మెరుగుమీసాల వ్యక్తి అబ్బురపాటున అలాగే రవంతసేపు నిలిచిపోయినాడు. ఈలోపుగానే మిత్రమండలితో సహా ఆచోటు విడిచి వెళ్ళిపోయింది తుల్యభాగ.

ఆవతలి అంగళ్ళలో గుర్రాలను, ఏనుగులను అలంకరించే అద్భుతమయిన పనితనం కలిగిన సామగ్రిని అమ్ముతున్నారు కొన్ని అంగళ్ళలో రథాలమీద ఉపయోగించే అలంకరణ సామగ్రిని విక్రయిస్తున్నారు.

"ఇంతకూ నేనడిగిన అధునాతన ఆయుధసామగ్రిని చూపించేందుకు నీవు సిద్ధంగా లేవు కాబట్టి నేను వెళ్ళిపోతాను" అంటూ వెనుతిరిగింది తుల్యభాగ.

(సశేషం)



# ప్రతినిష్ఠూరం

## 'మానస'

ప్రమోషన్ మీద హైదరాబాద్ ట్రాన్స్‌ఫరైన దగ్గిర్నుంచీ బాధ్యతలు పెరిగాయి. నలభైమంది పనిచేసే ఆ డిపార్ట్‌మెంటుకి అన్నివిధాల హెడ్డుని. అటెండెన్సు రిజిష్టరు చెక్ చేస్తు చేస్తూ ఆగిపోయేను.

ఎస్. మాధవరావ్, సీనియర్ క్లర్క్- నెలరోజులనుంచీ ఆబ్సెంటు, లీవ్‌లెటరు హెడ్ క్లర్క్‌ని పిలిచి అడిగేను.

"మాధవరావ్ తరచు అలా సెలవుల్లోనే ఉంటాడు సార్, ఉట్టి త్రాగుబోతు. నిషా ఎక్కువైతే ఆఫీసుకి ఓ పూటొచ్చి ఓపూట మానేస్తాడు. గుఱ్ఱప్పందేల సీజన్లో అయితే అసలు ఆఫీసు మొహమే చూడడు. ఇప్పుడు ఊళ్ళో రేసులున్నాయి సార్."

"ఐసీ.... మరి ఇతనిమీద యాక్షన్ తీసుకోరా....?"

"ఇప్పటిదాకా తీసుకోలేదండీ...."

"ఏం ఎందుచేత?...."

"ఏం లేదండీ, అతను పైవాళ్ళకు కావలసిన వాడు"

"అంటే...."

"భరద్వాజగారు.... అదే. మన మేనేజరుగారు.... ప్రస్తుతం ఫారిన్‌లో ఉన్నారు కదండీ"

"అవునూ"

"ఆయనకి దగ్గరవాడండీ ఈమాధవరావ్- ఆయన్తో కలిసే రేసులాడేవాడట ఆయన్తోనే మందు కొట్టేవాడు...."

"ఐసీ...., అయినా మనమిలా జాప్యం చేస్తే, మనమే సంజాయిషీ చెప్పుకోవాల్సొస్తుందేమో"

"అఫ్‌కోర్స్. నిజమంతేనండి"

"కాబట్టి రేపతను ఆఫీసుకొస్తే.... నన్ను కలవమని చెప్పండి"

"అలాగే సార్"

హెడ్‌క్లర్క్ వెళ్ళిపోయేడు. అటెండెన్సు రిజిష్టరు పేజీలు వెనక్కి తిప్పేను. మాధవరావ్ పేరున్న చోటల్లా ఆబ్సెంటే కనపడ్తోంది-

అచేతనంగా గతం కళ్ళముందు మెదిలింది....

ο ο ο

"ఎస్. మాధవరావట....మీ హెడ్డాఫీసులోనే పన్జేస్తున్నాట్ట. పద్మ ఫొటో

చూడగానే చెప్పేసేదట నచ్చిందనీ, చేసుకుంటాననీ— మంచిసంబంధం.... కట్నం ఆశ లేదు..... వెంటనే వచ్చి అన్నీ మాట్లాడేసుకుంటే బావుంటుంది అని మాబావమరిది తోడల్లుడు ఉత్తరం రాసేడు....!

అబ్బాయి జీతమెంతో..... ఆఫీసు పరీక్షలు పేసయ్యేడో లేదో, కుర్రాడి మంచి చెడ్డలు కనుక్కోండి మూర్తి గారూ.... అన్నీ కుదిర్తే వచ్చేనెలలో ముహూర్తాలు పెట్టించేద్దాం. వెంకట్రావు ఆత్రంగా వచ్చి అడిగేడు.

"అంటీ ముట్టనట్టు బతగ్గానే సరి కాదు. మనకీ ఇద్దరు ఆడపిల్లలున్నారన్న సంగతి మర్చి పోకూడదు....ఎవరికైనా సంబంధం మాట్లాడితే మీ నోటిముత్యాలేం రాలిపోవు." అంటూ మా ఆవిడ చెప్పుతూనే ఉన్నా పాతికేళ్ళ క్రితం నాపెళ్ళి తప్పించి.... మరో పెళ్ళి విషయంలో జోక్యం చేసుకోలేదిన్నాళ్ళూ అందుకే

"సారీ వెంకట్రావు గారూ.... డోంట్ మిస్టేక్‌మీ! నాకు హెడ్డాఫీస్ స్టాఫ్‌తో పరిచయం తక్కువ. అందులో ఈ అబ్బాయెవరో నాకు అసలు తెలీదు. కాకపోతే జీతమెంత అన్నారు కాబట్టి.... సర్వీసెంతో చెబితే.... ఉజ్జాయింపుగా ఎంతొస్తుందో చెప్పగలను" అన్నాను.

"పోనీ ఎవరికైనా రాసి కనుక్కోండి"

"చెప్పే కదండీ..... అందరితో అంతంత మాత్రం పరిచయమేనని, ఓ పని చెయ్యండి.... స్వయంగా మీరే వెళ్తే పోలా?"

"వెళ్తాను. అదికాదు. ఆఫీసులో కూడా తెల్సుకుంటే బెటరని"

"నిజమే!"

"పోనీ మూర్తిగారూ.... మీకు తెల్సిన వాళ్ళ పేర్లు ఒకటి రెండు చెప్పండి. ముక్కూ మొహం తెలీకుండా వెళ్ళి ఎవర్నో ఒకర్ని అడిగేస్తే బావుండదు కదా. ఫలానా అని నన్ను నేను పరిచయం చేసుకొని, ఏదో పనున్నట్టు వాళ్ళ దగ్గిర కూర్చుని, నెమ్మదిగా ఎంక్వైరీ చేస్తాను."

"భలేవారు మీరు.... ఆమాత్రం నాకు తెల్సిన వాళ్ళుంటే నేనే రాసేద్దును కదా ఉత్తరం....!"


"సర్లెండి. థాంక్యూ.... మరి వస్తా"

"మంచిది!"

o o o

"సర్లెండి.... మీ నిర్వాకం కొత్తేముంది? మీరు పూనుకుని ఎవరికైనా ఉత్తరం రాసినా.... ఎవర్నైనా కల్సుకోమన్నా.... అదో విషయం అయ్యేదిగానీ, 'సారీ వెంకట్రావుగారూ' అని చెప్పి పంపటంలో వింతేం లేదు. కానీ బాబూ ఇరుగూ పొరుగూ అన్న తరువాత ఒకళ్ళ కొకళ్లు మాట సాయం అన్నా చేసుకోకపోతే కుదర్దు. పద్మా....

టక్- టక్- టక్
ఎవరది?
నేనే! అవకాశాన్ని!
నేన్నమ్మను! అవకాశం ఒక్కసారేగా తలుపు తట్టేది?




మన పిల్లలూ ఒకళ్ళకొకళ్ళై ఉంటారా...., కష్టమొచ్చినా సుఖమొచ్చినా వెంకట్రావుగారి భార్య అన్నింటికీ మనింట్లో ముందుంటుందా, పాపం ఆయన మీమీద అంత పెద్ద రికాన్నుంచివస్తే మీరు సారీఅనేయడం ముందు నాకు తల కొట్టేసినట్టుగా ఉంది. పైగా మీకు హెడ్డాఫీసులో స్నేహితుల్లేరని బొంకెడమా? రామచంద్రరావూ, కనకరాజూ, సుబ్బారావూ, అవధానీ ...., సత్యనారాయణా.... ప్రసాదరావూ ఇంతమందీ కట్ట కట్టుకుని పారిపోయేరా ఇండియా వదిలేసి."

"సుజాతా ఆపుతావా నీ స్తోత్రం ...., పెళ్ళిళ్ళ విషయాల్లో తల దూర్చ కూడదన్నది నాసిద్ధాంతం.... అబ్బాయి జీతమెంతో ...., పరీక్షలుపాసయ్యేడో లేదో ప్రమోషనెన్నాళ్ళలో వస్తుందో ఐదు నిముషాల్లో చెప్పగలను, చెబితే అంతటితో వదుల్తారా....? ఎలాగూ ఇంత దాకా కనుక్కోని పుణ్యం కట్టుకున్నారు కాస్త ఈ కష్టం విషయంలో కూడా మీ ఫ్రెండుకోమాట వెయ్యరూ అనో...., పెళ్ళివిషయాలు కూడా మాట్లాడి పెట్టండి అనో దింపుతారు. రేపు ఖర్మంచాలక అబ్బాయికీ, అమ్మాయికీ చెడినా ఏదైనా హెచ్చు తగ్గులొచ్చినా మనం ఇరకాటంలో పడాలి. కాబట్టి.... అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు. కాబట్టి నువ్వింక స్తోత్రం ఆపచ్చు."

"బాబూ మీతో ఈ ప్రస్తావన తీసుకు రావడం నాది బుద్ధితక్కువ."

"అదేనోయ్ ట్యూబ్‌లైటూ.... నే చెప్పేది అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం అన్న సామెత నీకు తెలిసుంటే బుద్ధితక్కువ పని కాదు. బుద్ధిఎక్కువ పనే చేసేవాడిని తెలుసా"

○ ○ ○

"అంతా అమ్మాయి పద్మ అదృష్టం.... అబ్బాయి బుద్ధిమంతుడు. ఎమ్మే ఫస్టుక్లాసు, వెయ్యిరూపాయలు జీతం. ఆఫీసు పరీక్షలు రెండిటిల్లోనూ

ఒకటి పేసయ్యేడు. రెండోదానికీ కట్టా దు. కట్నం అక్కర్లేదన్నారు. నేనే లాంఛనాలకింద పదిహేనువేలిస్తానని చెప్పేను. ఫోటోలో చూశాంకదా, వేరే అమ్మాయిని చూడక్కర్లేదు, కావాలంటే అబ్బాయెక్కడే వస్తాడని చెప్పారు తల్లిదండ్రులు.. కారు మీరు తప్పకుండా రావాలి, మాఇంట్లో మమ్మల్ని చూసినట్టూ ఉంటుంది.... నిశ్చితార్థం తాంబూలాలు పుచ్చుకున్నట్టు ఉంటుందీ అని ఆదివారం రమ్మని వాళ్ళని మరీ మరీ ఇన్వైట్ చేసి ఒప్పించేను. ముహూర్తాలు కూడా పెట్టించి ఉంచమని చెప్పేరు"

"సో మూర్తిగారూ........ఆదివారం సాయంత్రం ఫార్మల్‌గా మనింట్లో పెళ్ళిచూపులూ........నిశ్చయ తాంబూలాలూ.... మీరూ, మీ శ్రీమతిగారూ దగ్గరుండి జరిపించాలి ఈ శుభ కార్యం....."

"భలేవారు వెంకట్రావుగారూ.... మీరుచెప్పాలా....,మనింట్లోపెళ్ళిదీ."

'థాంక్యూ మూర్తిగారూ..వస్తాను'

"మంచిది....,"

"హమ్మయ్య ఇప్పటికైనా మీనోటి ముత్యం ఒక్కటి జారింది."

"పొంపాటుపడ్డావు. నేను రాను. కావాలంటే ఆ ది వా రం నువ్వు వెళ్లు వాళ్ళింటికి."

"అదేమిటి మళ్ళీ?"

"వెంకట్రావేమన్నాడో విన్నావా.?'

"ఏమన్నాడూ...., మీరూ, మా శ్రీమతిగారూ తప్పకుండా రావాలి అన్నాడు."

"అలావుంటే పరవాలేదు—దగ్గరుండి జరిపించాలి శు భ కా ర్యం అన్నాడు. అంటే మనమీద ఓ బాధ్యత మోపుతున్నాడన్నమాట..... సో...., అక్కడ ఏదైనా అభాసైతే....???"

కాబట్టి....,

అంత్య నిష్ఠూరంకన్నా....ఆదినిష్ఠూరం........"

"అబ్బా. నిజం అనకూడదుగానీ.. మీమాటలెలా ఉంటాయంటే, శుభం పలకరా అంటే.... పెళ్ళికూతురు...."

"అంత్య నిష్ఠూరంకన్నా....అన్న సామెత నీకసలు తెలిసుంటే... ఇందాకే వెళ్ళిపోయిన వెంకట్రావుతో ఆగిపోయుండేదీ టాపిక్కు-వాడ్డాయునే?"

○ ○ ○ ○

"మంచి చదువూ....మంచి ఉద్యోగం..... సాంప్రదాయం, అదీ చాలా బాగుందని మురిసిపోయాను. కట్నం వద్దన్నారని ఇంకా సంబరపడిపోయాను. అబ్బాయి మొహంలో కళా.... కుటుంబ సాంప్రదాయం చూస్తుంటే నామటుకు నాకు అన్నివిధాలా బాగానే ఉందనిపిస్తున్నా...మనసు పీకుతోంది మూర్తిగారూ....,

సంబంధంచెప్పిన మా బావమరిదికితోడల్లుడే- స్వయంగా హైదరాబాద్ నుంచి పరిగెత్తుకొచ్చి మరీ చెప్పేడు, అబ్బాయి తాగుబోతనీ....గుర్రప్పందేలు ఆడ్తాడనీ, ఇదంతా తనకి తర్వాత తెల్సిందనీ, ఇప్పుడు తెలిసి తెలిసి ఇల్లాంటి సంబంధం కలుపుకోగలమా?

"కష్టమే, అన్నీ మ న మం చి కే అంటారు చూశావా....అలా అయిన

ట్టుంది-వదిలెయ్యండిక."

"ఒకవిధంగా అలాగే అనుకుంటున్నాను. కానీ ఆఫీసులో మీ ఫ్రెండ్స్ ద్వారాకూడా మనకీసంగతి ధృవపడితే ....మనం ఎల్లుండి వాళ్ళొచ్చేలోపలే టెలిగ్రాం యిచ్చి చేతులు కడిగేసుకోవచ్చు.... మూర్తిగారూ...., అవతల టైము ముంచుకొస్తోంది-నాకేం పాలు పోవటంలేదు....."

దయచేసి మీ ఫ్రెండ్సెవరికైనా ఫోన్జేసి కనుక్కోరూ........

"అలాగే. మొన్న మీరడగినప్పుడు జ్ఞాపకం రాలేదుగానీ....మీరు హైదరాబాద్ వెళ్ళిపోయిన తర్వాత గుర్తుకొచ్చింది కనకరాజూ, అవధాన్లు అని నా క్లోజ్ ఫ్రెండ్సున్నారు హెడ్డాఫీసులో..... వాళ్ళకి ఫోన్చేస్తాన్లెండి.... కంగారుపడకండి."

"కంగారుకాదు- అర్జెంటుగా చెయ్యాలి మీరు-అందుకే ఇలా ఆఫీసుకి పరుగెత్తుకువచ్చా....."

"ఓకే ఇప్పుడే చేస్తున్నా...."

o o o o

"మాధవరావ్ రెగ్యులర్గా గుర్రప్పందేలు ఆదేమాట వాస్తమేగానీ.... ఎప్పుడూ విన్నింగ్ హేండేనట..., తరచు తాగుతాడు గానీ....ఒళ్ళుమర్చిపోయి ప్రవర్తించడుట....—ఇదండీ కనకరాజూ...., అవధాన్లు దగ్గర్నుంచి నాకొచ్చిన సమాచారం. ఆపైన మీ ఇష్టం....?"

"థాంక్సండీ. మెనీ మెనీ థాంక్స్. నిజంగా దేవుడు నాపాలిట ఉన్నాడు కాబట్టి ...అదృష్టవంతుడ్నయ్యేను, లేకపోతే....చేతులారా అమ్మాయి జీవితం నాశనం చేసుండేవాడ్ని కదా."

"అవును మరి."

"అందుకే, ఇప్పుడే ట్రంకాల్ చేసి చెప్పేస్తా వాళ్ళకి, అమ్మాయికిప్పట్లో పెళ్లి చెయ్యదల్చుకోలేదని"

"యస్... ముందావనిచేసిరండి."

o o o o

"మే ఐ కమిన్ సార్?"

"యస్...."

"నాపేరు మాధవరావు, సీనియర్ క్లర్కుని- రమ్మని పిలిచేరుట- హెడ్ క్లర్కుగారు చెప్పేరు."

"ఐసీ.... యూ ఆర్ మాధవరావ్? వెరీగుడ్.... కూర్చోండి"


"పరవాలేదు సార్"

"చూడండి మిస్టర్ మాధవరావు, మీరు వయసులో చాలా చిన్నవారు. అశ్వమేధ యాగం, మద్య పానం

✻ పుష్పక విమానం ✻



జూలియస్ సీజర్నాటి "సర్కస్ మాక్సిమమ్" అనే స్టేడియంలో లక్షన్నరమంది కూర్చునే ఏర్పాటుండిట. దానిని సీజర్ రెండున్నర లక్షలమందికి సరిపడేట్లు పెంచాడుట.




రెండూ మంచివి కావు. అఫ్‌కోర్స్ అవిమీ వ్యక్తిగత విషయాలనుకోండి, అయినా మీ ఆరోగ్యం దృష్ట్యాఅయినా కూడా అవి కూడనివి. ఏమంటారు?"

మాధవరావ్ సమాధానం చెప్పలేదు. నేలచూపులు చూస్తూ నిల్చున్నాడు

"ఉన్న శలవంతా వాడేశారు.... సంవత్సరం మొదట్లో, శలవ లేనప్పుడు శలవ పెడితే....జీతం నష్టమేగా అని అనిపిస్తోందేమో మీకు. డిపార్ట్‌మెంటల్‌గా 'యాక్షన్' కూడా ఉంటుందన్న సంగతి మర్చిపోకూడదు మీరు. మీ మేలుకోరి చెబుతున్నాను దురలవాట్లకి స్వస్తి చెప్పండి, బుద్ధిగా ఆఫీసుకి రండి....! రెండునెల్లో మీ ప్రవర్తనలో మార్పు లేకపోతే....మిమ్మల్ని సస్పెండ్ చెయ్యమని నే రికమెండ్ చెయ్యాల్సొంటుంది-ఇక మీరెళ్ళొచ్చు"

మాధవరావ్ తలవంచుకు వెళ్ళిపోయేడు।

ం ం ం

"ఇంతకుముందైతే.... అప్పుడప్పుడైనా ఆఫీసుకివచ్చేవాడు. మీరు చివాట్లు వేసిన తర్వాత మళ్ళీ రాలేదు. ఐదు నెల్లైపోయింది. ఇప్పటికే మూడుసార్లు జీతంనష్టంమీద అసాధారణమైన శలవ ఇచ్చాము. పోనీ ఏ హెల్త్‌గ్రౌండ్స్ మీదైనా శలవ పెడితే....చూసీ చూడనట్టూరుకోమని మనం పైకి రాయొచ్చు 'నాకు ఆఫీసుకి రావాలని లేదు- నే రానంతకాలం జీతనష్టంమీద శలవివ్వండి' అని ఓ కార్డుముక్క రాసి పడేశాడు - ఏం చెయ్యమంటారు?" హెడ్‌క్లర్క్ ఫైలు పుచ్చుకుని వచ్చి నిల్చున్నాడు.

"ఐసీ..మనరూల్సెలా ఉన్నాయి?" అన్నాను

"నోటీసిచ్చి ... గడువు తెదీలోపు

చేరకపోతే.... ఉద్యోగం తనకు తానుగా వదిలేసినట్టుగా పరిగణించబడుతుందని రాయాలి. ఆతర్వాత అతనికి రావలసిన ప్రావిడెంటు ఫండు వగైరా ఇచ్చి పంపివెయ్యడమే!"

"సరే.... ఏం చేస్తాం ఆపనే చెయ్యండి!"

"అలాగేసార్!"

○ ○ ○

అవధాని చాలాసార్లు పోరేడు వాళ్ళింటికి రమ్మని. ఆరోజు వెళ్ళాలని పించి బయల్దేరేను. మలకపేటలో ఉంటున్నాడు అవధాని.

మునిసిపల్ కాలనీ రాగానే హఠాత్తుగా కారుస్పీడు తగ్గించేను. టీస్టాలు ముందు బెంచీమీద కూర్చుని రేసు పుస్తకం ఆత్రంగా తిరగేస్తున్నాడు మాధవరావ్. నన్నూ నా కారునీ చూడ లేదు. తనపనిలో నిమగ్నమైపోయేడు. ఆపి....పిలిచి చివాట్లు పెడదామా అని అనిపించింది. కానీ,

అన్నింటికీ తెగించినవాడు. 'నువ్వెవ డివి నోరుముయ్యి అంటే నా పరువేం కావాలి?' అంతే, మళ్ళీ కారు స్పీడు పెంచేశాను.

"మంచి పని చేశావు. పలకరించక పోవడమే మంచిది....! ఏదో సాటి వాడూ....కుర్రాడుకదా అని నే ఒకటి రెండుసార్లు పెద్దరికం వెలగబెట్టి దెబ్బ తినాల్సొచ్చిందిమూర్తీ!" అన్నాడు అవధాని, ఇలా జరిగిందయ్యా దార్లోఅంటే!

సాయంత్రం అవధాని ఇంటినుంచి వస్తూ,....చూసేను, బార్ ఆరుబయట లాన్స్‌లో కూర్చుని తాగుతున్నాడు మాధవరావు.

○ ○ ○

మాధవరావుకి నోటీసిప్పించేశాను. నెలరోజుల్లో ముగుస్తుందా గడుపు!

"మాధవరావు సైవాళ్ళకి కావల సిన వాడండీ....!" హెడ్‌క్లర్క్ అన్న మాట మనసులో మెదిలింది అంతే, స్టెనోని పిల్చేను-

"భరద్వాజగారూ!.... మాధవరావు మీకు కావల్సినవాడని చాలాకాలం జాప్యం చేసి నయానా, భయానా ప్రయత్నం చేసేం ఇంతకాలం....! అతని తత్వంలో మార్పులేదు. అందుకే వాలెంటరీ వెకేషన్ నోటీసిచ్చేము" అని రాస్తూ....దాని కాపీ ఆయనకి పంపించేసేను....లేకపోతే నామీదపడి ఏడుస్తాడని!

మూడు వారాలు గడిచిపోయేయి!

○ ○ ○

ఫారిన్ డిప్యుటేషన్ పని అయిపోయి తిరిగి వచ్చేసేడు భరద్వాజగారు. సరాసరి నాదగ్గకొచ్చి.... నే చేసింది పొరపాటని మండిపడ్డాడు.

"కాదు!" అని ఖచ్చితంగాచెప్పేను!

"కాదు....కాదు....కాదు" అని బల్ల గుద్ది, "రండి నేఋజువుచేస్తా" అన్నాడు

"సరే" అన్నాను.

మర్నాడు ఆదివారం....!

కౌంటర్లో డబ్బు డిపాజిట్ చేసి, రేసుబుక్కు పుచ్చుకుని తన్మయంగా చూస్తున్నాడు మాధవరావు పరిగెట్టే

గుర్రాల్ని - పందెం ఓడిపోయేడు.... ఓడినకొద్దీ అతనిలోసహనం పెరిగింది। ఒక్క పందెం కూడా కొట్టలేదు. అయినా పదేపదే వేస్తున్నాడు మూరంగా కూర్చుని ఈతతంగం అంతా చూస్తున్నాం నేను, భరద్వాజగారూ।

రేసులైపోయి మాధవరావు ముందు నడుస్తున్నడు- వెనగ్గా నేనూ భరద్వాజగారూ అనుసరిస్తున్నాం.... అతనికి తెలీకుండా।

"ఇప్పుడతనెక్కడికి వెళ్తాడో నాకు తెలుసు. కావాలంటే చూడండి- సెంటర్లో ఆ బార్‌కి వెళ్తాడు "

భరద్వాజగారు మాట్లాడలేదు నడుస్తున్నాడు....' నే చెప్పినట్టే మాధవరావు బార్‌లో కెళ్ళేడు- నే ఇంతకు ముందు చూసినబారే- కూర్చున్నాడు. క్షణాల్లో రమ్‌బాటిల్ వచ్చింది. గడగడ తాగుతున్నాడు.

మౌనంగా కదిలేడు భరద్వాజగారు. నేను ఫాలో అయ్యేను ఆయన్ని.

"సారీ మిస్టర్ మూర్తీ, మిమ్మల్ని అనవసరంగా శ్రమ పెట్టేను- యూ ఆర్ కరెక్ట్।"

"ఇట్సోకే సార్।"

o o o

మొర్నాడు భరద్వాజగారు మళ్ళీ వచ్చేరు—

"నిన్న సాయంత్రం మిమ్మల్ని‌ఁలొది లేసిన తర్వాత మళ్ళీ బార్‌కి వెళ్ళేను. మాధవరావు అక్కడే ఉన్నాఁడు.

"ఐసీ।"

"రాత్రి పది దాకా తాగుతూనే ఉన్నాడు."

"చెప్పేకదాసార్, నేను నా కళ్ళారా చూసిన తర్వాతే....సస్పెన్షన్‌కి రెకమెండ్ చేసేను।"

"అతని పతనానికి పరోక్షంగా నేనే కారకుడిని మూర్తిగారూ।"

నేను మాట్లాడలేదు.

"సంవత్సరం క్రితం ఇక్కడ నేను రేసులు ఆడేరోజుల్లో .... ఆ నేనతన్ని కావాలనేతీసుకెళ్ళే వాడిని- జోతిష్యం, సంఖ్యా శాస్త్రం అంటే అతనికి హాబీ, అవంటే పిచ్చి నాకు.


ఏరోజు.... ఏటైముకి.... ఏగుర్రం గెలుస్తుందీ, ఎప్పుడు జాక్‌పాట్ తగుల్తుందీ ఏవేవో లెక్కలేసి అలవోగ్గా చెప్పేవాడు. నేను ఆడి గెలుస్తుండే వాడిని అదంతా యాదృచ్ఛికంకావచ్చు కానీ అతని మాటమీద గురినాకు. తనెప్పుడూ గుర్రప్పందేలు ఆడలేదు. నే గెల్చిన దాంట్లో షేరిచ్చినా పుచ్చుకునే వాడుకాదు.

అతని కంపెనీ కావాలనే సుమలక్‌పేటలో ఆబార్‌కితీసుకెళ్ళేవాడిని.

---

సీత : ఈత భలేమంచి వ్యాయామమోయ్. రోజూ ఈతకొడితే మనం స్లిమ్‌గా అందంగా, ఆరోగ్యంగా ఉంటాం.

రాజు : అయితే బాతులెందుకలా లావుగా, అసహ్యంగా ఉంటాయ్




నేను రమ్మ్తాగితే తను కూల్ డ్రింక్ తాగేవాడు. కనీసం టేస్ట్కోసం కూడా ట్రై చెయ్యలేదు. అతనిలో దృఢనిశ్చయం నాకు తెలిసినా.... కంపెనీసేక్ అని నేనెప్పుడూ ఆఫర్ కూడా చెయ్యలేదు.

"అలాంటివాడు ఎందుకిలా అయిపోయాడు....' అని వేధించేసింది మనస్సు అంతే, మిమ్మల్నొదిలేసిన తర్వాత మళ్ళీ వెంటనే వెనక్కి వెళ్ళిపోయేను.

వెరీ సింపుల్ మూర్తిగారూ....

ఎవరో ఫ్రెండుద్వారా మీ పాతఊరు బందరునుంచే ఓసంబంధం వచ్చిందిట అమ్మాయి ఫోటో చూడగానే మనసు పడ్డాడట. పైసా కట్నం లేకుండా చేసుకుంటా నన్నాడట. ఆ పిల్ల తండ్రి మంచీ చెడ్డా మాట్లాడుకుని 'కట్నం వద్దని మీరంటేమాత్రం ఇవ్వకపోతే మాకు మనసొప్పుతుందా.... లాంఛనాల క్రింద అనుకోండి. పదిహేను వేలైనా మీరు పుచ్చుకోకపోతే మాకు తృప్తిగా ఉండదు, అంటూ మంచి రోజు చూసుకుని వచ్చి పిల్లని చూసుకోమని ఆహ్వానించి వెళ్ళేట్ట... తీరా ఇతగాడు బయల్దేరే ప్రైముకి సంబంధం అక్కర్లేదని ఫోన్జేసేరట.

ఎందుకిలా జరిగిందీ అని మధ్యవర్తి ఫ్రెండు ద్వారా తెలుసుకుంటే....

తను వెర్రిగా గుఱ్ఱప్పందేలు ఆడాడనీ.... చిత్తుగా తాగుతాడనీ ఆడపిల్ల వాళ్ళకి తెలిసి సంబంధం వదులుకున్నారనిచెప్పేడట....

పిచ్చివాడు కాకపోతే 'యదార్థం అది కాదూ' అని ఋజువు చేసుకోవాల్సింది. లేకపోతే....'దురదృష్టం' అని సరిపెట్టుకోవాల్సింది....

రెండూ చెయ్యక పోడంతో మనసు గాయపడింది!!

అపాదించబడిన మచ్చకే బలై

పోయేడు. ఇప్పుడతను పక్కా తాగుబోతు. అశ్వమేధ యాగానికి బానిస!"

చెబుతూ చెబుతూ ఆగి అన్నాడు భరద్వాజగారు....

"మాధవరావు పతనానికి కారకుడిని నేను."

"మీరుకారు నేను....నేనూ. వెంకట్రావు అడిగినపుడు నా తత్వంకొద్దీ నేను కల్పించుకోక పోయినా...., కల్పించుకున్నందుకు కుర్రాడు తాగుబోతా.... గుర్రాలాడ్తాడా అని ఓకాఫీ కూడా తాగని అబ్బాయిని కనకరాజునీ అడగటంకన్నా....నీలాంటి తాగుబోతునీ జూదగాడినీ అడిగుంటే బావుండేదేమో....అని గట్టిగా అరవాలనిపించింది. ఎలాగో బలవంతాన నోరు నొక్కుకుని....

'బాధపడకండి భరద్వాజగారూ.... ఎవరి నొసటిరాత ఎలాఉంటే అలాగే జరుగుతుంది. మనం నిమిత్తమాత్రులం. రేపతనికి పెళ్ళైతే మారిపోతాడేమో, ఆ అమ్మాయి అదృష్టంకొద్దీ ఇంతకన్నా పెద్ద ఉద్యోగమే వస్తుందేమో.... ఎవరు చూడొచ్చేరూ' అన్నాను.

'కాదు మూర్తిగారూ....ఫారిన్నుంచి తిరిగివచ్చిన తర్వాత చెబుదామనుకున్నాను. నిజానికి మా అమ్మాయినే ఇద్దామనుకొన్నాను. ఆ మేరకు నేతల్ని కుంటే అతని మీదొచ్చిన రిమార్కు తుడిపించేసి ఉద్యోగం ఊడకుండా చూడ్డం కాదు; ప్రమోషన్ కూడా ఇప్పించేయగలను— కానీ...."

"కానీ."

"కానీ, అతన్ని దురలవాట్లలోంచి మాత్రం బయట పడేయలేను....

అనుభవం మీద చెబుతున్నాసార్. నిన్నమీతో రేసులో కూర్చుని, మధ్యలో లేచెళ్ళి పందెం కాసొచ్చేను. రాత్రి బార్లో కూర్చుని చిత్తుగా తాగేను.

నిజానికి ఈ రెండూ నేను వదిలేసి సంవత్సరన్నరైంది.

కానీ,

ఏదో మనసుని మభ్య పెట్టుకోవడం....

మళ్ళీ దిగిపోవడం....

దిగజారిపోవడం....


ఇదో అగాధం సార్.

అందుకే, మీలాంటి టీటోట్లర్లూ.... కాఫీ టోట్లర్లే అదృష్టవంతులు.... ఏ చీకూ చింతా, బాధా ఉండదు.... ఏమంటారూ?


నవ్వేను—

ఆక్షణంలో ఏడవడానికి బదులు నవ్వేనని అతగాడికి తెలీదు!!!

## అటో-ఇటో-తేలిపోవాలి




పద్దెనిమిదో శతాబ్దంనాటి అయిర్లెండ్ ప్రజలకు ద్వంద యుద్ధమంటే మహాపిచ్చి. ప్రయాణాల్లో పిస్టల్ తెచ్చుకోని వాళ్ళకు సత్రాల్లో పిస్టల్ సప్లయ్ చేసి మరి సంతోషించే వారట.



ఎన్నిసార్లు తిన్నా యింకా,యింకా
తినాలనిపిస్తుంది
CRANE
SUGANDHI SUPARI
CRANE
SUGANDHI SUPARI
25P
SPECIAL
CRANE
CRANE
BETEL NUT POWDER
క్రేన్
వక్కపొడి
దీనికి సాటి మరొకటి లేదు.

# ఆరాత్రి

## ఎమ్. పార్థసారథి

నీలిమ ఫాస్ట్ గర్ల్.

వేణు రాకెట్ లాంటివాడు.

వాళ్ళిద్దరిదీ అరేంజ్డ్ మారేజ్ అయినప్పటికి చూసినవాళ్ళందరూ వాళ్ళిద్దరూ మేడ్ ఫర్ యీచ్ అదర్ అన్నారు.

"సంబంధమైతే నిశ్చయమైందిగాని, నీలిమ బి. ఎ. ఫైనల్‌లో వుంది. మరో ఆర్నెల్లాగాలి" అన్నారామె పేరెంట్స్.

"ఓకే వియ్ విల్ హేవ్ సమ్ ప్రిమారిటల్ రొమాన్స్." అనుకున్నారు వాళ్లు.

ఐడియల్ లవర్ బాయ్‌లాగా వేణు ఆమె కాలేజీ వదిలే సమయానికి గేట్ వద్ద నిలుచుంటాడు. అక్కణ్ణుంచి కాఫీ ఐస్‌క్రీం ... పార్కు, మసక చీకటి పోష్ రెస్టారెంట్స్, వేళ్లు పెనవేసుకోవటం-అలా నెమ్మదిగా ఆమె కాలేజీ, యితడు ఆఫీసూ స్కిప్ చేసి మార్నింగ్ షోస్, మాటినీస్ కెళ్ళటం-ఆదో థ్రిల్. స్వీట్ నథింగ్స్. స్టోలెన్ కిసెస్. అదీ మొదటి నెల వుదంతం.

మరునటి నెలలో వ్యవహారం కాస్త ముదిరింది. ఇప్పుడు వాళ్లు ఫస్ట్‌షోస్ కూడా వెళుతున్నారు. ఆమె వచ్చి వేణు యింట్లో కూర్చుంటుంది. లేదా వైస్ వెర్సా. గది తలుపులు మూతబడతాయి. లోపల నవ్వులు కితకితలు. అల్లరిగోల.

"పెళ్ళి చేసినా పొయ్యేది." అనుకున్నారు యిరువైపుల వాళ్ళూ. ఆమె కాలేజీ స్టడీస్ ఏమయ్యాయో ఎప్పుడో మరిచిపోయారు. అతను పెళ్లి తర్వాత వాడుకోవల్సిన సెలవులన్నీ యిప్పుడే వాడేస్తున్నట్టుంది.

చాలాసార్లు ఆమె వేణు యింట్లోనే భోంచేస్తోంది. ఎవరొద్దంటారు? కాబోయే భార్యాభర్తలు. ఎవరెవరికి ఏమి ట్యూషన్ చెప్పుకుంటున్నారో తెలియదు. కబుర్లలో పడితే మధ్యాహ్నం కూడా యిట్టే రాత్రి ఐపోతుంది. ఓనాడు రాత్రి తొమ్మిదిన్నరకు....

"ఇక వస్తానండీ" అంటూ లేచింది నీలిమ. వేణు తల్లి చూసి చూసి ఆడపిల్లను తన కాబోయే కోడల్ని ఒంటరిగా



ఈ చార్మినార్నుండి ఆ మారేడిపల్లిదాకా పంపించలేక పోయింది.

మరో గంటకు సీలిమ అన్నయ్య వచ్చాడు గాభరాగా. అత్తపక్కన పడు

తన్న కోడల్ని చూసి ఏమీ అనలేక వెళ్ళిపోయాడు.

అది మొదటిరాత్రి. పెళ్ళయిందాకా ఆ ఆరెన్నెల్లలో ఆమె చాలా రాత్రులు

అలా వీళ్ళింట్లో గడిపింది

పెళ్ళి జరిగిన నాడు నీలిమ తల్లి దండ్రులకు గుండెలమీద కుంపటి దించుకున్నట్లయింది.

మొదటి దీపావళికి వేణు అత్త గారింట్లో బావమరుదులు, మరదళ్ల మధ్యన నాలుగోనెల దాటిన నీలిమ కొత్త నిండుదనంతో. పట్టుచీర తళుకులతో, తలలో మల్లెపూలతో, పారాణి కాళ్లతో, చిలిపి కళ్లతో ప్రొవోక్ చేయగా, జోక్స్ చెబుతూ, కబుర్లు వింటూ, జ్ఞాపకాలు నెమరేసుకుంటూ విశ్రాంతి అనబడే విరహాన్ని అనుభవిస్తూ కూర్చున్నాడు.

"ఎలాగైనా బావగారూ, మీరు భలే వారండీ పెళ్ళి సంబంధం ఖాయమైనప్పటినుండీ అది తిరిగిన ఊరుగుళ్లకు పరీక్ష పాసౌతుందని ఎవరూ అనుకోలేదు. అవునండీ అవొక్క నాడు పుస్తకం పట్టుకుంటే ఒట్టు." అన్నాడు బావమరిది.

"పరీక్షలకు ముందు బావగారు ఎలాంటి ట్యూషన్ చెప్పారని! బావగారూ, అక్కయ్యకు గెస్ పేపర్ తెచ్చిచ్చారండీ?" అంటూ అడిగింది ఇంటర్మీడియేట్‌లో వున్న చిట్టిమరదలు

"ఏమి చేసినా కట్టుకున్న భార్య. ఎలాగోలాగ గట్టెక్కించక పోతే, నా మూలానే పరీక్ష తప్పిందని బ్లేమ్ చేస్తారు మరి " అన్నాడు వేణు,

"కానీ, ఆరోజు బావగారూ, అదే, ఆరోజు కాలేజీ నుండి త్వరగా వస్తానని చెప్పి వెళ్ళిన నీలిమ రాత్రి పదింటికి కూడా రాకపోయే సరికి నిజంగానే అమ్మకు గుండెదడ వచ్చిందనుకోండి"

"ఎప్పుడు?"

"అదేనండీ, ఏరోజు.... జ్ఞాపకం రావటం లేదే.... ఆఁ... గుర్తొచ్చింది ఫ్రైడే మరుసటి రోజు....ఆ శనివారం రాత్రి.

ఆరోజేనండీ, నేనుచెప్పాను, నాన్న గారు చెప్పారు- అది మీ యింటి వెళ్ళి వుంటుందని మాకు తెలుసు. కాని అమ్మ నమ్మదే. చివరికి నెమ్మదిగా పదకొండింటికి యిది సిగ్గుపడుతూ యింటికొచ్చింది."

ఆరోజు, ఆ శనివారం....

మధ్యాహ్నం రెండింటికి వస్తానంది నీలిమ. తను ఆఫీసు చెక్కేసి క్వాలిటీలో కూర్చున్నాడు. ఆ నిరీక్షణ సాయంత్రం దాకా కొనసాగింది- విసుగొచ్చింది. ఇంటికెళ్ళి నిద్ర పట్టని విరహంలో కోపంతో, కసితో. వుక్రోషంతో, తల నొప్పితో యింట్లో పక్కమీద పొర్లాడు నీలిమ....నీలిమా....

"సర్లే, అన్నీ అబద్ధాలు చెప్పవ కబుర్లూ, నువ్వూనూ. మాయింటికి వీడు కోర్ట్ జస్టర్. వీడిమాటలు పట్టించుకోకండి జ్ఞాపకాల ప్రహసనం మానేదామా యిక?' అంటూ తమ్ముణ్ణి మందలించి, వేణుకు తాంబూల మందించింది నీలిమ.

తాంబూలమైతే గొంతు దిగింది కాని, పరమ శిష్టడికి మల్లే ఆ జోక్‌ను మాత్రంగొంతులోనేదాచేశాడువేణు. ★


మంగళకరమైన వెన్నెల మోమును
మెరుగు పరచటానికి
ఐటెక్స్
మాట్ ఫినిష్ తిలకం
దేశమంతటా నాగరీక యువతులు కోరి ధరించేది ఐటెక్స్ తిలకం. నారీమణుల పుష్ప వదనాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో దొరుకుతున్నవి. శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు ఐటెక్స్ తిలకం చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు.
EYETEX
EYETEX
ఐటెక్స్
40 సంవత్సరములుగా మీ
నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం.
అరవింద్ లాబరేటరీస్
మద్రాసు-600033
Imageads-M-AL-1642 Tel

# ప్రణయ వీచికలు

## మూలం: బార్బరా కార్ట్‌లాండ్
## స్వేచ్ఛానువాదం: బొంసిరెడ్డి సీతాదేవి

వైస్రాయ్ భవనం వదిలి హైదరాబాదు బయల్దేరుతున్నప్పుడు తన బాబాయి ఎంత గొప్పవాడో సీతకు అర్థం అయింది.

వాళ్లెక్కిన క్యారేజ్‌లో ఎదురుగా ఇద్దరు సైనికులు కూర్చున్నారు. ముందూ వెనకా 130 మందితో రక్షణ సిబ్బంది బయలుదేరింది. వాళ్ళనూ వాళ్లు వేసుకొన్న దుస్తుల్నీ కళ్ళు పెద్దవిచేస్తూ కూర్చుంది.

వైస్రాయ్ బంగళా, ఆమెకు "అరేబియన్ నైట్స్" లో తాను చదివిన బంగళాలా ఉంది అనుకొన్నది. అలాంటి బంగళాను చూడాలనే ఆమె కోరిక ఈ బంగళా చూశాక తీరినట్టుగా సంతృప్తి కలిగింది.

ఆ వాతావరణంలో ఆమెకు నోరు తెరవాలంటే భయంగా ఉంది. మౌనంగా కూర్చుండిపోయింది.


స్టేషన్ చేరారు.

ట్రైన్‌కు వైస్రాయ్ ప్రయాణంచేసే కోచ్ తగిలించారు మిస్టర్ హార్వే కోసం. సీతకు బాబాయిమీద ఎనలేని గౌరవం ఏర్పడింది. అవునుమరి- వైస్రాయంటివాడు- అంటే ఇండియాకు రాజులాంటివాడు, బ్రిటిష్‌రాణీగారి ప్రతినిధి మిస్టర్ హార్వేను తనతో సమానంగా గౌరవిస్తున్నాడు.

మిగతా రైలుపెట్టెలకూ దానికీ ఎంతో వ్యత్యాసం ఉంది. స్టేషన్‌లో ఉన్న వాళ్ళంతా ఆ పెట్టెలో ఎక్కబోయే వాళ్ళకోసం కుతూహలంగా చూస్తు

### జరిగిన కథ

షిప్‌లో సీతను మంత్రముగ్ధురాల్ని చేసిన 'అతను' సీత ఊహలో నిండి పోయాడు. ఈలోగా కలకత్తాలో దిగారు సీత, హార్వే- సమస్త హంగులతో ఆహ్వానం- కలకత్తా వీధులు భయంకర దరిద్రనారాయణులు, గుడిసెల్లో జనం, జాతిబేధాలతో, మత, కులబేధాలతో జనం, ఈస్టిండియా కంపెనీ ఆంగ్ల ప్రభుత్వ సంపదలు, మహాభవనాలు, శిల్పాలు.... అతిథిసత్కారానికి భారీఎత్తు విందు- రిప్పన్ భవనంలో వైస్రాయ్ దంపతుల సమక్షం- బైట ఏదో రోద.... సీతకి అయోమయ లోకం-



న్నారు.

అది గమనించిన మిస్టర్ హార్వే ముఖం గంభీరంగా పెట్టి హుందాగా నడిచివచ్చి పెట్టెలోకి ఎక్కాడు. అతని పక్కనే నడుస్తున్న సీతకు తను ఒక యువరాణిగా మారిపోయినట్టుగా అన్పించింది.

బండి కదిలింది.

సైనికులంతా సెల్యూట్ చేశారు. మిస్టర్ హార్వే వాళ్ళ సెల్యూట్‌ను స్వీకరించాడు.

బండి ప్లాట్‌ఫారం దాటింది.

మిస్టర్ హార్వే సీతకేసి చూశాడు.

సీత అతనినే కొత్త వ్యక్తిని చూసినట్టు చూస్తోంది.

అతను మృదువుగా చిరునవ్వు నవ్వాడు.

"బాబాయ్! నిన్ను ఇండియాలో ఎంత గొప్పగా చూస్తారో మనవాళ్ళకు తెలియాలి." అన్నది.

మిస్టర్ హార్వే నవ్వాడు, ఈసారి అతని నవ్వులో బోలుతనం ఉన్నది

"మనవాళ్ళు నమ్మరు. హైదరాబాద్‌లో కూడా ఇక్కడ లభించిన గౌరవ సత్కారాలే లభిస్తాయని ఆశిస్తున్నాను."

"తప్పకుండా లభిస్తాయి. మనం ఇంగ్లాండునుంచి ఇండియాకు వచ్చినట్టుగా నాకు అన్పించడం లేదు."

"ఏమనిపిస్తుంది?"

"మరో ప్లానెట్‌కు వెళ్లినట్టుగా ఉంది." కలలో మాట్లాడుతున్నట్టుగా అన్నది సీత.

ఆమెకు తను దేవలోకంలో ఉన్నట్టుగా ఉంది. ధైర్యంగా ఎప్పుడూ మాట్లాడలేదు, తనకు ఇంతధైర్యం ఎలా వచ్చింది. దానికి కారణం బాబాయి ప్రవర్తనే.

ఈసమయంలో తనొక యువరాణి.

కాని యువరాజులేదు.

## కరుణించు మేరిమాత



ప్రపంచంలో 25 లక్షలమంది డాక్టర్లలో అయిదు లక్షలమంది- లేదా ప్రతి అయిదుగురిలో ఒకడు రష్యా దేశస్తుడే।

ఆమె ఆలోచనలు ఆ అజ్ఞాత వ్యక్తి వైపుకు మళ్లాయి.

అతను కన్పిస్తాడా మళ్లీ? కన్పిస్తే అతన్ని ఇండియా గురించి ఎన్నో అడగాలి.

ఆమె కళ్లముందు కలకత్తా వీధుల్లో, రోడ్డుపక్కల కన్పించిన బీద జనం అంతా కదిలారు. ఎక్కడ వైస్రాయ్ బంగళా? ఆ బంగళాలో నివసించేవాళ్లు? ఎందుకింత బేధం. అంతమంది బీదవాళ్లుగా ఎందుకున్నారు?

అతను చెప్పిన ప్రకారం ఇదికాక ఇండియాకు మరో రూపం ఉన్నది.

అక్కడ పునర్జన్మల గురించి నమ్మకం, కర్మ సిద్ధాంతం ఉంది.

ఇండియన్ ఫిలాసఫీని అర్థం చేసుకోవడం సులభం కాదట. ఒకవ్యక్తి జీవితం తను కోరినట్టుకాక, విధి నిర్ణయం మీద నడుస్తుందట మానవుడు నిమిత్తమాత్రుడేనట.

ఆలోచిస్తూ కళ్లుమూసుకొని సీటుకు చేరబడింది, ఆమె ఆలోచనలన్నీ మళ్లీ అతని చుట్టూరానే తిరుగుతున్నాయి.

అతను కన్పిస్తాడా?

కన్పిస్తాడు....

---

తనకు అతని అవసరం ఉందని, అతనికి ఈపాటికి తెలిసే ఉంటుంది. తను అతన్ని గురించి ఆలోచిస్తే చాలు అతడు వస్తాడు. అవును! వస్తాడు! అలాగే చెప్పాడుగా!

తన ఆలోచనలు అతనికెలా తెలుస్తున్నాయో?

నిజంగా అతను మనిషేనా? లేక.........

## 3

హైదరాబాద్ దగ్గరవుతున్నకొద్దీ సీతకు ఎన్నో విషయాలు తెలుసుకోవాలనిపించింది. కాని హార్వే సీరియస్‌గా పేపర్లు చూస్తూ కూర్చున్నాడు. ఆమెకు అతన్ని ప్రశ్నించే ధైర్యం లేకపోయింది.

హైదరాబాద్ నిజాం నవాబు సంస్థానానికి రాజధాని. ఇండియాలో ఉన్న అన్ని సంస్థానాలలోకీ పెద్దది.

హైదరాబాద్ చెట్లతో, కొండలతో, హుసేన్‌సాగర్‌తో.... సహజ వాతావరణంలో అందంగా నిర్మించబడిన చక్కని నగరం.

సీతకు కలకత్తాలో కన్పించిన జనానికి భిన్నంగా ఉన్న జనం కన్పించారు హైదరాబాదులో.

మొగల్ సామ్రాజ్యపు వాసనలు ఇంకా ఆ వాతావరణంలో స్పష్టంగానే కన్పిస్తున్నాయి. జనం అరబ్బీదుస్తుల్లో, పరిష్యన్ దుస్తుల్లో, షేర్వాణీల్లో, చూడీదార్ పైజమాల్లో, బురఖాల్లో తిరుగుతూ కన్పించారు వాళ్లను చూస్తుంటే సీతకు ఒక ప్లానెట్ నుంచి మరో ప్లానెట్‌కు వెళ్ళిపోయినట్టుగా ఉంది.

బ్రిటిష్ వాళ్లతో సంధి కుదుర్చుకొని నిజాం తన సంస్థానాన్ని నిలుపుకొన్నాడు.

బ్రిటిష్ రెసిడెంట్‌కు ఇక్కడ కేవలం ఒక ఎంబాసడర్ హోదా మాత్రమే ఉన్నదని హార్వే సీతతో అన్నాడు. నిజాం సంస్థానంలోని కొన్ని ప్రాంతాలు పూర్తిగా బ్రిటిష్ వాళ్ల అధీనంలోకి వచ్చాయి. వాటినే సీడెడ్ ప్రాంతాలు (సీడెడ్ డిస్ట్రిక్ట్సు) అంటారు.


బ్రిటిష్ రెసిడెంట్‌ను చూసింది. మిస్టర్ జాన్ గ్రహామ్ కార్డరీ- ద రెసిడెంట్, బొద్దుగా, తెల్లగా ఉన్నాడు- దర్పంగా ఉన్నాడు. అతనికి కూడా పెద్ద హోదా ఉన్నట్టే సీతకు అన్పించింది.

---

"నాయనా సర్వరూ! ఈ మాంసంకూర ఏ పిట్టది బాబూ?" అడిగాడు సీతాపతి అనుమానంగా.

"వడ్రంగిపిట్టదండీ!" వినయంగా జవాబిచ్చాడు సర్వారావ్

"నేనూ అదే అనుకున్నాన్లే- మరి ఒక రంపం తెచ్చిస్తావా?"




హైదరాబాద్ రెసిడెన్సీ చాలా పెద్దగా ఉన్నది. చాలా అందంగా, పరిశుభ్రంగా ఉన్నది.

మరొకసారి సీత, పాలరాతితో కట్టిన ఇరవై రెండు మెట్లు చూసి మంత్రించినట్టు నిలబడిపోయింది. మెట్లకు రెండువైపులా రెండు బ్రహ్మాండమైన పాలరాతి ఫినిక్స్ (ఫేమస్ మాన్‌స్టర్ ఇన్ ఈజిప్ట్, హావింగ్ ద ఫేస్ ఆఫ్ ఎ వర్జిన్ అండ్ ఎ బాడీ ఆఫ్ ఎ లయన్. అంటే. స్త్రీ ముఖంతో ఉన్న సింహాలు. దీన్ని ప్రాచీన కాలం ఈజిప్టువారు పొడుపుకథలు వేస్తే విప్పలేని వారిని చంపివేసే రాక్షసిగా భావించేవారు) ఉన్నాయి.

మెట్లుదాటి పోర్టికోలో ప్రవేశిస్తాం. వరసగా ఆరు స్థంబాలు ఉన్నాయి. వాటిని దాటితే దర్బార్ హాలు కన్పిస్తుంది. అందంగా కట్టిన ఆ హాలు వినోద కార్యక్రమాల కోసం కట్టబడింది.

ఆరాత్రి డిన్నర్ దగ్గిర సీత పక్కన రెసిడెంట్ ముఖ్య సెక్రటరీ, మిస్టర్ బార్నెస్ కూర్చున్నాడు అతను సీతకు ఆ భవనం గురించి చెప్పాడు.

“1797 లో ఇక్కడకు రెసిడెంటుగా మేజర్ జేమ్స్ అకిలెస్ కిర్క్ పాట్రిక్ ఉండేవాడు. అతనే ఈ భవనం కట్టించాడు అతను ఇక్కడ ఇద్దర్ని ప్రేమించాడు. ఆ ప్రేమకు చిహ్నంగానే ఇది కట్టించాడు.”

సీత కుతూహలంగా అతని ముఖంలోకి చూసింది

“ఆయన మొదటి ప్రియురాలు అద్వితీయ సౌందర్యవతి. ఆమెకు పాత రెసిడెన్స్ భవనం నివాస యోగ్యంగా అన్పించలేదు, ఆ అందాలరాణికోసం, ఓ అందమైన భవంతి కట్టించాలనుకున్నాడు.” ఆగి సీత ముఖంలోకి చూశాడు సెక్రటరీ.

"అనుకోవడం ఏమిటి? కట్టించాడుగా?" కుతూహలంగా అన్నది సీత.

"అతను చాలా తెలివైనవాడు. ఆ తెలివితేటలతోనే ఈపని చెయ్యగలిగాడు. మరొకరైతే సాధ్యపడేది కాదు."

సీత మిస్టర్ బర్నెస్ ముఖంలోకి చూసింది ప్రశ్నార్థకంగా.

"భవంతి నిర్మించడానికి నిజాంనుండి 60 ఎకరాల స్థలం - మూసీ రివర్‌కు అవతల- పొందవలసి ఉంది."

"మనం ప్రస్తుతం ఉన్న ప్రదేశమేనా?"

"అవును"

"తరువాత?"

"మేజర్ కిర్క్ పాట్రిక్ ప్లాన్ నిజాంకు చూపించాడు. కాని నిజాం అంత స్థలం కేటాయించడానికి అంగీకరించలేదు."

"ఎందుకని?"

"నిజాం మినిస్టర్ ఆ ప్లాను చూసి జడుసుకున్నాడు." అన్నాడు పక పక నవ్వుతూ.

సీత కూడా అతని నవ్వుతో జత కలిసింది.

"ఆ తర్వాత ఏం జరిగింది?"

"అదే ప్లానును మళ్లీ చిన్న పేపరుమీద చిన్నదిగా గీయించి నిజాంకు చూపించాడు. వెంటనే నిజాం గ్రాంటు చేశాడు."

సీత పక పక నవ్వింది.

"చాలా తెలివైన వాడు."

"ఆతర్వాత భవనం చూసి నిజాం ఏమన్నాడో ఎక్కడా నోట్ చెయ్యలేదు."

సీతకు ఇంకా నవ్వు వస్తూనే ఉన్నది. బలవంతంగా దిగమింగుకోవడానికి ప్రయత్నిస్తోన్నది.


"అతని రెండో ప్రియురాల్ని గురించి తెలుసుకోవాలని లేదా?"

"ఎందుకు లేదూ? చెప్పండి" మోచెయ్యి డైనింగ్ టేబుల్‌మీద ఉంచి, అరచేతిమీద గడ్డం ఉంచి, తమాషాగా చూస్తూ అన్నది సీత.

"దరెసిడెంటు రెండవసారి ఒక ముస్లింబ్యూటీ మోహంలోపడిపోయాడు. ఆమె పేరు 'ఖైర్ ఉన్నిసా బేగమ్."

సీత కనురెప్పలు టప టప లాడించి బర్నెస్ ముఖంలోకి చూసింది.

"ఖైర్, ఉన్నిసాబేగమ్ అంటే స్త్రీ జాతికే తల మానికం లాంటిదని అర్థం. దరెసిడెంటు కూడా చాలాఅందంగా ఉండేవాడు. అతన్ని "హుస్మత్‌జంగ్"



అంటే "గ్లోరియస్ ఇన్ బాటిల్" అనేవారు"

"కాని నిజాం కుటుంబంలోని స్త్రీలు పరదాలో వుండేవారుగా?"

"అవును" అన్నాడు మిస్టర్ బర్నెస్" కాని ఆమె ఒక పరిష్యన్ నోబుల్ కూతురు. అనుకోకుండా ఆమె రెసిడెంటును చూసింది- ప్రేమించింది."

"ఊ ఆ తర్వాత?"

"ఆమె సాహసి. ఎవరికీ భయపడేది కాదు. ఆమె వ్యక్తిత్వమే అంత. తను చెయ్యదల్చుకున్నపని, ముందూ వెనుకా ఆలోచించకుండా చేసేది. ఒక నాటి సాయంత్రం రెసిడెంటు ఒంటరిగా ఉన్నప్పుడు అతని దగ్గరకు వచ్చింది."

"బాబోయ్" సీత ఒక్కసారిగా భయపడినట్టుగా అన్నది.

బర్నెస్ సీతను చూసి నవ్వాడు,

"ఆమె పిరికిది కాదు. అతనితో "నన్ను నేను ప్రేమిస్తున్నాను" పూర్వ జన్మలో చేసిన కర్మ ఫలితంగానే ఇది జరిగింది. కర్మ మన మధ్య విడదీయరాని బంధాన్ని ఏర్పరచింది. మీదగ్గర ఉండనివ్వండి. నన్నుమీరు ప్రత్యేకంగా చూడనక్కర్లేదు. పదిమందిలో ఒకదానిగానైనా ఉండిపోతాను. అంతేగాని- మీకు దూరంగా మాత్రం ఉండలేను." అన్నది.

"ఆమె మేజర్ కిర్క్‌పాట్రిక్‌ను చాలా చాలా ప్రేమించి ఉండాలి. అందుకే అంత సాహసం చెయ్యగలిగింది." అన్నది సీత తనకు తనే చెప్పుకొంటున్నప్పుడు.

సీతకు డెక్‌మీద కన్పించిన వ్యక్తి గుర్తొచ్చాడు. తనకు తెలియకుండానే నిట్టూర్చింది.

"అవును. ఆమె ప్రేమ ప్రచండమైనది. ఆమెను ఎవరూ ఆ ప్రేమ

నుంచి వెనక్కు మరల్చలేకపోయారు. కిర్క్‌పాట్రిక్ సరదా పురుషుడు. ఆమె పవిత్ర ప్రేమ ముందు వినయంగా తలవంచాడు. ఆమె ప్రేమను తిరస్కరించే శక్తి అతనికిలేదు."

"తర్వాత ఏంజరిగింది?" ఆతృతగా అడిగింది సీత.

బర్నెస్ ఆమె ముఖంలోకి లోతుగా చూశాడు "ఈకథ ఈ వయసు ఆడపిల్లలముందు చెప్పతగింది కాదేమో!" అని మనసులో అనుకొన్నాడు.

"ప్లీజ్ చెప్పండి."

"ఒక బిడ్డ పుట్టాక మేజర్ ఆమెను వివాహం చేసుకోవడానికి నిశ్చయించుకొన్నాడు. ఆమెకు రెసిడెన్సీలో ఒక ఇల్లుకూడా కట్టించాలనుకొన్నాడు."

"మరి అలాచేశాడా" సాలోచనగా ప్రశ్నించింది.

ఆమెకు తండ్రిచెప్పిన విషయాలు గుర్తొచ్చాయి. ఇంగ్లీషు ఆఫీసర్లు, భారతీయ స్త్రీలతో సంబంధ ముండరాదని ఈస్టిండియా కంపెనీ నిషేధం-భారతీయ ప్రభావానికి లొంగి పోతారనే భయం అది.

"తమ- అంటే ముస్లింలవైపునించి వ్యతిరేకత రాకుండా ఉండేందుకు నవాబు కిర్క్‌పాట్రిక్‌ను దత్త పుత్రుడిగా స్వీకరించాడు.

"అప్పుడు ఇంగ్లీషువాళ్ళేంచేశారు?"

బర్నెస్ పెదవులమీద చిరునవ్వు రేఖామాత్రం వెలిగింది.

"ఎందుకు ఊరుకుంటారు? ఈస్టిండియా కంపెనీ రెసిడెంటును అనేక విధాల చిరాకులకు గురిచేశారు. అప్పటి గవర్నర్ జనరల్ ఎంక్వయిరీ జరిపించారు.

"ఆ ఎంక్వయిరీ రెసిడెంటును బాధలకు గురిచేసి ఉండాలి." సీత సాలోచనగా అన్నది.

"లేదు. మేజర్ కిర్క్‌పాట్రిక్ చాలా తెలివైనవాడని ముందే చెప్పాను గదా! ఎంక్వయిరీకి బొంబాయి గవర్నర్‌ను వేశారు. అతను హైదరాబాద్ చేరే లోపలే రెసిడెంటు పర్సనల్ సెక్రటరీ బొంబాయి వెళ్ళి అతన్ని కలుసుకొన్నాడు. రెసిడెంట్ మీద ఎన్‌క్వయిరీ చెయ్యడంవల్ల ఇంగ్లీషువాళ్ళ పరువు పోతుందని చెప్పాడు. నిజాం సంస్థానంలో ఇంగ్లీషువాళ్ళకు ఇప్పుడున్న గౌరవం ఇలాంటి పనులవల్ల ముందు తుడుచుపోతుందని నచ్చచెప్పాడు."



'న్యూయార్క్' పక్ష పత్రికకు ఏటా రెండు లక్షల యాభయి వేలకు పైగా రచనలు, కార్టూన్లు వచ్చిపడుతుంటాయి! వాటిల్లో ప్రతిరచనా కనీసం ఇద్దరు వ్యక్తులు పరిశీలిస్తారుట! వాటిల్లో తీరా ప్రచురించేవి 120 ఆర్టికల్స్ మాత్రమే!

"ఊఁ ఆ తర్వాత?"

"ఎంక్వయిరీ ఆగిపోయింది. కేవలం రెసిడెంటును రహస్యంగా సంజాయిషీ అడిగారు. కిర్క్‌పాట్రిక్ తన సంజాయిషీని ఇచ్చాడు. ఆ సంజాయిషీ చూశాక ఇంకెలాంటి చర్యా తీసుకోవడానికి అస్కారం లేకపోయింది. తను చేసినదాన్ని అంత చక్కగా సమర్థించుకొన్నాడు."

"చాలా థ్రిల్లింగ్‌గా ఉంది. చాలా చక్కని ప్రేమకథ. ఆర్వాత వాళ్ళిద్దరూ సంతోషంగా ఉన్నారా? వాళ్ళ మధ్య ఎలాంటి కలతలు లేవు లేదుగా?"

"వారు చాలా అన్యోన్యంగా జీవితం గడిపారు. ఆమె కొరకు కిర్క్‌పాట్రిక్ ఒక జనానాను కూడా నిర్మించాడు."

"అది ఇంకా ఇక్కడ ఉందా?"

"ఉంది. ఆ భవనం చాలా అందంగా ఉంటుంది. వివిధ దేశాల పెయింటింగ్స్‌తో అలంకరించబడింది. భవనం ముందు చక్కటి గార్డెన్. ఆ గార్డెన్‌లో ఫౌంటెన్స్ ఉన్నాయి. ఆ గార్డెన్‌ను బేగం గార్డెన్ అనేవారు. ఆమె

---



---

పూర్తిగా పరదా పాటించేది. ఆమెను రెసిడెన్సీకి సంబంధించిన మరో వ్యక్తి ఎవరూ చూడలేదు. కొత్తగా రెసిడెన్సీ నిర్మించినప్పుడు ఆమె చూడటానికి కూడా రాలేదు.

"పాపం. ఆమెకు కొత్తగా కట్టిన రెసిడెన్సీ చూడాలనే కోరిక ఉండే ఉంటుంది."

"ఆమెకు అలాంటికోరిక ఉంటే ఎవరడ్డు పెడతారు? ఆమె తన కుటుంబ సాంప్రదాయాలను పాటించేది. కిర్క్‌పాట్రిక్ మోడల్ రెసిడెన్సీ తయారు చేయించి ఆమె గార్డెన్‌లో పెట్టించాడు."

"రియల్లీ?"

"యస్."

"నాకు చూడాలనిఉంది."

"అక్కడ ఇప్పుడు శిథిలాలు మాత్రమే కన్పిస్తాయి. పైగా మట్టూ మొలిచిన తుప్పలూ, చెట్లూ-చేమలూ పాములకు ఆలవాలంగా అయ్యాయి. అక్కడకు వెళ్ళడం మంచిదికాదు."

"బ్యూటిఫుల్‌లౌ స్టోరీ. మిస్టర్ కిర్క్‌పాట్రిక్ తన పర్షియన్ వైఫ్‌తో ఎంజాయ్ చేసి ఉంటాడు." కలల్లో తేలిపోతూ తనకు తనే చెప్పుకొంటున్నట్టుగా అన్నది సీత.

అలా అంటున్నప్పుడు ఆమె కళ్ళముందు షిప్‌డెక్ మీద కన్పించిన వ్యక్తి నిల్చున్నట్టుగా అన్పించింది.

(సశేషం)

---

తిరుమల్రావు : "హలో! శంకర్, నేను తిరుమల్రావుని మాట్లాడుతున్నానురా!"

శంకర్ : "ఏమిట్రాసంగతి? ఏమయినా పనుందానాతో?"

తిరుమల్రావు : "అవునుగురూ! అర్జంటుగా నాకు అయిదువందలరూపాయలు అప్పుకావాలి."

శంకర్ : "సరిగ్గా వినబడడంలేదు. ఏమిటంటున్నావు?"


తిరుమల్రావు : "నాకు అర్జంటుగా అయిదువందలు అప్పుకావాలి."

శంకర్ : "నీమాటలు నాకేమాత్రం వినబడడంలేదు-"

ఆపరేటర్ : "హల్లో. నేను ఆపరేటర్ని మాట్లాడుతున్నాను. నాకు ఆయన గొంతుస్పష్టంగానే వినబడుతోందికదా."

శంకర్ : "అయితే నువ్వే వాడికి అయిదొందలు ఇవ్వు."

జ్యోతి



లైఫ్‌బాయ్
ఎక్కడో
ఆరోగ్యం అక్కడ
లైఫ్‌బాయ్‌తో స్నానం చేస్తే ఉల్లాసంగా ఉంటారు మీరు. ఆరోగ్యమైన తాజాదనపు అనుభూతి పొందుతారు. లైఫ్‌బాయ్‌తో, జీవితం ఆరోగ్యప్రదం. గుర్తుంచుకోండి—
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను
కడిగి వేస్తుంది
LIFEBUOY
for health

నారాయణ చాలా చలాకీ మనిషి. డిగ్రీ పాసయ్యి ఖాళీగా ఉన్నాడు. అంత చలాకీ అయిన మనిషి ఖాళీగా ఉంటే ఏం తోస్తుంది?.... అందు కనే ఏదో ఒక కోతి పని చేస్తూనే ఉంటాడు. అందర్నీ ఏడిపించడం. ఫూల్ చెయ్యడం అంటే మహా సర్దా అతనికి. కాలేజీలో చదివేటప్పుడు కూడా ఇతనంటే మిగతా స్టూడెంట్లకి భయం. ఏ మాట అంటే ఎదురు సమాధానం ఏం చెప్పి అవమానిస్తాడో అని. నారాయణని మాటల్లో జయించడం అంత సులభమైన పని కాదు. ప్రాక్టికల్ జోక్స్ చెయ్యడం అతని దిన చర్యలో ఒక భాగం అయిపోయింది.

ఒకసారి గుళ్లో హరికథా కాలక్షేపానికి వెళ్ళాడు. పెద్ద భక్తి ఉండేమీ కాదు, కాలక్షేపం కోసం. హరిదాసు పిట్టకథలవీ చెప్తూ చాల ఇంటరెస్టింగ్‌గా చెప్తున్నాడు హరికథని. ఉన్నట్లుండి జనం లోంచి "అయ్యబాబోయ్ పాము...." అని గావుకేక పెడ్తూ ఉండేలు బద్ద నుండి రాయిలా రివ్వున జనంలోంచి బయట పడ్డాడు నారాయణ. ఇంకేముంది?.... కూర్చున్న జనం మొత్తం పాము కరిచిన దానికంటే ఎక్కువగా వెర్రికేకలు పెడ్తూ లేచి పరుగులెత్తారు. హరిదాసు సంగతి చెప్పనే అక్కరలేదు, ఇంటికెళ్ళిన తరువాత పెళ్ళాం చెప్పే వరకూ తెలీదు తను డ్రాయరుతో ఇంటికి వచ్చాడనీ, పంచె ఎక్కడో జారిపోయిందనీ.

నిజానికి అక్కడ పాము రాలేదు.... అది నారాయణ అక్కడి జనాన్ని అదర గొట్టడానికి చేసిన పనే.

# ఎర్రరాయి ఉంగరం




ఇంకోసారి ఉదయం ఒక స్పోర్ట్స్ మాన్ రన్నింగ్ ప్రాక్టీసు చేస్తుంటే వెనకగా వెళ్తున్న నారాయణ అతన్ని రోడ్డు మీద వెళ్తున్న కొందరికి చూపించి "పట్టుకోండి.... దొంగ.... నా వేలు కొట్టేసి పారిపోతున్నాడు ..." అంటూ గుండెలు బాదుకున్నాడు. జనం అతన్ని వెంబడించి పట్టుకుని చితగ్గొట్టేశారు. "నాకేం తెలియదు బాబోయ్" అని అతను గోల పెడితే వాళ్ళు నారాయణ కోసం చూశారు. ఎక్కడి నారాయణ? అతను అక్కడినుండి ఎప్పుడో జారుకున్నాడు.

ఆ స్పోర్ట్స్ మేన్ మర్నాటినుండీ వేరే చోట రన్నింగ్ ప్రాక్టీసు చేసుకోవడం మొదలు పెట్టాడనుకోండి. అది వేరే విషయం. ఇలా ఉంటాయి నారాయణ ప్రాక్టికల్ జోక్స్.

సుబ్బారావు నారాయణకి కుడిభుజం లాంటివాడు. వాళ్ళిద్దరూ కలిసే చదువుకున్నారు. సుబ్బారావు కూడా నిరుద్యోగే. ఇద్దరూ ఉదయం భోజనం చేసిన తరువాత వీధుల్లో పడతారు. సుబ్బారావు నారాయణని బాగా ప్రోత్సహిస్తే, నారాయణ ఎవరో ఒక అమాయకుడిని పట్టుకుని ఏడిపిస్తాడు.

ఆరోజు ఉదయం నుండీ కాలక్షేపం కోసం వాళ్ళిద్దరికీ ఎవరూ దొరకలేదు. అప్పుడు మధ్యాహ్నం ఒంటిగంట అయింది. ఇద్దరూ ఇరానీహోటల్లో వన్-బై-టూ చాయ్ తాగి బస్సుస్టాపు వైపు వచ్చారు. అక్కడ బస్సుకోసం ఎదురుచూసే జనాన్ని చూడగానే నారాయణకి మెరుపులా ఒక ఆలోచన తట్టింది.

"ఒరేయ్ సుబ్బా.... ఇప్పుడు గమ్మత్తు చేస్తాను చూడ్రా"



నారాయణ తన వేలికున్న ఎర్రరాయి ఉంగరం తీసి చొక్కా జేబులో వేసుకున్నాడు.

"ఏం చేస్తున్నావ్....?" సుబ్బారావు కుతూహలంగా అడిగాడు.

"పద.... నువ్వే చూస్తావుగా"

ఇద్దరూ బస్సుస్టాపులోని జనం మధ్యకి వెళ్ళి నిలుచున్నారు. ఒక అయిదు నిముషాలు గడిచాయి, సుబ్బారావుకి ఓర్పు నశిస్తూంది. నారాయణ ఏమీ చేయబోతున్నాడో అతనికి అంతు పట్టడం లేదు, ఉన్నట్టుండి నారాయణ కెవ్వుమని అరిచాడు. నారాయణ పెట్టిన కేకకి సుబ్బారావు కొద్దిక్షణాలు బిగుసుకు పోయాడు. బస్సుస్టాపులో గుండె జబ్బు ఉన్న ఒక ముసలాయన తన గుండె ఎక్కడ ఆగి పోతుందోనని రెండు చేతులూ గుండెమీద వేసి గట్టిగా పట్టుకున్నాడు. నిండు చూలాలు ఎవరైన అక్కడ ఉంది ఉంటే నారాయణ పెట్టిన కేకకి అక్కడికక్కడే కనేసి ఉండేది,

"ఏమైందిరా?...." అని అడిగాడు తేరుకున్న సుబ్బారావు.

"నా ఉంగరం....నా ఉంగరం...." గుండెలు బాదుకున్నాడు నారాయణ.

సుబ్బారావుకి నారాయణ ప్లాను కాస్త అర్థం అయింది,

"ఏమైంది?.... ఏ మైం ది?...." బస్సులోని జనం నారాయణ చుట్టూ మూగారు.

"నా ఉంగరం పడిపోయింది...." నారాయణ క్రిందకి వంగి నేలమీద వెతుకుతూ అన్నాడు.

"వేలుకున్న ఉంగరం ఎలా పడి పోయిందయ్యా?...." అని అనారెవరో.

"ఆ ఉంగరం వేలికి చాల వదులుగా ఉంది.... జారి పడిపోయి ఉంటుంది"

"అయినా ఇక్కడే పడిపోయిందని ఏమిటి నమ్మకం?...." ఇంకెవర్లో అన్నారు.


"నేను బస్సుస్టాపు కొచ్చినప్పుడు నావేలికి ఉందండీ.... ఇప్పుడు చూసుకుంటే లేదు.... ఇక్కడే ఉక్కడో జారి పడిపోయి ఉండాలి...." అన్నాడు నారాయణ ఎంతో దీనంగా.

"అయినా ఉంగరం వదులుగా ఉంటే దారం చుట్టుకుని పెట్టుకోవాలి గానీ అలానే పెట్టుకుంటారయ్యా ఎవరైనా?...." అంటూ ఒక ముసలాయన మందలించాడు,

"ఇంకా నయం.... ఉంగారాన్ని తాడుతో వేలుకి కట్టుకోమని అనడం లేదు.... దారం చుట్టే ఉంగరం షో

---

పార్వతమ్మగారు 'జూ' చూడ్డానికొచ్చారు.
"ఇదిగో చూడబ్బీ. ఒకవేళ ఆ సింహానికి మాట్లాడటం వస్తే ఏమంటుందంటావు?" అనడిగింది 'జూ' కాలూకు మనిషిని ఆసక్తిగా.
"బహుశా- క్షమించండి, నేను పెద్దపులిని అంటుందేమోనండీ." అన్నాడతను తేలికగా.




పోదుటండీ ..." అంటూ నారాయణ విసుక్కున్నాడు.

"షో పోతుందనుకుంటే ఇప్పుడు బంగారంలాంటి ఉంగరమే పోయింది గదయ్యా...."

"బంగారం లాంటిది కాదండీ.... నిజంగా బంగారం ఉంగరమే...."

"ఉంగరం ఎలా ఉంటుంది?...." ఒక యువకుడు ముందుకు వచ్చి ప్రశ్నించాడు

"ఎర్రరాయి ఉంగరం సార్.... అత్తగారు పెట్టింది...." ముక్కు చీదాడు నారాయణ.

సుబ్బారావు కూడా ముక్కు చీదాడు.

"నువ్వు కూడా ఎందుకయ్యా ముక్కు చీదుతావ్?...."

"అతని అత్తగారు మా అమ్మగారు" మళ్ళీ ముక్కు చీదాడు సుబ్బారావు. "వీడు ఉంగరం పారేసుకున్నందుకు మావాళ్ళు మళ్ళీ వీడికో కొత్త ఉంగరం కొని పెట్టాలి.... అదీ నా బాధ"

"మీరిలా బెంబేలు పడకండి.... ఉంగరం ఇక్కడే ఎక్కడో పడిందని అంటున్నారుగా.... అందరం కలిసి వెతికితే దొరక్కపోదు....." అన్నాడా యువకుడు నేలమీదికి వంగి కుక్కలా కాలితో మట్టి తవ్వుతూ.

బస్సుస్టాండులోని జనం అందరూ క్రిందికి వంగి ఉంగరం కోసం వెతకడం మొదలు పెట్టారు

సుబ్బారావు, నారాయణ కూడా వాళ్ళతో బాటు వెతకసాగారు. ఈలోగా దారిన పోయే కొంతమంది ఆగి కనుక్కొని, వాళ్ళు కూడావెతకడం మొదలు పెట్టారు. ఆ వెతికే వాళ్ళలో కొందరు ఉంగరం గనుక తమకే దొరికితే నెమ్మదిగా కాజేద్దామనే దురుద్దేశంతో కూడా లేకపోలేదు. అందుకనే వాళ్ళు మరింత దీక్షతో నేలమీద చంటి పిల్లల్లా ప్రాకుతూ వెతుకుతున్నారు.

సమయం గడిచిపోతూంది. బస్సులు వస్తున్నాయి.... బస్సుస్టాపులోని జనం

బస్సుల్లో ఎక్కుతున్నారు... బస్సు లోంచి దిగిన జనం ఉంగరం కోసం వెతుకుతున్నారు. దారిలోని మనుషులు కూడా వచ్చి వెతుకుతూనే ఉన్నారు, విసుగు పుట్టిన వాళ్లు వెళ్తున్నారు- కొత్త వాళ్లు వస్తున్నారు. ఎర్రరాయి ఉంగరం కోసం వెతుకులాట సాగుతూనే ఉంది.

ఆలా ఒకగంట గడిచి పోయింది.

"ఏమండీ.... నేనీ ప్రక్కనే ఉన్న ఇరానీ హోటల్లో టీ త్రాగి ఇప్పుడే వచ్చేస్తాను.... ఉంగరం దొరికితే దయ చేసి చెప్తారుకదూ?" అని ఒకతన్ని అడిగాడు నారాయణ.

"ఓ తప్పకుండా.... దానికేం భాగ్యం?.... మీరు వెళ్ళి టీ త్రాగిరండి పాపం ఎప్పటినుండి వెతుకుతున్నారో.... అలిసిపోయి ఉంటారు...."

నారాయణా, సుబ్బారావూ ఇరానీ హోటలుకి వెళ్లారు కుర్చీల్లో కూర్చుంటూ విరబడి నవ్వారు ఇద్దరూ.

"వాళ్ళని భలే ఫూల్ చేశావురా నారాయణా...."

"మరేమనుకున్నావ్ మనమంటే?.. ఇంక వాళ్లు అలా వెతుకుతూనే ఉంటారు. పాతవాళ్లు వెళ్లిపోతూ ఉంటారు. కొత్తవాళ్లు వచ్చి వెతుకుతూ ఉంటారు. ఈరోజు చీకటి పడేవరకూ అలా వెతకవలసిందే.... మనం మాత్రం ఇప్పట్నుంచి ఇటే ఇంటికి వెళ్ళిపోతాం...." మళ్లీ విరగబడి నవ్వాడు నారాయణ

నారాయణ వికటాట్టహాస్యానికి ప్రక్క టేబులు దగ్గిర కూర్చుని చాయ్ త్రాగే ఒక మనిషి నోట్లో బదులు ముక్కులోకి పోసుకున్నాడు చాయ్‌ని.

సర్వరుకి టీ కోసం చెప్పారు. ఇంతలో బస్సు స్టాపులో వీళ్లని హోటలుకి వెళ్లరండి అని చెప్పిన మనిషి వగర్చుకుంటూ పరుగెత్తుకుని వచ్చాడు.

"మీ ఉంగరం దొరికిందండీ...." అన్నాడు ఆయాస పడుతూ.

నారాయణ, సుబ్బారావు ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు అతనేమంటున్నాడో ఒక పట్టాన వాళ్లిద్దరికి అర్థం కాలేదు

"అవునుసార్.... నిజం.... మేం ఉంగరం కోసం వెతుకుతుంటే ఇద్దరు మనుషులు మోటర్ సైకిలు మీదవచ్చి అక్కడి కిళ్లీ కొట్టు దగ్గర ఆగి సిగరెట్లు తీసుకొన్నారు.... మేం ఏం వెతుకుతున్నామని వాళ్లు అడిగారు. మేము చెప్పాము వాళ్లు ఇలా వెతకడం మొదలు బెట్టారో లేదో అలా దొరికి పోయింది ఎర్రరాయి ఉంగరం. వెంటనే వాళ్లు మోటర్ సైకిలు ఎక్కి మీ ఉంగరంతో సహా తుర్రుమని వెళ్లిపోయారు. ఆ కంగారులో వాళ్ల మోటర్ సైకిలు నెంబరు నోట్ చేసుకోవాలన్న ఆలోచన మా ఎవ్వరికీ కలగలేదు...."

నారాయణకి ఏదో అనుమానం వచ్చి తన చొక్కా జేబులు తడిమి చూసుకుని గుండెలు బాదుకుంటూ గొల్లుమన్నాడు.

క్రిందికి వంగి ఉంగరం కోసం వెతుకుతున్నట్టు నటించేటప్పుడు నారాయణ జేబులోని ఉంగరం నిజంగానే జారి పడిపోయింది పాపం.... ★

## నేటి మన ప్రపంచం

'లలిత్'

# ఆసక్తిగా - అమెరికా ఎదురు చూస్తున్న మాజీ పోలీస్ - సెర్పికో

ఫ్రాంక్ సెర్పికో నెం. 761. అమెరికా పోలీస్ రహస్య పరిశోధక శాఖలో అతి సాధారణ ఉద్యోగి - A cop

1970 ప్రాంతలో సెర్పికో ముఖానికి గురిచూసి క్లోజ్ రేంజిలో తుపాకీతో కాల్చారు రెండగులు. అతనిమీద అంతటి దారుణ హత్యా ప్రయత్నం జరగటానికి కారణం ఏమిటో ఆక్షణాన ఎవరికీ తెలియలేదు. తుపాకిగుండు రేణువులు తలలో వుండిపోయియినా సెర్పికో బతికాడు. ఆతర్వాత అతను బయటపెట్టిన సమాచారం అమెరికా అంతా అంతర్ జ్వాలలా కొద్దిసమయంలోనే పాకేసింది. ప్రతి న్యూస్‌పేపర్ హెడ్‌లైన్ అదే సమాచారం - అమెరికా పోలీస్ శాఖలోని దారుణ అవినీతిని, కంచే చేనుమేస్తున్న తీరుని సాక్ష్యాధారాలతో బైట పెట్టాడు. 'ప్రాంక్స్ క్రైమ్' అని పేరుపడ్డ ఆకేస్ వెలికిరావటానికి అమెరికా, పోలీస్ శాఖ ఒళ్లు జలదరించటానికి సెర్పికో మూలకారణం - ఎన్నో ఇన్వెస్టిగేటివ్ కమిటీలకి ప్రెస్‌కి యింకా ఎందరో రాజకీయ నాయికులకి తనకి తెలిసిన సమాచారం బాహాటంగా ప్రాణాలకి తెగించి తెలియపరిచాడు. సెర్పికోదగ్గర యీ సమాచారం ఉందని, ఆ సమాచారం బట్టబయలు చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడని తెలిసే ఆతనిమీద హత్యా ప్రయత్నం చేశారు. అయినా సెర్పికో వెనుకాడలేదు ఇంత చేసినా సెర్పికోకి నిరాసే మిగిలింది. గేంగ్ ఆర్గనైజేషన్ ముందు అది సంపాదించిపెట్టే డబ్బుముందు సెర్పికో తెగింపు పెద్ద ఫలితాన్ని సాధించలేకపోయింది. పోలీస్ శాఖలో కొద్దిమార్పులు చేశారు. కానీ ప్రజలకి పోలీస్‌శాఖ నిజరూపం మరోసారి తెలిసింది. సెర్పికోకి విపరీతమయిన ప్రాచుర్యం లభించింది. సెర్పికో బూట్లు, సెర్పికో బేగ్స్ ... యిలా వేలంవెర్రి మొదలైంది అమెరికా అంతా.... యీగోల భరించలేక సెర్పికో అమెరికా వదిలి పారిపోయాడు. ఆతర్వాత అతని జీవితం అనేక మలుపులు తిరిగింది. హాలెండ్‌కి పారిపోయాడు. అక్కడ వో గర్ల్‌ఫ్రెండ్‌తో వో ఫారంమ్‌లో స్థిరపడ్డాడు. స్నేహితురాలు కేన్సర్‌తో చని


పోయింది. ఆమె పోయాక సెర్పికో చాలా అస్థిమితంగా గడిపాడు. సైక్రియాట్రి స్పిరిట్యువల్ సెక్ట్,మరికొందరు మతాచార్యుల సాహచర్యం....యివేవీ కుదరక చివరికి తాగుడు, డ్రగ్స్‌కి లోనయ్యాడు. ఎందులోనూ మనశ్శాంతి చిక్కలేదు అతనికి.

నిజజీవితంకోసం అలా తపిస్తున్న అతనికి వోరోజు వో కోయిల పిలుపు అద్భుత ప్రాయంగా వినిపించింది. మళ్ళీవిన్నాడు. అందులో ఆ కూజితంలో ఎంతో శాంతి దొరికింది. ఆ తర్వాత అతని జీవితం పశుపక్ష్యాదులతో నిండి పోయింది. తన ఫారమ్‌ని జ్యూగా మార్చాడు. మనం చిన్నచూపుచూసే జంతు ప్రపంచం గొప్ప జీవిత సత్యాన్ని తెలుపుతుందంటాడు సెర్పికో. వాటినుంచి ప్రేమ, సహనం, నిజాయితీ, జీవన సౌందర్యాన్ని నేర్చుకున్నాను అంటున్నాడు యిప్పుడు సెర్పికో. అంతేకాదు పదేళ్ళక్రితం ఏ అమెరికానుంచి పారిపోయాడో ఆ అమెరికాకి తిరుగుప్రయాణం పెట్టుకున్నాడు. ఫిలాసఫర్‌గా చెప్పుకోకపోయినా సెర్పికో తన నమ్మకాన్ని వో ఫిలా సఫర్‌లాగే వ్యక్తీకరిస్తున్నాడు. ఎంతో దరిద్రంగా మారినదేశాల్లో అమెరికాని ప్రధానంగా చెప్పుకోవాలి. ఉనికి మార్పు అవసరం అన్నది సెర్పికో నమ్మకం. సరికొత్త జీవిత దృక్పథం అమెరికాకి రావాలనిసెర్పికో ప్రవచనం.అటువంటిదృక్పథానికిమూలస్థంభాలు అతనిదృష్టిలో.... పాజిటివ్ థింకింగ్, మనమందరం యించుమించు మరిచిపోయిన ప్రకృతిపట్ల గౌరవం (రెస్పెక్ట్ ఫర్ నేచర్) శాంతి, నిజాయితీ, వీటితోపాటు సెర్పికో ప్రధానంగా చెబుతున్నది మరోటివుంది "ఎంతసేపూ యితర్లు చెప్పింది విని అలా చెయ్యడం అలవాటయిపోయింది.మన నాయకులు చెప్పిందే మన విధానం....దాని వల్ల యుద్ధం, అశాంతి, పేదరికం యివే మిగుల్తున్నాయి. మనపైనున్న అధికారం మన నమ్మకంగా మారింది. యిది దారుణం.... మీమీ స్వధర్మం గురించి ఆలోచించండి" యిదీ ప్రధాన సందేశం. అతను మతగురువుకాదు. రాజకీయ నాయకుడు కాదు. యిదివరకటికన్నా నిరాడంబరంగా ఉన్న సాధారణ వ్యక్తి ప్రాచుర్యంపొంది అందులో అమెరికాలో నిరాడంబరంగా వుండటం సాధారణ విషయం కాదు.


సెర్పికో ఇంగ్లండ్‌లో ఒరిస్సల్ కాలేజి స్థాపించాడు. అతని మిత్రుల సాయంతో అది నడుస్తోంది. స్వతంత్ర జీవిత విధానం అది బోధించే చదువు. కేన్సర్ రోగులకి అది విశ్రాంతి మందిరం. ప్రకృతి పరంగా వైద్యం జరిగే వైద్యశాల అది. సెర్పికో వుద్దేశంలో జంతుసంబంధమైన-అంటే మాంసం గుడ్లు చివరికి పాలు వెన్నకూడా అనారోగ్య కారణాలే. తన నమ్మకాల్ని అతను యిప్పుడు గ్రంథస్థం చేస్తున్నాడు.

'ది లాస్ట్‌టైమ్‌రౌండ్' అన్నదిఅతనిమొదటిపుస్తకం.తనగురించివున్నఅధిక ప్రచారాన్ని అందించటం అతని యీ పుస్తక ధ్యేయం. అమెరికా ఎంతో ఆసక్తిగా సెర్పికో రాకకోసం ఎదురు చూస్తోంది.... "అమెరికాకి గొప్పగా ఉపయోగ పడతాను' అంటున్నాడు సెర్పికో. ★

వసుంధర



# ఫినిషింగ్ టచ్



చండిక కథ చాలామందికి తెలిసే ఉంటుంది. ఆమె ఉద్దాలకుడి భార్య. భర్త చెప్పిందానికి వ్యతిరేకంగా చేయడమే ఆమె ఆశయం. ఆమె బుద్ధి తెలిసి తనతండ్రి ఆబ్దీకం వస్తే పెట్టవద్దన్నాడు ఉద్దాలకుడు. పెట్టితీరాలన్నది ఆమె. ఆబ్దీకం పెట్టినా సంప్రదాయం ప్రకారం చేయవద్దన్నాడు ఉద్దాలకుడు. చండిక సంప్రదాయం ప్రకారం ఘనంగా అన్ని ఏర్పాట్లు చేసింది. ఉద్దాలకుడు తెలివిగా పథకం వేసి భార్య తన మనసులోని కోరిక నెరవేర్చేలా చేసుకున్నాడు. చివర్న అతడు ఆనందం పట్టలేక కాకులకు వేయడానికి పిండాలు సిద్ధం చేయమన్నాడు. చండిక వెంటనే పిండాలు కుక్కలకు పెట్టింది. మొత్తం కార్యక్రమమంతా దాంతో దెబ్బతినేసింది. దీన్నే ఫినిషింగ్ టచ్ లేకపోవడమంటారు.

ఎంతగొప్ప పథకానికైనా ఫినిషింగ్ టచ్ సరిగా లేకపోతే పడ్డ శ్రమంతా వృథా అవుతుంది. యుద్ధంలో కాసింది.

చిత్రరచనలో కానీండి, కవిత అల్లి కంలో కానీండి- ఫినిషింగ్‌టచ్ ఆయా విద్యలకు రాణింపు తీసుకుని వస్తుంది.

మనకు తెలియదు నిత్యజీవితం కూడా ఒక యుద్ధంలాంటిదే. యుద్ధం అనుకోవడం ఇష్టం లేనివారు చదరంగం ఆటవంటిదని అనుకోవచ్చును మనిషిని సాంఘిక జంతువుగా వేదాంతులభివర్ణించారు. ప్రతి మనిషి జీవితమూ తోటి మనుషులతో ముడిపడి ఉన్నది. మనిషి సమాజ న్యాయానికి కట్టుబడటంలోని రహస్యం అదే జీవితంలో వేయబోయే ప్రతి అడుగూ ఒక పథకం ప్రకారంవేస్తూ, ప్రతి ముఖ్య విశేషానికీ వ్యూహరచన చేసుకుంటూ పోతే మనిషి అనుకున్నది సాధించడానికి ఇబ్బంది ఉండదని నా అభిప్రాయం. అయితే నాలోనూ ఒకలోపముంది. నాకు ఫినిషింగ్‌టచ్ లేదు.

నేను బొమ్మవేస్తాను దానికి వేరే ఎవరైనా ఫినిషింగ్‌టచ్ ఇవ్వాలి. కథ రాస్తాను-వేరెవరైనా దిద్దిపెట్టాలి కష్టపడి పాఠాలు చదువుతాను. కానీ పరీక్షలు వస్తే గైడ్సు అయినా, ఇతరులు ప్రిపేరు చేసుకున్న నోట్సు అయినా కావాలి. ఏదైనా వ్యవహారం పెడితే చివరిదాకా బాగా సాగనిచ్చి చివర్లో ఉద్దాలకుడిలా ఓ చిన్న పొరపాటు చేసి మొత్తమంతా పాడుచేస్తాను.

ఇలాంటి లోపమొకటి ఉన్నదని నాకు మామామయ్య చెప్పేదాకా తెలియదు. మామయ్య పేరు ప్రసాద్. అమ్మకు స్వయానా తమ్ముడు. మామయ్య చాలా తెలివైనవాడు. ప్రతిమనిషినీ తీక్షణంగా పరిశీలించి మనస్తత్వాలు అంచనావేయడం అతడి హాబీ. చిన్నప్పట్నించీ మామయ్య నాకు తెలుసు. నేను కాలేజీలోకి వచ్చేననే అతడు నాలోని లోపాన్ని నాకు చెప్పాడు. అతడు నా కంటే నాలుగు సంవత్సరాలు మాత్రమే పెద్దవాడు గావడం వలన ఇద్దరం ఎంతో చనువుగా ఉంటాం.

ప్రసాద్‌లోని ముఖ్యవిశేషం ఫినిషింగ్‌టచ్! ఏపని అయినా అతడు పూర్తి చేయడంలోనే అందం ఉన్నది. దురదృష్టవశాత్తు ఆకడిని లలితకళ లేవీ వరించలేదు మాట్లాడడం ఒకవేళ అనుకుంటే నాకు తెలిసినవారితో ఆకళలో మామయ్యను మించినవారెవ్వరూలేరు.

నాకు ప్రేమించి పెళ్ళిచేసుకోవాలని మనసు-మాయింట్లో అందరికీ విశాల భావాలు. సంప్రదాయం పాటించినా అందులో మూర్ఖత్వం లేదు.

"నీ మేజోళ్ళేమిట్రా అలా తమాషాగా ఉన్నాయ్? ఒకటేమో ఎరుపురంగు, మరొకటేమో బ్లూరంగు-"

"నేనూ గమనించాన్లే ఇంకో తమాషా ఏమిటో చూశావా. అచ్చం ఇదే రంగులుగల మరో మేజోళ్ళజత ఇంటిదగ్గరుంది...."

అందు కోసమని నేనో అమ్మాయిని ఎన్నుకున్నాను. ఉత్తినే ఆ అమ్మాయిని ఎన్నుకున్నాను తప్పితే పెద్దగా కారణ మేమీ లేదు. నాలుగ్‌రోజు మా మధ్య స్నేహం నడిచింది. ప్రేమ ప్రసక్తి తీసుకుని రాగానే ఆ అమ్మాయి- "సోదరభావంతో స్త్రీ పురుషులు స్నేహంగా ఉండడం సాధ్యపడుతుం దనుకున్నాను- నీ ఆదర్శాలు విని. ఈ రోజుతో మన పరిచయానికి స్వస్తి" అన్నది.

ఆమె అలా ఎందుకన్నదో నాకు తెలియదు, నేను లేనివాణ్ణి కాదు. చదువు కోనివాణ్ణికాను. మంచి పెర్సనాలిటీ, రచయిత్రుల నవలా నాయక లక్షణాలు చాలా వున్నాయి నాకు.

ఫినిషింగ్‌టచ్ లేకపోవడమే అందుకు కారణమా అనిపించినా- మనసు ఒప్పలేదు. నిజానికి నేనూ ఆ అమ్మాయిని ప్రేమించినట్లు లేదు. అందుకే నా మాటలు పేలవంగా ఉండి ఉంటాయి.

ప్రేమంటే అలాకాదు. నిజంగానే ఓ అమ్మాయిని చూడగానే మనసు చలించి ఆమెతో వెళ్ళిపోవాలి. తర్వాత నేను నామనసును వెతుక్కుంటూ ఆమెను అనుసరించాలి. మనసును వెనక్కు- తెచ్చుకోవడం కోసం నేను కృషి చేయాలి. ఆకృషితో నామనసుతోపాటు ఆమె మనసూ బయటకు వస్తుంది. ఆ రెండు మనసులూ ఒకటిగా మా యిరువురికీ మధ్యలో నిలుస్తాయి.

ఈ విధంగా లత నా మనసును ఆకర్షించింది.

అప్పటికి నేను ఎమ్మేపాస్సై ఓ బ్యాంకులో ఆఫీసరుగా ఉంటున్నాను. లత కాలేజీలో బీయస్సీ చదువుతున్నది. జూవాలజీ ఆమె సబ్జెక్టు.

నాకైనేను ప్రయత్నించి ఆమెను సాధించాలనుకున్నాను అందులో తప్పేమున్నది? నేనామెను మోసం చెయ్యబోవడం లేదు. పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను.

లత చాలా అందంగా ఉంటుంది. చూడగానే ఆకర్షిస్తుంది.

తొలిసారి చూసినపుడే నేనామెను సమీపించి పలకరించి మాట్లాడి ఆమె అందాన్ని అభినందించాను క్రమంగా మా స్నేహం బలపడింది. అయితే నేను ప్రేమగురించి ఆమెకు చెప్పలేదు గత అనుభవం గుర్తున్నది.

లత నన్ను ప్రేమిస్తున్నదనే అనుకోవాలి. నన్ను చూడగానే ఆమె ముఖంలో ఆనందం కన్పించేది. ఆమెనన్ను ఎల్లప్పుడూ పొగుడుతూ ఉండేది. సిగరెట్లు కాఫీ వగైరా అలవాట్లు లేని పురుషులంటే తనకెంతో అభిమానమని ఆమె చెప్పేది. ఆమెకూ అటువంటి అలవాట్లు లేవుట.


నేను నాగురించి చెప్పుకున్నాను. ప్రత్యక్షంగా చెప్పకపోయినా ఆమెను ప్రేమిస్తున్నట్టుపరోక్షంగా సూచించాను. ఆమె నాకుమాత్రం పరోక్షంగా ప్రేమ గురించి సూచించలేదు.

లత నాకు బాగాఅర్థమయింది. ప్రతి విషయాన్ని ఆమె చాలాలోతుగా ఆలోచిస్తుంది. మంచి దూరాలోచన ఉన్న మనిషి. పూర్వాపరాలు తెలుసకోకుండా ఏపనీ చేయదు. ఆమె నా విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినదంటే దానికి తిరుగుండదు. అందుకే ఆమె నిర్ణయం తెలుసుకునేందుకు భయపడుతున్నాను


అయితే నా భయం సరైదికాదు. ఒకరోజు ఆమె నా గదికి వచ్చింది. లత నా గదికి వచ్చిందంటే అది పెద్ద విశేషమే.

వయసులో ఉన్న ఆడపిల్ల ఒంటరిగా గదికివస్తే స్నేహంవిషయం మరిచి పోయి అసభ్యంగా ప్రవర్తించే పురుషులే ఎక్కువని ఆమె నాతో ఓసారి చెప్పింది. అందుకే నేనామెను నా గదికిఆహ్వానించుదామనుకునీ ఆపని చేయలేక పోయాను. ఇప్పుడు లతే స్వయంగా నా గదికి వచ్చింది. నన్ను పరీక్షించడానికా?

## చలి చలిగా ఉందిరా



పికాసోకి బాగా పేరురానిరోజుల్నాటి సంగతిది - చలి కాలంలో ఆయన తను వేసిన బొమ్మలతోనే చలిమంట వేసుకునేవాడు!




అందుకే అయుండాలి.

నేను గదిని నీట్‌గా సర్దుకున్నాను. లత నా అభిరుచిని మెచ్చుకున్నది నాలో నేను పొంగి పోయాను.

కాలక్షేపంకోసం ఏవో కబుర్లు కావాలి గదా! లత అడిగిన ఒకటి రెండు చిన్న ప్రశ్నలు ఆసరగా తీసుకుని నేను నా కుటుంబం గురించి చెప్పుకున్నాను. మా కుటుంబానికి మంచి చరిత్ర ఉన్నది.

లత అంతా కుతూహలంగా నే విన్నది.

నేను చెప్పడం అయినాక ఆమె "మీ తాతాగారి విశేషాలు వింటూంటే నాకాయన్ను చూడాలని అనిపిస్తు న్నది-" అన్నది.

"ఆయనిప్పుడు లేరు. కానీ ఫోటో ఉన్నది." అన్నాను.

నాకు ఫోటోల సేకరణ హాబీ. అందుకని మా ఫామిలీ ఆల్బం ఒకటి ఎప్పుడూ నా వద్ద ఉంటుంది.

లత ఆల్బం చూసింది. అందులో తాతగారే కాదు ఆయన అన్నదమ్ములు కూడా ఉన్నారు. నాన్నగారే కాదు- బాబాయిలు కూడా ఉన్నారు- అమ్మ ఉన్నది అమ్మమ్మ, తాతగారు కూడా ఉన్నారు.

సాధారణంగా ఫోటో ఆల్బం చూడ్డం చాలా మందికి విసుగ్గా ఉంటుంది. లత ముఖంలో అలాంటి విసుగేమీ నాకు కనబడలేదు బహుశా నామీద ప్రేమ ఆ విసుగుదలను కప్పేసి ఉండాలి, ఆమె చాలా కుతూహలంగా ఆ ఆల్బంను చూసినట్లు అభినయించింది.

అంతా అయ్యేక ఆమె- "మిమ్మల్ని పెళ్ళి చేసుకోబోయే అమ్మాయి చాలా అదృష్టవంతురాలు" అన్నది.

నా ప్రేమగురించి ఆమెకు చెప్ప డానికి అది చక్కని అవకాశం. అయితే ఫినిషింగ్ టచ్ గురించి నాకు భయంగా

ఉన్నది. ఆమెను వెళ్ళి పోనిచ్చాను తప్పితే ఇంకేమీ చెయ్యలేదు.

ఇప్పుడు లతను నేను నిజంగా ప్రేమిస్తున్నాను తెలివితక్కువతనంతో ఆమెను వదులుకోలేను. నేను మామయ్యను ఆశ్రయించదల్చాను.

ఒక్క ఉత్తరానికి మామయ్య ఊడిపడ్డాడు. విషయం విన్నాడు. నాకు అభయం ఇచ్చాడు. తన్ని పిలిచి సందుకు సన్మానించాడు. లతతో మాట్లాడి వచ్చాడు.

"ఆ అమ్మాయికి నేను అప్పచెప్పేశాను. రేపు నీతో ఆమె స్వయంగా మాట్లాడుతుందట." అన్నాడు మామయ్య.

రేపుకోసం చూశాను. వచ్చింది రేపుతో పాటు లత వచ్చింది.

"అయామ్ సారీ మధూ" అన్నదామె.

నేను నవ్వి "మీరు నాకు సారీ చెప్పకూడదు." అన్నాను

"వివాహం పట్ల నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. నా సబ్జక్టు జువాలజీ అని కూడా మీకు తెలుసు నా అదృష్టం కొద్దీ నేను అందమైన కుటుంబంలో అందంగా పుట్టాను. అందంగా పెరిగాను. తరతరాలుగా నావంశం అలాగే కొనసాగాలన్నది నా కోరిక. అందుకే అందంగా ఉన్న మీరు వచ్చారు అయితే తర తరాలుగా వంశం అందంగా, ఆరోగ్యంగా కొనసాగాలంటే మన ఇరువురికి అందమే చాలదు. అందుకే మీ గదికి వచ్చి మీ పూర్వీకు లందర్నీ ఆల్బంలో చూసేశాను వారందరూ కూడా మీకు లాగనే, మిమ్మల్ని మించేలాగునో ఉండడం నా అదృష్టం అనుకున్నాను. అప్పుడే మీకు మీగురించిన నా అభిప్రాయం చెప్పాను. మీరు స్వయంగా చెప్పక పోయినా మీ మామయ్యగారి ద్వారా నాకందించిన సందేశం విన్నాను, మీతో మాట్లాడాలని వచ్చాను." అన్నది లత,

"మాట్లాడండి" అన్నాను.

"ప్రసాద్‌గారు మీకు ఏవిధంగా మామయ్య?" అన్నదామె.

"ఆయన స్వయనా మా అమ్మకు తమ్ముడు...." అన్నాను.

"స్వయనా అన్నారు కదూ" రెట్టించిందామె,

"అవును...." అన్నాను.

"సారీ- మధూ ఈనాటినుంచీ మన స్నేహానికి స్వస్తి" అని వెళ్ళిపోయింది లత.

నేను మ్రాన్పడి పోయాను.

అప్పుడు నాకు గుర్తుకు వచ్చింది. ప్రసాద్ మామయ్యను చూడగా నేమనిషి కోతినుంచి పుట్టి ఉండవచ్చునని డార్విన్ గురించి తెలియని వారికి కూడా అనిపిస్తుంది.

నా ప్రేమ సందేశాన్ని ప్రసాద్ మామయ్య ద్వారా పంపి- నేను ఫినిషింగ్‌టచ్ చేతకాని వాడినని మరోసారి ఋజువు చేసుకున్నాను ★

జ్యోతి

ఆగష్టు ఐదవ తారీకున విడుదల




విప్లవనటుడు మాదాల రంగారావు తన సారథ్యంలోనవతరం పిక్చర్స్.... స్వరాజ్యం సమర్పిస్తున్నాడు.... ఆంధ్రదేశమంతటా విప్లవాభినందనలతో వస్తున్నది.

మినీ కథ

# “సాక్షి”

## పోలాప్రగడ జనార్దనరావు

నన్ను ఆ యింటికి తీసుకొచ్చేసరికి మాయింటాయన తలప్రాణం తోక్కొచ్చింది. ఆయన ఇంత గడ్డి కరిచినా తను అనుకున్నది సాధించానన్న తృప్తి కలిగింది. నా రాక తన కష్టార్జితం, ప్రయోజకత్వం అనేవాడు తప్ప తన లంచగొండితనం, కక్కుర్తి మూలాన మాత్రం అనుకుంటారనుకొనేవాడు కాదు. ఆఫీసుకి వెళ్ళినప్పుడు తప్ప మిగతా వేళల్లో నన్ను చూసుకొని మురిసిపోయే వాడు. యింటికొచ్చిన వాళ్ళందరికి నన్ను చూపెట్టి తను ఎంత కష్టపడి నన్ను పొందారో చెప్పుకునే వాడు.

నాకు మాత్రం అతన్ని చూస్తే ఒళ్లు మండి పోయేది. నా ఎదుట ఎన్నో ఘోరాలు జరుగుతూ వుండేవి. నేను మాత్రం బొమ్మలా నాపని నేను చేసుకుంటూ పోయేదాన్ని, అంతకంటె యింకేం చెయ్యడం చేతకాక.

ఆవేళ ఆదివారం, ప్రొద్దున్నుంది ఇల్లు సందడిగా ఉంది. మా యింటాయన నాన్నగారొచ్చారు వాళ్ళ వూరు నుంచి.

“అబ్బాయ్ ఎల్లాగో అల్లాగ చిన్నాడ్ని మీ ఆఫీసులో పెట్టి పుణ్యం కట్టుకోరా. వాడు ఎందుకూ కాకుండా పోతున్నాడని బాధతో ఏ అఘాయిత్యం చేస్తాడో అని భయంగా వుందిరా.”

“నాన్నా మా ఆఫీసు లంచాల పుట్టిల్లు.... మరి.... మరి”

“నా ప్రావిడెంటు ఫండు బాపతు డబ్బు అప్పులకు పోను యింక రెండు వేలే మిగిలాయిరా. అంతకంటే నేనేం యిచ్చుకోగలను.”

నా కళ్ళముందు జరుగుతున్న ఘోరానికి గుండె టకటక కొట్టుకోవడం తప్పితే పాపం ఆ ముసలాయనకి ఏమాత్రంసాయం చెయ్యలేకపోయాను.

ఆ తరువాత యింటిల్లిపాదిని అత్తారింటికి పంపి యింట్లోనే బుడ్లతో-గుడ్లతో, గుడ్డల్లేని గువ్వతో రిక్రూట్మెంటు ఆఫీసర్ని తృప్తి పరచి రెండు కన్నీటిబొట్ల నటనలో తమ్ముడికి డైయిలీ వేజస్ ఉద్యోగం, తండ్రిదగ్గర నుంచి రెండువేలూ సంపాదించాడు మా భ్రష్టుడు.

ఆరోజు నా గుండె ఆగినంత పనై

యింది. కాళ్ళూ చేతులూ అడ్డం మానేసాయి. "ఎంత ఘోరం చూసాయి నాకళ్లు" అన్న షాకుతో- నా మానాన నన్ను వదిలేస్తే మా యింటాయనకి తృప్తి ఎక్కడిది. మళ్ళీ నేను సరిగ్గా పని చేసేదాక నన్ను నానా యిబ్బంది పెట్టారు. గుడ్డిలో మెల్ల అన్న తృప్తిగా సినిమాకెళ్ళే పెద్దలకి, స్కూలు కెళ్ళే పిల్లలకి హడావిడి పడుతున్న అయిన వాళ్ళందరికి సాయ పడుతున్నాననే ఆనందం వుండేది.

చెప్పుకుంటూ పోతూ వుంటే మా యింటాయనలీలలు అనేకం ఈపాటికే ఆయనంటే ఏమిటో మీ అందరికి అర్థ మయ్యే వుంటుంది. ఏం చేస్తాం ఒక్కొక్క పుట్టుక అట్లాంటిది. నా అన్నదమ్ములు, అప్పచెళ్ళెలు పుణ్య పురుషులతో వుంటే నాకీ ఖర్మ పట్టింది. మా ముత్తాతగారు గాంధీగార్ని అన్ని వేళలా అంటి పెట్టుకొని వుండేవారట, గాంధీగారు భౌతికంగా లేకపోయినా మా ముత్తాతగార్ని మాత్రం గాంధీగారి మిత్రుడిగా ప్రజలందరూ గుర్తించి ఈనాటికి గౌరవిస్తున్నారు. పుడితే అల్లాంటి పుట్టుక పుట్టాలి.

నేను ఒకేలా వుంటే కధే లేదు.


ఆరోజు మా ఇంటాయన్ని ఆఫీసు అంబులెన్సులో తీసుకొచ్చారు. హాల్లో చాపమీద పడుకోబెట్టారు. మూతివంకర పోయింది. ఒక కాలూ, చెయ్యీ జీవం లేక వేళ్ళాడు తున్నాయి. రాత్రికి బంధు జనం ఒక్కొక్కరేవచ్చారు. ఎక్కడో వున్న కొడుకు కూడా బోల్డు డబ్బు ప్రయాణానికి పోసానని ఏడుస్తూ వచ్చాడు. నోట్లో తులసి తీర్థం పోసే టైమ్ అయ్యింది.

"బాబూ యిన్నాళ్ళూ అన్యాయంగా ఎంతో సంపాదించాను అంతా నీ గురించే.... అవేవీ నా కూడా రావడం లేదు. శవం కూడా భార్య గుమ్మం వరకు వస్తుందట బంధువులు వూరి వరకు వస్తార్ట. మిత్రులు స్మశానం వరకు వస్తారట మనిషి మంచితనం మాత్రం జీవితో వస్తుందట. నేను మాత్రం ఒంటరిగా వెళుతున్నా. నువ్వు మాత్రం నాలా బతుక్కు. అదిగో ఆ టి. వి. ఆ ఫ్రిజ్, ఆ సోఫాసెట్టు, చివరకు నన్ను పడుకో పెట్టిన చాప అన్నీ నాకు లంచంగా వచ్చినవే. వీటిని తగలెయ్.... అదిగో.... అదిగో దాన్ని మాత్రం" అంటూ నాకేసి చూపించి నోటమ్మట నురగలు కక్కుతూ తనవి అనుకున్న వన్నిటినీ తన్నేసి జీవి అనంత వాయువుల్లో కలిసి పోయింది

అందరూ నాకేసి చూడ్డం మొదలు పెట్టారు.

ఉద్యోగంలో వుండగా కొన్ని బిల్లులు పాస్ చేసినందుకు బహుమతి పేరుతో లంచంగా వచ్చిన నేను మాత్రం గోడకి అతుక్కు పోయి "టిక్కు టిక్కు" మంటూ "నేను ఎవరి సొత్తు ఎవరి సొంతం కాదు, యింక శవాన్ని లేపే వేళయింది" అన్నట్టుగా నాకాలూ చెయ్యీ కదిపి "టంగ్' మని నోరు మెదిపాను. ★

# ఆ అనుభవం కావాలి!



వి. మోహన్ కుమార్

"మైనర్ ఇంజ్యూరీ- మీరు ఇంటికి వెళ్ళొచ్చు డిశ్చార్జ్ చెయ్యమంటే చేస్తాము" అన్నాడు డ్యూటీలో ఉన్న డాక్టర్.

"ఏమంటావు" అన్నట్టు చూశాడు డ్రైవర్

డిశ్చార్జ్ అంటే మళ్ళీ రోడ్డున పడాలి. గట్టి దెబ్బలు తగిలినా బాగుంను అయిదు రోజులు ఆస్పత్రిలో ఉండేవాడు. ఎక్కడ ఉండాలి, ఏం తినాలి అన్న బాధ ఉండేదికాదు.

## జరిగినకథ

ప్రకాష్ తిన్నగా "ప్రేమాలయం" కి చేరుకున్నాడు. ఆశ్చర్యంతో అక్కడ విద్యాబోధన, పఠనా కార్యక్రమం గమనించాడు. కెమిష్ట్రీలాటి ప్రేమిష్ట్రీలో సంయోగ, వియోగాలు, ప్రేమస్థానభ్రంశం, ద్వంద్వనియోగాలు, మగళ్ళని ఆడవాళ్ల ఆకర్షించే ఊహాకారణాల పట్టిక దాని తాలుకు నిజజీవిత అనుభవ సారాలు, ప్రేమవిషయంలో అమ్మాయిలపట్ల బెట్టుచేయుట....ఇలాఎన్నో పరబ్రహ్మ బోధలు. విన్నాడు విద్యార్థులతోబాటు. శ్రీకాంత్ కోసం వచ్చిన ప్రశాంత్‌కి నిరాశ.... ఉత్తర క్షణం కారు ప్రమాదం నుంచి సరాసరి హాస్పటల్‌కి సరఫరా అయ్యాడు శరీరావయవాలతోబాటు జేబులో డబ్బులూ క్షేమమే.

"మీ ఇంటి దగ్గర వదిలేస్తాను, నెప్పిలేకపోతే డిశ్చార్జ్ అయిపోండి" అన్నాడతను.

కాదు కూడదని ఉంటానంటే అతను వెళ్ళిపోతాడు. ఆస్పత్రి ఫీజు ఎవరు కడ్తారు? అని తలచుకోగానే ప్రశాంత్ కూర్చుని 'సరే' అన్నాడు.

అతన్ని డిశ్చార్జ్ చేశార. ఆస్పత్రి బయటికి వచ్చాడు.

"ఎక్కడికి వెడదాం?" అన్నాడు డ్రైవర్.

ప్రశాంత్‌కి ఏం చెప్పాలో తెలియడం లేదు. "మీతో మాట్లాడాలి నా పేరు ప్రశాంత్.... మీపేరు" "భాస్కర్" .... అన్నాడతను.

ప్రశాంత్ అతనికి తన సంగతి పూర్తిగా చెప్పాడు. "కొన్ని గంటల క్రితం నేను దిక్కులేని వాణ్ణని అయిదు రోజులు పాటు ఈ నగరంలో ఏ చెట్టు కిందో, రైల్వే స్టేషన్లోనో గడపాల్సి వస్తుందనీ భయపడ్డాను. బహుశా మీతో పరిచయం కలిగించడానికే భగవంతుడు నన్నీ ప్రమాదానికి గురి చేసాడేమో అనిపిస్తోంది."

"మీకు వేరే ఏర్పాటు జరిగేవరకు నా దగ్గర ఉండరు గాని" అన్నాడు భాస్కర్.

ప్రశాంత్ మాట్లాడలేదు. మౌనంగా కారెక్కాడు.

"మీరేం చదువు కున్నారు" కారు నడుపుతూ అడిగాడు భాస్కర్.

"బి. కాం"

"చదువు కాక ఇంకేమన్నా వృత్తిలో ప్రవేశం ఉందా"

"కారు నడప గలను. లైసెన్స్ ఉంది. ఎందుకో తెలియదు గాని స్నేహితుడి దగ్గర అది నేర్చుకున్నాను. ఇంతకు మించి ఏదీ రాదు.

భాస్కర్ చటుక్కున ప్రశాంత్ ముఖంలోకి చూశాడు. కాసేపు ఆగి "తాత్కాలికంగా డ్రైవర్‌గా పని చెయ్యగలరా" అని అడిగాడు.

"తాత్కాలికంగా ఎందుకు-అవసరమైతే పర్మనెంట్‌గా చేస్తాను, విమానం నడిపే పైలట్, రైలు నడిపే ఇంజన్ డ్రైవర్, కారు డ్రైవర్, రిక్షా తొక్కేవాడు, జట్కా తోలేవాడు- సమాజంలో వీళ్ళకి వేర్వేరు స్థానాలున్నా అందరూ చేసేది ఒక్కటే. వాహనాన్ని నడపడం, ఆ వాహనం ఖరీదు బట్టి వాళ్ల స్థాయి ఉంటుంది,"

"సరె నేను మాట్లాడి చెప్తాను" అన్నాడు భాస్కర్. కారు అతని గది చేరుకుంది.

"మీరు గదిలో ఉండండి, నేను కారుని మా యజమానికి అప్పగించి వస్తాను" భాస్కర్ గది తలుపు తెరిచాడు.

## 13

సాయంత్రం ఆరున్నర.

పరబ్రహ్మం రివాల్వింగ్ ఛైర్లో గిర్రున తిరిగాడు.

"నువ్వు ఆ అమ్మాయిని ప్రేమించావా లేక ప్రేమించానని అనుకుంటున్నావా" సూటిగా ప్రకాష్ కళ్లలోకి చూస్తూ అడిగాడు.

ఎదురుగా కూర్చున్న ప్రకాష్ ఖంగు తిన్నాడు. ఆ ప్రశ్నకి అతను ఊహించలేదు.

"ఈ రెంటికి తేడా నాకు తెలియదు. ఆ అమ్మాయంటే నాకు ఆకర్షణ"

"నీకు ఆ అమ్మాయి పేరు తెలియదు. ఆమె ఎవరో ఎలాంటిదో అంతకంటే తెలియదు. మరి ఏం చూసి ఆకర్షణ"

ప్రకాష్ మాట్లాడలేదు.

పరబ్రహ్మం ఆలోచనలో పడ్డాడు. ప్రకాష్ మౌనంగా ఓ కాగితం తీసుకున్నాడు. జేబులోంచి పెన్సిల్ తీసి ఆ కాగితం మీద గియ్యసాగాడు.

"ఏమిటి గీస్తున్నావు" అయిదు నిముషాల తర్వాత పరబ్రహ్మం అడిగాడు.

ప్రకాష్ చూపించాడు.

దాన్ని చూసిన పరబ్రహ్మం పెదవుల మీద చిరునవ్వు మెరిసింది.

"షి ఈజ్ రియల్లీ బ్యూటిఫుల్" అన్నాడు పరబ్రహ్మం మెచ్చుకోలుగా.

ప్రకాష్ కళ్లు మెరిసాయి.

'బెస్టాఫ్ లక్' అన్నాడు పరబ్రహ్మం

"థ్యాంక్స్- మీరు రేపు ఆర్ట్ ఎగ్జిబిషన్‌కి వస్తున్నట్టేకదా"

"ఓ. కె."

ప్రకాష్ వెళ్ళిపోయాడు.

"గుడ్, కథ అనుకున్నట్టు తిరగడమే కాదు. అనుకున్నదానికన్నా వేగంగా తిరుగుతోంది." పరబ్రహ్మం సంతృప్తి పడ్డాడు. అతని టేబిల్ మీద ప్రకాష్ గీసిన స్వప్న బొమ్మ రెపరెప లాడుతోంది.

o o o o

కళాభారతి హాల్

తెల్లటి లాల్చీ పైజామా వేసుకున్న ప్రకాష్, ఆ హాల్లో ఉత్సాహంగా తిరుగుతున్నాడు. అక్కడి చిత్రాలూ, వాటి ప్రదర్శన ఆకర్షణీయంగా అనిపించాయి. అన్నింటిలోకి అతనికి నచ్చింది ఆఖరి చిత్రం-దాన్ని కన్నార్పకుండా చూసాడు. ఆమె వచ్చి తన చిత్రాన్ని చూసుకుంటే ఎంత బాగుంటుంది!

పరబ్రహ్మం వచ్చాడు.

# ఎందుకీ బాధలు

ఈ లోకంలో బాధలు, కష్టాలు కన్నీళ్ళు లేనివారెంతమంది యున్నారు, ఎప్పుడూ ఎండకాసే ప్రదేశాలు కొంతకాలానికి ఏడారిగా మారుతాయి అని అరబ్ సామెత ఒకటి వుంది. కలిమి లేములు కష్టసుఖాలు జీవితంలో ఒకభాగం కాదా? మనము ఒకటి కావాలని అనుకున్నప్పుడు దానివెంట మరొకటి వెంబడిస్తుంది. చీకటి లేక దినం సంపూర్తికాదు, అలాగే చింతలులేక జీవితంకూడా సంపూర్తికాదు.

ఎటు దిరిగి దేవుని బిడ్డలకు ఆ దేవుడు బాధలలో ఆదరణను అనుగ్రహిస్తాడు కాబట్టి ఆ బాధలు వారికి బాధలుగా కన్పించవు.

ఒక వైద్యుడు పరధ్యానంలో ఒక స్త్రీ కళ్ళు కడుగుతూ కళ్ళుకడిగే ద్రావకమనుకొని ఏదో ఆసిడ్ ను పోశాడు. దానితో ఆ స్త్రీ శాశ్వతంగా తన దృష్టిని కోల్పోయింది. కాని ఆమె అలా ఏడుస్తూ జీవితమంతా గడపలేదు. క్రీస్తు ప్రభువును గురించి తెల్సుకొని ఇలా పలికింది. I Know I have to see things in my blindnes that I could never have seen if I had retained The use of my eyes" అంటే నా బాహ్య నేత్రాలతో చూడలేని సంగతులను నా గుడ్డి తనములో చూడగలగుతున్నాను" అని పలికింది. నిజమే ఈ లోకం పట్ల మన బాహ్యనేత్రములు మూయబడితేనేగాని మన ఆత్మనేత్రములు తెరువబడవు క్రీస్తుప్రభువు అందించే ఆదరణ మన జీవితంలోని విషాదపు బండలను ఆత్మవిజయపు సోపానములుగా మార్చబడును.

వేదనలను బాధలను తప్పించుకొని మీకు చింత లేని జీవితాలను ఎలా జీవించాలో నేర్పుటకు ఈ లోకమునకు రాలేదు. జీవితంలో ఏది సంభవించినా ఒక రీతిగా ఎదుర్కొని ఆయనమీద నమ్మకముతో నిబ్బరముగా జీవించుటకు ఆయన ఈ లోకమునకు వచ్చాడు. లోకములో మీకు శ్రమ కల్గును. మీరు ధైర్యముగా వుండండి. నేను లోకమును జయించియున్నాను అని పలికిన క్రీస్తు గురించి తెలుసుకున్నారా?

| ఉచితం ! | ఉచితం ! |
|---|---|
| కరుణామయుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర ఆయన, కమనీయ బోధలు తెలియ జేసే అందమైన పుస్తకం ఉచితంగా పొంద దలచుకుంటే మీ చిరునామా ఈరోజే మాకు వ్రాయండి. | డా॥ ఎస్ జాన్ డేవిడ్, పోస్టుబాక్సు 14, చిలకలూ పేట గుంటూరుజిల్లా |

తన చిత్రాన్ని పరబ్రహ్మానికి ఉత్సాహంగా చూపించాడు ప్రకాష్.

"గుడ్ చాలా బాగున్నాయి. ఈ ప్రదర్శనతో నువ్వు టాప్ ఆర్టిస్టుల్లో చేరిపోతావు" మెచ్చుకోలుగా అన్నాడు.

అతని కళ్లు ఆహాల్లో ఉన్న ఆఖరి చిత్రం మీద నిలిచాయి.

"ఏమిటి దీన్ని ప్రదర్శనలో పెట్టాలా" అడిగాడు పరబ్రహ్మం

ప్రకాష్ నవ్వాడు.

"ఈ బొమ్మని ఇక్కణ్నుంచి తీసెయ్" అన్నాడు పరబ్రహ్మం సీరియస్‌గా.

"ఎందుకు, నా అదృష్టం కొద్దీ ఆ అమ్మాయి ఈ ప్రదర్శనకి వచ్చి చూస్తుందని నా ఆశ"

"ఒకవేళ అలా జరిగితే అంతకన్నా దురదృష్టం ఇంకోటి ఉండదు"

"ఎందుకు"

"ఏ అమ్మాయి తన చిత్రాన్ని నలుగురిలో ప్రదర్శించుకోవాలని అనుకోదు. తన చిత్రం తను ప్రేమించేవాడి మదిలో పదిలంగా ఉండాలని, తన సౌందర్యం అతనికి మాత్రమే పరిమితం కావాలని కోరుకుంటుంది"

ఆమాట వినగానే అతనికి ఏదో స్ఫురించింది. తన తొందరపాటు అర్థమయింది. పరబ్రహ్మానికి మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకుని ఆ చిత్రాన్ని అక్కణ్ణుంచి తీసేసాడు.

o o o o o

"స్వప్నా రెడీయా" ఆనందరావు అడిగాడు

"ఒకె డాడీ" స్వప్న బయల్దేరింది.

పసుపురంగు చీరె, దానికి మాచింగ్ జాకెట్‌తో మెరుస్తున్న ఆమెనుచూసి ముగ్ధుడయ్యాడు. గుమ్మం దాటబోతూండగా ఫోన్ మోగింది.

"నేను మాట్లాడి వస్తాను. నువ్వు కార్లో కూర్చో" ఆనందరావు ఫోన్ అందుకున్నాడు.

"సారీ స్వప్నా నేను అర్జంటుగా ఫాక్టరీకి వెళ్ళాలి. నిన్ను కళాభారతి దగ్గర డ్రాప్ చేసి నేను ఫాక్టరీకి వెడతాను. నిన్ను అక్కడ డ్రాప్ చేసాక కారు తిరిగి కళాభారతి దగ్గరకి వస్తుంది"

"ఇదేమిటి డాడీ- నేను రాను" అంది స్వప్న కోపంగా.

"ఇటాల్‌స్రైట్ బేబీ టేకిట్ ఈజీ పోదాంపద" ఆనందరావు ఆమెను తీసుకెళ్ళి కారులో కూర్చోపెట్టాడు.

# క్యాన్సరు విముక్తి

నాపేరు కుట్టేటి సంజమ్మ. వయస్సు 41 సం. రములు సంతానం ఇద్దరు మగ పిల్లలు. 1977 వ సంవత్సరమున నాకడుపులో నొప్పి ప్రారంభమైనది. మైసూరులో డాక్టర్లకు చూపించగా గర్భ కోశ వ్యాధి అని ఆపరేషన్ చేసినారు, తరువాత కొద్దిరోజులకు



నాకడుపులో మళ్లీ నొప్పిరాగా డాక్టర్లు నన్ను పరీక్ష చేసి, కాన్సర్ ఆస్పత్రికి పంపిరి. అక్కడ నన్ను పరీక్ష చేసి గర్భ కోశ క్యాన్సర్ అని 14 సార్లు కరెంటు చికిత్సచేసిరి. అయినా వ్యాధి తగ్గలేదు. ఒకరోజు వార్తా పత్రికలో బాబూరావుగారి ఆయుర్వేద చికిత్స వలన క్యాన్సరు నయమయినట్లు ఒక రోగి ప్రకటించిన ప్రకటన చూసి, నేను చిక్కడపల్లిలోని డాక్టర్ బాబూరావు గారిని సంప్రదించి 12 వారములు మందు వాడగా నాకు ఉన్నబాధలన్నీ పూర్తిగా తగ్గినవి. తర్వాత నేను మళ్లీ క్యాన్సరు డాక్టర్ చే పరీక్ష చేయించగా నాకు క్యాన్సరు లేనట్లు నిర్ధారించిరి. ఇప్పుడు నా పిల్లలతో మరియు నా భర్తతో హాయిగా కాలము గడుపుచున్నాను. ఇటువంటి భయంకరమైన రోగమునుండి డాక్టర్ బాబూరావుగారు రక్షించినందుకు నేను ఆయనకు ఎంతో ఋణపడి వున్నాను.

ఇట్లు, కుట్టేటి సంజమ్మ,
C/o ఫాన్సీ పూవయ్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
సెంట్ మార్క్స్ రోడ్ బ్రాంచి, బెంగుళూరు-1.

| డాక్టరు చిరునామా | ఫోన్ నంబరు | సంప్రదింపురోజులు |
|---|---|---|
| డా. ఎం. బాబూరావు. క్యాన్సర్ ఇన్ఫర్మరీ 1-1-271/3,, చిక్కడపల్లి, హైదరాబాద్ 20 | 64735 | ప్రతి గురువారం అండ్ శుక్రవారం |
| C/o హోటల్ సుధాశ్, ఉస్మాన్ రోడ్, టి. నగర్, మద్రాసు-17. | 445164 | ప్రతి శనివారం |
| C/o హోటల్ బృందావన్, ఎం. జి. రోడ్. బెంగుళూరు,-1. | 53271 | ప్రతి ఆదివారం |

"ఇదేమంత ముఖ్యం- నువ్వొరమ్మన్నావని వస్తున్నాను. నువ్వు రాకపోతే నేనెందుకు-టైం వేస్టు"

"నాకా కుర్రాడు బాగా తెలుసు. మా కంపెనీలో పనిచేస్తున్నాడు. నాకు కుదరకపోయినా నా రిప్రజంటేటివ్‌గా నువ్వు చూసి ఎలావుందో చెప్పు"

స్వప్నమూర్తి ముదుముకు కూచోవడంతో తను చేస్తున్నది సరేనా లేకపోతే బెడిసి కొడుతుందా అనిపించింది ఆనందరావుకి

కళాభారతి దగ్గర ఆమెని డ్రాప్ చేసి కారు వెళ్ళిపోయింది.

ఆ హాల్లోకి బెరుకుగా అడుగుపెట్టింది స్వప్న.

ఆమెను చూసిన ప్రకాష్ గుండె వేగంగా కొట్టుకుంది. అతను త్వర త్వరగా గేటుదగ్గరకు వచ్చి రండి, నాపేరు ప్రకాష్" అన్నాడు

ఆమె చిరునవ్వుతో అతని వైపు చూసింది. అతన్ని ఎక్కడో చూసి నట్టుంది.

అతను ఆమెను వెంటపెట్టుకుని చూపించసాగాడు. ఆహాల్లో వున్నవాళ్లు తమవైపు చూడడంతో "నేను చూస్తానెండి" అంది స్వప్న.

అతను దాంట్లో భావాన్ని గ్రహించి "సరె" అన్నాడు.

"అంకుల్ నాబొమ్మవెయ్యరా" ఓ పదేళ్ళ కుర్రాడు అడిగాడు.

ప్రకాష్ అంతవరకు తలుపు దగ్గర కుర్చీలో కూర్చుని ఎగ్జిబిషన్‌కివచ్చిన విజిటర్స్‌లో సరదా ఉన్నవాళ్ళకి, వాళ్ళ బొమ్మని ఐదునిముషాల్లో వేసి ఇస్తు న్నాడు. వచ్చిన వాళ్ళలో పిల్లలు, మగవాళ్లు అందరూ- ఆడవాళ్లలో కొందరు బొమ్మలు వేయించుకుంటున్నారు.


"సరె" ప్రకాష్ తన సీట్లో కూర్చుని ఆ కుర్రాడికి బొమ్మ గీసిచ్చాడు.

"థాంక్స్ అంకుల్" ఆనందంతో గెంతుతూ ఆ బొమ్మని తీసుకెళ్ళి వాళ్ళ అమ్మకి చూపించాడు.

స్వప్న హాల్లో బొమ్మల్ని చూస్తోంది.

ఆమె ఊహించిన దానికన్నా బాగుండడంతో ఆసక్తిగా చూస్తోంది. నాన్న "మా కంపెనీలో పనిచేసే కుర్రాడి ఆర్ట్ ఎగ్జిబిషన్ ఉంది." అనిచెప్తే ఇదేదో మొహమాటం కేసు, సుత్తి వ్యవహారం అనుకుంది. కాని తీరాచూస్తే ఇది నిజంగా మంచి ప్రదర్శన అని చెప్పవచ్చు- బొమ్మల్లో చాలావాటిలో కొత్తదనం, నైపుణ్యం కనిపిస్తోంది.

అలా చూస్తున్న స్వప్న కాళ్లదగ్గర చీర ఎవరో లాగడంతో ఉలిక్కిపడి పక్కకు చూసింది.


కృష్ణంరాజు సమర్పించు
రాధాకృష్ణా మూవీస్
కోటికొక్కడు
నిర్మాత: జి. సత్యనారాయణరాజు
దర్శకత్వం: కొమ్మినేని
అన్నపూర్ణ

ఓ రెండేళ్ల పాప నవ్వుతూ ఆమె ముఖంలోకి చూసింది.

ఆపాపని చూడగానే ముచ్చటపడి ఎత్తుకుంది స్వప్న

"ఏయ్ నప్పు ఇలారా. దానికసలు కొత్తలేదండి" పాపవాళ్ళ అమ్మ కాబోలు వచ్చి స్వప్న దగ్గర్నుంచి పాపను తీసుకోబోయింది.

"పర్వాలేదులెండి. నాకు పిల్లలంటే సరదా. పాపా నీపేరేమిటి"

"దీప".... వాళ్ల మాట్లాడుకుంటున్నారు.

ఆదెస చూస్తున్న ప్రకాష్ స్వప్నని, స్వప్నచేతిలో ఉన్న పాపని చిత్రించడం మొదలెట్టాడు. వాళ్ళ సంభాషణ అయిపోయే లోపుగా చిత్రం పూర్తయింది.

"వస్తా" ఆవిడ పాపని తీసుకుని వెళ్ళిపోయింది

ప్రదర్శన చూసిన స్వప్న విజిటర్స్ బుక్‌లో తన అభిప్రాయం వ్రాసింది.

"థాంక్స్" అన్నాడు దాన్ని చదివిన ప్రకాష్.

"మీకో చిన్న కాంప్లిమెంట్"

"ఏమిటి" అన్నట్టు చూసిందామె.

"ఒక్కక్షణం కాంప్లిమెంట్ మీద నేనూ కామెంట్ రాసిస్తాను" అని ఆమె బొమ్మగీసిన కాగితంమీద "మీ జీవితం మధుర స్వప్నంగా సాగిపోవాలి. ప్రకాష్" అని చక చక రాసి ఆ బొమ్మను ఆమెకి ఇచ్చాడు.

దాన్ని చూసిన స్వప్న ముఖం దివిటీలా వెలిగింది.

"ఇది ఎప్పుడు వేశారు" సంభ్రమంగా అడిగింది.

"ఇందాక మీరు మాట్లాడు కుంటున్నారు. ఆ అందమైన దృశ్యాన్ని కాగితం మీద పెట్టాలనిపించింది. పెట్టాను"

"థాంక్స్ దీన్ని నేను పదిలంగా దాచుకుంటాను" అంది స్వప్న.

"నేను థాంక్స్ చెప్పాలి. ఆర్టిస్టు దొరకడం తేలికే. కాని ఆర్టిస్టుకి ఇన్‌స్పిరేషన్ దొరకడం కష్టం" అన్నాడు ప్రకాష్

ఆమె నవ్వుతూ వెళ్ళిపోయింది.

కారులో ప్రయాణం చేస్తున్నప్పుడూ, ఇంటిదగ్గరా ఆ బొమ్మని పదే పదే చూసుకుంది స్వప్న

తను, తను చేతుల్లో ముద్దులు మూటకట్టే పాప.

ప్రతి కన్నెపిల్లా బొమ్మంటే ఇష్టపడుతుంది.

కారణం. అది మధుర స్వప్నాలకి ఆధారం.

తనకే అలాంటి పాప ఉంటే....

స్వప్న ఊహలు విహంగాలయ్యాయి.

o o o o o

రాత్రి ఆనందరావు ఇంటికి చేరేసరికి బట్టలుకూడా మార్చుకోకుండా నిద్రపోతోంది స్వప్న. ఆమె దిండుకింద రెపరెపలాడుతున్న కాగితాన్ని చూసాడు ఆనందరావు.

స్వప్న, ఆమెచేతిలో చిన్నారిపాప— "మీ జీవితం మధుర స్వప్నంగా ఉండాలి. ప్రకాష్" అన్న వాక్యం కనిపించాయి. ఆబొమ్మనీ ఆ వాక్యాన్నీ పదే పదే చూస్తూ నిద్రలోకి జారివుండాలి.

దాన్ని అంత పదిలంగా దాచుకుని, అన్నిమార్లు చూసుకుందంటే ఆమెలో ప్రేమ అంకురించిందా?

అంటే తను, పరబ్రహ్మం తీసుకున్న ఛాన్స్ ఫలించిందా. ఆనందరావు సందిగ్ధంలో పడ్డాడు.

తనకూతురు ప్రేమలో పడాలన్న నిబంధన లేదు, అయితే ఆమె అలా కోరుకుంటోంది కాబట్టి తను దానికి దోహదం చేద్దామనుకుంటున్నాడు అంతే.

ఈరోజు వరకు తను పజిల్, సస్పెన్స్, మాత్రమే అనుభవించాడు. ఆమె గనక ప్రేమలో పడితే భయం, బాధ్యత మొదలవుతాయి.

---

గదిలో అలికిడవడంతో లేచింది స్వప్న.

"భోంచేసావా" అడిగాడు ఆనందరావు.

"లేదు నీకోసం ఎదురు చూస్తున్నాను. నిద్ర పట్టేసింది"

"బట్టలు మార్చుకునిరా" ఆనందరావు మెట్లుదిగి తన గదిలోకి వెళ్ళిపోయాడు.

స్వప్న ఒళ్ళు విరుచుకుంది..

దిండుకింద ఉన్న కాగితం కనిపించింది. ఆమె గుండె గుభేల్మంది తను దాన్ని అదేపనిగా చూస్తూ నిద్రలోకి జారిపోయింది. 'కొంపతీసి నాన్న దీన్ని చూసాడా' అన్న అనుమానం వచ్చింది. దాన్ని బీరువాలో దాచి బట్టలు మార్చుకుని కిందకి దిగింది. నాన్న ముఖంలోకి సూటిగా చూడాలంటే జంకుగా అనిపించింది, డైనింగ్ టేబుల్ దగ్గర ఎదురెదురుగా కూర్చున్నా ఎవరి ఆలోచనల్లో వాళ్ళు తలమునకలవుతూ భోంచేశారు.

## 14

"సార్ ఇతనికి డ్రైవింగ్ తెలుసుట, లైసెన్సు ఉంది. నేను స్వయంగా టెస్ట్ చేసాను. మీరు ఉద్యోగం ఇస్తే అతనికి ఎంతో సాయం చేసినట్టవుతుంది" ప్రశాంత్‌ని పరిచయం చేసాడు భాస్కర్

"ఏమయ్యా బి, కాం. పాసయ్యానంటున్నావు ఈ ఉద్యోగం చేస్తావా"

"సార్ నాక్కావలసింది ఉద్యోగం అది ఏదైనా పర్వాలేదు."

"అదెలా, నీకు అభిరుచి వున్న నీకు నచ్చిన వుద్యోగంలో చేరాలి కాని దేంట్లో పడితే దాంట్లో చేరితే ఎలా"

"సార్ బిచ్చగాడు నాకు ఫలానాది కావాలి అని ఎన్నుకోలేడు. దొరికింది తీసుకోవాలి. నేను ఈ ఉద్యోగం చేయగలనన్న నమ్మకం నాకుంది. చేసినంత కాలం సిన్సియర్‌గా చేస్తాను. ఒకవేళ వదిలేస్తే నోటీసు ఇచ్చి మరొకరు కుదిరాకానే నేను వదిలేస్తాను " అన్నాడు ప్రశాంత్.

"సరె ఈరోజునుంచి చేరగలవా" అడిగాడు ఆనందరావు

"సంతోషంగా."

"ఓ. కె. భాస్కర్ నువ్వు ఇంటి బండికి మారి ఆఫీసు బండీ ఇతనికి ఇయ్యి. కొంతకాలం తర్వాత చూద్దాం."

వెంటనే ఉద్యోగం వచ్చినందుకు ప్రశాంత్ తనకు తెలిసిన దేవుళ్ళందర్నీ పేరుపేరునా గుర్తుతెచ్చుకుని దణ్ణం పెట్టాడు.

జీవితం ప్రమాదాల పరంపర.

ఒక యాక్సిడెంట్ జీవితాన్ని ఛిన్నాభిన్నం చేస్తే మరో యాక్సిడెంట్ కొత్త జీవితాన్ని ప్రసాదించింది.

ఇకముందు ఎలాంటి యాక్సిడెంట్ జరగబోతోంది?

## 15

స్వప్న ప్రకాష్‌ని కళా భారతి దగ్గర చూసి నాలుగు నెలలయింది.

కార్లో వెళుతున్న ఆనందరావు ఆ దృశ్యాన్ని చూసి ఉలిక్కిపడ్డాడు.

'కారుఆపు' అన్నాడు.

కీచుమన్న శబ్దంతో ఆగింది కారు.

స్వప్న ప్రకాష్ చెట్టపట్టాలేసుకుని నడుస్తున్నారు. ప్రకాష్ ఏదో చెపుతున్నాడు. స్వప్న నవ్వుతోంది.

"ఏమిటా నవ్వు. ఇది రోడ్డు. కాస్త నవ్వాపి గబగబా నడు" అంటూ స్వప్న చెయ్యి పట్టుకున్నాడు ప్రకాష్.

"ఇంక నవ్వించద్దు బాబూ" అంటూ వాదిస్తోంది స్వప్న.

అది చూసిన ఆనందరావు గుండె వేగంగా కొట్టుకుంది.

అలా తుళ్లుతున్న స్వప్నని చూసిన అతని మనసు సంతోషించింది.

అయితే సంతోషంతోపాటు గుండెలో ఎక్కడో కలుక్కుమన్నట్టుగా అనిపించింది.

లక్ష్యం చేరువవుతున్నకొద్దీ, ఇంతదూరం వచ్చామన్న సంతోషంతోపాటు

ఇంతవరకు వచ్చాక ఎక్కడ తప్పటడుగు వేస్తామో అన్న భయంతో కలిగే టెన్షన్ అది.

ఓ క్షణం ఆగి "కారు వేగంగా పోనీ" అన్నాడు

కారు స్టార్ట్ చేసిన ప్రశాంత్ అనుకోకుండా వాళ్ళని చూసాడు. తలవని తలంపుగా స్వప్న కనిపించటంతో స్వప్నా అని గట్టిగా అరవాలనిపించింది. అయితే సభ్యత అతన్ని కట్టిపడేసింది. ఆమెపక్కన వున్న యువకుణ్ణి చూడగానే పరిస్థితి అర్థమవడంతో పాటు తన స్థితి తెలిసి వచ్చింది. స్టీరింగ్ మీద చేతులు పణికాయి, అలాగే కారు స్టార్ట్ చేసాడు. వాళ్ళని సమీపిస్తున్నప్పుడు, వాళ్ళని దాటిపోతున్నప్పుడు వేగంగా నడపలేకపోయాడు.

అలా నవ్వుతూ ప్రకాష్‌ని రాసుకుంటూ నడుస్తున్న స్వప్న ఆ కార్ని దాంట్లో వెనకసీట్లో ఉన్న ఆనందరావుని చూసింది.

"కొంపదీసి తమని చూడలేదుకదా" అనుకుంది స్వప్న.

అలా అనిపించటంతో చటుక్కున ప్రకాష్ చెయ్యి వదలి కొంచెం ఎడంగా నడుస్తూ పొడిపొడిగా మాట్లాడసాగింది.

చటుక్కున స్వప్నలో వచ్చిన మార్పుకి ఆశ్చర్యపోయాడు ప్రకాష్.

కొంచెం భయం భయంగా ఇల్లు చేరుకున్న స్వప్న ఆనందరావులో ఏ మార్పూ కనిపించకపోవటంతో "బ్రతుకు జీవుడా" అనుకుంది.

ప్రశాంత్‌కి ఆ రాత్రి నిద్రపట్టలేదు. స్వప్నకి సంబంధించిన తలపులతో సతమత మయ్యాడు. స్వప్న పక్కన వ్యక్తి ఎవరు? అతను ఎంత ఠీవిగా ఉన్నాడు!

ఆమెకి పెళ్ళయిపోయిందా!

కనీసం ఆమెను కలుసుకుని అభినందించే అవకాశం వస్తుందా?

## 16

ఎయిర్ పోర్ట్

పార్కింగ్ ప్లేస్‌లో నిలిసిన కార్లో వెయిట్ చేస్తున్నాడు ప్రశాంత్.

ఆనందరావుగారు బెంగుళూరు వెడుతున్నారు. ఆయన్ని ఎయిర్ పోర్ట్‌లో డ్రాప్ చేసాడు. అయితే విమానం బయల్దేరేవరకు అక్కడ ఉండి ఆ తర్వాత వెనక్కి వెళ్ళడం రివాజు. ఆక్షణంలో ఏమన్నా అవసరం వస్తే ఉపయోగ పడచ్చు.



విజయవాడ కాంధారి హోటల్లో 1982 వ సంవత్సరానికి అఖిల భారత స్థాయిలో ఉత్తమ నటుడిగా ఎన్నికైన సందర్భంగా కమలహాసన్ అభినందన సభ జరిగినప్పటి చిత్రం.

శ్రీయుతులు జగదీష్ ప్రసాద్, డి. వి. సుబ్బారావు, కె. విశ్వనాథ్,

# ఆరోగ్యమే మహాభాగ్యం



మానవునికి ముఖ్యమైనది ఆరోగ్యము. ఈ ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రణాళికలను రూపొందించేటప్పుడు ఆరోగ్య సేవలకు అధిక ప్రాధాన్య మీయబడింది.

- 2000 సంవత్సరం నాటికి అందరికీ ఆరోగ్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయబడినవి.
- దేశంలో ఇప్పటికేసుమారు ఒకటిన్నర లక్షల మంది ఆరోగ్య రక్షకులను నియమించడ మైనది, 55 వేలకు పైగా ఉప కేంద్రాలు, ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ప్రారంభించ బడినవి.
- పిల్లలు, గర్భిణి వనితలు తరచుగా రోగాల పాలవుతారు. ఆ కారణం చేతనే సమన్విత బాల వికాస సేవలు ప్రారంభింప బడినవి. అవి చేకూర్చిన అనేక సత్ఫలితాలను మనము చూస్తున్నాము.
- నగరాలలోని మురికి వాడల వాతావరణము అనేక రోగాలకు కారణము. 1990 నాటికి 20సూత్రాల కార్యక్రమము క్రింద మురికి వాడలలో నివసిస్తున్న 3 కోట్ల మందికి స్వచ్ఛమైన వాతావరణము కల్పింప బడుతుంది.

**దేశ ప్రజల ఆరోగ్యము పైనే దేశ ప్రతిష్ఠత ఆధారపడి వుంటుంది**

వివరాలకు ఈ క్రింది కూపన్ ఉపయోగించండి

డిప్యూటీ మేనేజర్
మాస్ మెయిలింగ్ యూనిట్
డైరెక్టరేట్ ఆఫ్ అడ్వర్టయిజింగ్
విజువల్ పబ్లిసిటీ
'బి' బ్లాక్, కస్తూర్బా గాంధీ మార్గ్,
న్యూ ఢిల్లీ-110 001

కొత్త 20 సూత్రాల కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు తెలుగు/హిందీ/ఇంగ్లీషు పుస్తకాన్ని పంపండి.

పేరు ..............................
అడ్రసు ..............................
.............. పిన్ ..............

## కొత్త 20 సూత్రాల కార్యక్రమం

ఎయిర్‌పోర్ట్‌లోంచి ఆనందరావు హుందాగా బయటికి రావడాన్ని గమనించాడు ప్రశాంత్. కారుదిగి పరుగునవెళ్ళి ఆయన్ని కలుసుకున్నాడు.

"నేను ఓ ఫైలు మరిచిపోయాను. అది ఇంట్లోఉంది, ఇప్పుడే ఇంటికి ఫోన్ చేసి చెప్పాను. నువ్వు వెంటనే వెళ్ళి తీసుకురా ఫ్లయిట్ కొంచెం ఆలస్యం ఉంది. కంగారులేదు. మామూలుగానే వెళ్ళు" అన్నాడు ఆనందరావు

"సరే సార్"

కారు బయల్దేరింది, ఇరవై నిముషాల్లో ఆయన ఇల్లు చేరుకుంది.

తరులతా నికుంజాలతో విలసిల్లే ఆతోట ప్రకృతి మాత ఒడిలా ఉంది. దాంట్లో సేదదీర్చుకొంటున్న ఆనందరావుగారు ఆయన కుటుంబ సభ్యులు ఎంత అదృష్టవంతులు.

ఇంతకుముందు ఆయన ఇంటికి వచ్చినా ఎప్పుడూ లోపలికి వెళ్ళలేదు.

పోర్టికో కింద కారు నిలిపి బెల్ కొట్టాడు.

"కమింగ్" ఓ అమ్మాయిగొంతు వినిపించింది.

ఆతర్వాత గబగబ మెట్లు దిగుతున్న శబ్దం....

ఆతర్వాత తలుపుతీసిన అలికిడి....

తలుపు తెరుచుకుంది

ఎదురుగా ప్రత్యక్షమైన ఆమెనుచూసి నిర్ఘాంతపోయాడు ప్రశాంత్.

స్వప్న!

అతన్ని చూసిన ఆమె ఆశ్చర్యపోయింది. ఇక్కడికెలా వచ్చాడు.

క్షణంలో తేరుకుని "నాన్నగారు ఫైల్ కోసం ఫోన్ చేశారు ఇదిగో" ఫైల్ అందించిందామె.

ప్రశాంత్ దాన్ని తీసుకుని అలాగే నిలబడిపోయాడు.

ఆమెతో ఏదో మాట్లాడాలని ఉంది, కాని ఏంమాట్లాడ్తాడు?

ఎండమావని తెలిసినా ఆ చలిమలో నీటికోసం ఎందుకింత ఆరాటం.

"ఫ్లయిట్ టైం అయిపోతోంది" తనవైపు తదేకంగా చూస్తున్న ప్రశాంత్‌తో అందామె.

"థాంక్యూ మేడం." అని చటుక్కున వెనక్కి తిరిగాడు ప్రశాంత్.


పి.ఎన్.ఆర్.పిక్చర్స్
రోషగాడు
LAKSHMI PUBS
పింజలనాగేశ్వరరావు
కె.యస్.ఆర్.దాస్

# ఉత్తరాలు

అగష్ట్ సంచికలో నవల "తూరుపు కొండలు" అద్భుతంగా వున్నది. సమస్యను సమస్యగా వదలక పరిష్కారమును చూపిన ఉత్తమ అంశంగల నవల ఇది. మా కెంతో నచ్చింది, రచయిత రచనకోసం ఎంతో కృషి సల్పినట్లు తెలుస్తున్నది. వారికి ధన్యవాదాలు. కథలతో 'రంగువెన్నెల' రచయిత శైలి ఏంతో గొప్పగానూ ఆలోచనస్థాయి పెంచేదిగా వున్నది. నుయ్యిలో గొయ్యి కథ నేటి రాజకీయ పరిపాలనా అస్తవ్యవస్థ పరిస్థితులమీద చత్కారాన్ని ఉత్తమంగా చిత్రించారు. సుబ్రహ్మణ్యం కంఠంపాటిగారి నా నమస్కారాలు.

వై. ఎస్. విద్యాధర్ - బెంగుళూరు 2

"ఇప్పుడు మీరు ప్రత్యేక జనరంజని వింటారు" యర్రంశెట్టిశాయిగారి కథానిక-ఆహా కాదు, కాదు "నవ్వుల హరివిల్లు" చదువుతున్నంతసేపూ పరిసరాలు మర్చిపోయి పెద్దగా నవ్వుతూ చదివాం. కథ చాలా తమాషాగానూ ఉంది వాస్తవానికి దగ్గరగానూ ఉంది. వివిధభారతివాళ్ళు ఎంత సుత్తి కొడుతున్నారో "జనరంజని" వింటున్న ప్రతి శ్రోతకూ ఈ నవ్వుల హరివిల్లు మరోసారి గుర్తు చేస్తుంది. రచయితలకూ జ్యోతికీ మా అభినందనలు.

శ్రీమతి ఎస్ రేఖాదేవి, స్వామి
-హైదరాబాద్

ఎడిటర్ (జ్యోతి) గార్కి-

ఆగస్టు జ్యోతి చదివాను. ప్రత్యేకంగా మీరు ప్రచురిస్తున్న వై. శాయిగారి "హ్యూమరాలజీ" నిజంగా ఎంతో ప్రశంసనీయంగా ఉంటోంది. ఆయన ఎన్నుకుంటున్న ప్రతి విషయం కూడా వాస్తవాలను నిరూపిస్తూనే మంచి వ్యంగంగా ఉంటున్నది. ఈ నెల జనరంజని రచన కూడా మంచి సెటైర్ అనడంతో సందేహంలేదు. మనం ఎప్పుడూ వినే మీరు కోరిన పాటలు నిజంగా అవి ఎవరూ కోరేవో ఇపుడు అందరికీ అర్థమైపోయింది. తెలుగు హాస్య సాహిత్యంలో ఈ "హ్యూమరాలజీ" మంచి గుర్తింపు పొందుతుందనడంలో సందేహంలేదు-

-డి. శేషాద్రి- బొంబాయి

Edited & Published by V. Leelavathy Raghavaiah. at 1-8-519/11 Chikkadpally, Hyd-20. & Printed by P. Ramakrishna at Raghava Printers 1-8-4/1/1. Chikkadpalli. Hyderabad-20


జీవం ఉట్టిపడేలాగ మురియండి
Liril
THE FRESHNESS SOAP
Liril
అపూర్వమైనది లిరిల్. పచ్చని తరంగరేఖలు.
నిమ్మకాయల్లోని తాజాదనపు ఉత్సాహంతో.
పులకరింపజేసే లిరిల్ మిమ్మల్ని
రూపొందిస్తుంది.
లిరిల్

JYOTI SEP.'83 Regd.no: H/s 73



స్త్రీ మనోభావాలకు అందమైన భాషలు ఎన్నెన్నో...
అందులో విమల్ ఒకటి.

VIMAL®
A RELIANCE PRODUCT

చీరలు
జార్జెట్ • షిఫాన్
వాయిల్ • టిష్యూ • క్రేప్ • సిల్